
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్పీ రామకృష్ణ

'ఎర్ర' దొంగలపై దాడి

- 21 మంది స్మగ్లర్ల అరెస్ట్
- రూ. కోటి సొత్తు స్వాధీనం
- కస్టడీలో మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్
- 2 నాటు తుపాకులు, 11 వాహనాల స్వాధీనం
- ఎస్పీ రామకృష్ణ వెల్లడి

6వ పేజీలో

పీఎస్ఎల్వీ-సీ39 రిహార్సల్స్

విజయవంతం

- నేడు ఎంఆర్ఆర్, ల్యాబ్ సమావేశాలు

- వివరాలు మెయిన్‌లో..

'నంది' గెలుపుపై

సంబరం



అమరావతిలో పార్టీ అధినేత చంద్రబాబుకు మిఠాయి తినిపిస్తున్న మంత్రి సోమిరెడ్డి

- టీడీపీ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ
- వైసీపీ నేతల డీలా
- ఇరుపార్టీల వారు ఎవరివారు ప్రచారం
- నెలపాటు అక్కడే మకాం
- సోమిరెడ్డి, నారాయణ మంత్రాంగం ఫలించినట్లే

ప్రతిష్ఠాత్మకంగా సాగిన నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది.దీంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. నెలపాటు ప్రచారం చేసిన వైసీపీ నేతలు పరాజయంపై డీలా పడ్డారు. జిల్లాలోని టీడీపీ, వైసీపీ నేతలు రాత్రింబవళ్ళు శ్రమించి ఆయా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణల మంత్రాంగం ఫలించడంతో ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయని టీడీపీ నేతలు అంటున్నారు. 8



ఈ ఐదు లక్షలు

నా కోసమే

- పోలీసు విచారణలో రూప్‌కుమార్ వెల్లడి
- క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో మలుపు
- కృష్ణసింగ్ వద్ద 5 లక్షలు ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నా
- ఆ సొమ్ము నా ఎన్నికల కోసమే ఖర్చు చేశా
- ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు సంబంధం లేదు
- గంటపాటు సాగిన విచారణ
- పోలీసు కస్టడీలోనే మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి!

క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం ఇప్పట్లో ముగిసేటట్లు లేదు. నెలన్నరగా సాగుతున్న ఈ కేసుల దర్యాప్తు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతోంది. సోమవారం సిటీ ఎమ్మెల్యే అనిల్ అనుచరుడు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ వద్ద రూ. 5 లక్షలు తీసుకున్న విషయమై పోలీసులు ఆరా తీయగా, ఆ సొమ్ము తన ఎన్నికల కోసమే ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నానని, ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని రూప్‌కుమార్ చెప్పినట్లు సమాచారం. గంటకు పైగా సాగిన విచారణలో పోలీసులు రూప్ వద్ద పలు విషయాలపై వివరాలు రాబట్టి సంతకం తీసుకున్నారు. మరో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

2 లో..

గుర్తింపుపై ఆగ్రహం

- గ్రామీణ వైద్యులకు ఆ హోదా వద్దు
- ప్రజావైద్యం దెబ్బతింటుందన్న వైద్యుల సంఘం

14



రోడ్డు పక్కన మేస్తున్న గార్దభాలు

గాడిద పాలకు గిరాకీ

- ఔషధ గుణాలు ఉన్నాయంటూ విక్రయం
- లీటరు ధర రూ.500
- పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ ఆదరణ
- తెలంగాణ నుంచి పెంపకం దారుల వలస

9

నవోదయలో రీజినల్ క్రీడా పోటీల

ముగింపు

- అథ్లెటిక్స్ చాంప్ కాసరగోడ్
- కొట్టాయంకు ద్వితీయస్థానం
- దక్షిణ భారతం నుంచి క్రీడాకారుల రాక
- జాతీయ పోటీల్లోనూ రాణించాలని జేసీ పిలుపు

- వివరాలు 16లో..

క్రీడలపై చిన్న చూపు!




కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

- చదువులే తప్ప ఆటలు పట్టవు
- తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్లక్ష్యం
- వసూళ్లకే పరిమితమైన పీఎస్‌యూ ప్రోత్సాహం శూన్యం
- ఓటమిని తట్టుకోలేకపోతున్న విద్యార్థులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. ఒకవేళ ఉన్నా వ్యాయామ ఉపాధ్యాయులు ఉండటంలేదు. అక్కడక్కడా ఉన్నా, నామమాత్రంగా ఆటలు ఆడిస్తారు. ఇక ప్రైవేటు విద్యాసంస్థలో ఆ ఊసే ఉండదు. ఎప్పుడూ చదువులు, ర్యాంకుల ధ్యాసే తప్ప, విద్యార్థుల శారీరక వ్యాయామం గురించి వారెప్పుడో మరిచిపోయారు. ఇక తల్లిదండ్రుల ధోరణి కూడా ఇలాగే ఉంది. పిల్లలకు ఆటలు నేర్పుదామన్న ఆలోచనే వారికి ఉండటంలేదు. విక్రమ సింహపురి వర్సిటీ ఉన్నా, వసూళ్ల ధ్యాసే తప్ప మరొకటి లేదు. ఈ క్రమంలో విద్యార్థులకు ఆసక్తి ఉన్నా, ప్రోత్సాహం కరువైంది. ఈ క్రమంలో నేడు క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

8

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16


విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్పీ రామకృష్ణ

'ఎర్ర' దొంగలపై దాడి

- 21 మంది స్మగ్లర్ల అరెస్ట్
- రూ. కోటి సొత్తు స్వాధీనం
- కస్టడీలో మోస్ట్‌వాంటెండ్ క్రిమినల్స్
- 2 నాటు తుపాకులు, 11 వాహనాల స్వాధీనం
- ఎస్పీ రామకృష్ణ వెల్లడి

6వ పేజీలో

పీఎస్‌ఎల్‌వీ-సీ39 రిహార్సల్స్
విజయవంతం

- నేడు ఎంఆర్ఆర్, ల్యాబ్ సమావేశాలు

- వివరాలు మెయిన్‌లో..

'నంది' గెలుపుపై
సంబరం


అమరావతిలో పార్టీ అధినేత చంద్రబాబుకు మిఠాయి తినిపిస్తున్న మంత్రి సోమిరెడ్డి

- టీడీపీ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ
- వైసీపీ నేతల డీలా
- ఇరుపార్టీల వారు ఎవరివారు ప్రచారం
- నెలపాటు అక్కడే మకాం
- సోమిరెడ్డి, నారాయణ మంత్రాంగం ఫలించినట్లే

ప్రతిష్ఠాత్మకంగా సాగిన నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది.దీంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. నెలపాటు ప్రచారం చేసిన వైసీపీ నేతలు పరాజయంపై డీలా పడ్డారు. జిల్లాలోని టీడీపీ, వైసీపీ నేతలు రాత్రింబవళ్లు శ్రమించి ఆయా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణల మంత్రాంగం ఫలించడంతో ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయని టీడీపీ నేతలు అంటున్నారు.

8



ఈ ఐదు లక్షలు
నా కోసమే

- పోలీసు విచారణలో రూప్‌కుమార్ వెల్లడి
- క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో మలుపు
- కృష్ణసింగ్ వద్ద 5 లక్షలు ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నా
- ఆ సొమ్ము నా ఎన్నికల కోసమే ఖర్చు చేశా
- ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు సంబంధం లేదు
- గంటపాటు సాగిన విచారణ
- పోలీసు కస్టడీలోనే మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి!

క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం ఇప్పట్లో ముగిసేటట్లు లేదు. నెలన్నరగా సాగుతున్న ఈ కేసుల దర్యాప్తు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతోంది. సోమవారం సిటీ ఎమ్మెల్యే అనిల్ అనుచరుడు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రూప్‌కుమార్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ వద్ద రూ. 5 లక్షలు తీసుకున్న విషయమై పోలీసులు ఆరా తీయగా, ఆ సొమ్ము తన ఎన్నికల కోసమే ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నానని, ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని రూప్‌కుమార్ చెప్పినట్లు సమాచారం. గంటకు పైగా సాగిన విచారణలో పోలీసులు రూప్ వద్ద పలు విషయాలపై వివరాలు రాబట్టి సంతకం తీసుకున్నారు. మరో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

2 లో..

గుర్తింపుపై ఆగ్రహం

- గ్రామీణ వైద్యులకు ఆ హోదా వద్దు
- ప్రజావైద్యం దెబ్బతింటుందన్న వైద్యుల సంఘం

14


రోడ్డు పక్కన మేస్తున్న గార్దభాలు

గాడిద పాలకు గిరాకీ

- ఔషధ గుణాలు ఉన్నాయంటూ విక్రయం
- లీటరు ధర రూ.500
- పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ ఆదరణ
- తెలంగాణ నుంచి పెంపకం దారుల వలస

9

నవోదయలో రీజినల్ క్రీడా పోటీల
ముగింపు

- అథ్లెటిక్స్ చాంప్ కాసరగోడ్
- కొట్టాయంకు ద్వితీయస్థానం
- దక్షిణ భారతం నుంచి క్రీడాకారుల రాక
- జాతీయ పోటీల్లోనూ రాణించాలని జేసీ పిలుపు

- వివరాలు 16లో..

క్రీడలపై చిన్న చూపు!


కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. ఒకవేళ ఉన్నా వ్యాయామ ఉపాధ్యాయులు ఉండటంలేదు. అక్కడక్కడా ఉన్నా, నామమాత్రంగా ఆటలు ఆడిస్తారు. ఇక ప్రైవేటు విద్యాసంస్థలో ఆ ఊసే ఉండదు. ఎప్పుడూ చదువులు, ర్యాంకుల ధ్యాసే తప్ప, విద్యార్థుల శారీరక వ్యాయామం గురించి వారెప్పుడో మరిచిపోయారు. ఇక తల్లిదండ్రుల ధోరణి కూడా ఇలాగే ఉంది. పిల్లలకు ఆటలు నేర్పుదామన్న ఆలోచనే వారికి ఉండటంలేదు. విక్రమ సింహపురి వర్సిటీ ఉన్నా, వసూళ్ల ధ్యాసే తప్ప మరొకటి లేదు. ఈ క్రమంలో విద్యార్థులకు ఆసక్తి ఉన్నా, ప్రోత్సాహం కరువైంది. ఈ క్రమంలో నేడు క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

- చదువులే తప్ప ఆటలు పట్టవు
- తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్లక్ష్యం
- వసూళ్లకే పరిమితమైన వీఎస్‌యూ
- ప్రోత్సాహం శూన్యం
- ఓటమిని తట్టుకోలేకపోతున్న విద్యార్థులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

8



సేంద్రియ ఎరువుతో సాగు చేసిన వంగ తోట

ఆదర్శ రైతు తిరుమలేష్

ప్రకృతి వ్యవసాయంలో వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడి సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచాడు ఆ రైతు. సొంతగా సేంద్రియ ఎరువులు తయారు చేసి ఉపయోగించి భూమిని సారవంతం చేశాడు. తెగుళ్ల నివారణకు పలు రకాల కషాయాలు తయారు చేసుకుని వినియోగిస్తున్నాడు. అతనే జండాదిబ్బకు చెందిన తిరుమలేష్.

\- సంగం

- సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి
- ఆధునిక పద్ధతుల అమలు
- స్థానికంగానే కూరగాయల విక్రయం
- కషాయాల తయారీలోనూ దిట్ట



పెట్టుబడి తక్కువ.. దిగుబడి అధికం



సొంతంగా తయారు చేసిన సేంద్రియ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడి తగ్గింది. తెగుళ్ల కూడ పెద్దగా ఆశించవు. ఒక సారి వరి సాగు తరువాత మధ్యలో కూరగాయల సాగు చేయడంతో అధిక ఆదాయం వస్తోంది. సేంద్రియ ఎరువులతో పండించడంతో స్థానికంగానే గిరాకీ ఉంటోంది.

- తిరుమలేష్, రైతు

తిరుమలేష్ సంగం మండలంలోని జండాదిబ్బ గ్రామానికి చెందినవాడు. తనకున్న ఎకరా పొలంలో ఒక కారు వరిసాగు చేస్తాడు. మరో పంటగా వంగ, బెండ తదితర కూరగాయలు పండిస్తాడు. ఒక ఆవునూ పెంచుకుంటున్నాడు. ఈ ఆవు పేడ, చెట్ల ఆకులు, మట్టితో కలిపి సేంద్రియ ఎరువు తయారు చేసుకుంటాడు. దీనితోనే తనకున్న ఎకరాపొలం సారవంతం చేసుకుంటున్నాడు. వరి సాగుకు ఇతర రైతులు నాలుగు బస్తాల నుంచి ఆరు బస్తాల వరకు యూరియా వాడతారు. అదే తిరుమలేష్ రెండు విడతలుగా కేవలం 40 కిలోలు మాత్రమే వాడతాడు. పంట దిగుబడి కూడా ఇతరులకంటే ఒక బస్తా ఎక్కువే వస్తోంది. క్రిమి సంహారక మందుల వాడకమూ తక్కువే. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా తెగుళ్ళ ఆశించినపుడు తప్పనిసరి అయితేనే క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తాడు. దీనివల్ల వ్యయం తగ్గుతుంది.



పేడతో సేంద్రియ ఎరువు తయారు చేస్తూ..

ఆ ఐదు లక్షలు నా కోసమే

(నెల్లూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం అంతం కాదది ఆరంభంగా మారుతోంది. ఒకటిన్నర నెలగా సాగుతున్న ఈ కేసుల దర్యాప్తు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతోంది. సోమవారం సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అనుచరుడు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రూప్ కుమార్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ వద్ద రూ. 5 లక్షలు తీసుకున్న విషయమై పోలీసులు ఆరా తీయగా, ఆ సొమ్ము తన ఎన్నికల కోసమే ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నానని, ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని రూప్‌కుమార్ వెల్లడించి నట్టు సమాచారం. గంటకు పైగా సాగిన విచారణలో పోలీసులు రూప్ వద్ద పలు విష యాలపై వివరాలు రాబట్టి రాత పూర్వకంగా సంతకం తీసుకున్నారు. మరో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణు వర్ధన్‌రెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాల్లో సిటీ, రూరల్ వైసీపీ ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పాత్ర సమాచారం. ఆ నిధులు తన ఎన్నికల కోసమే ఖర్చు పెట్టుకున్నా నని ఇందులో సిటీ ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారని తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు కూడా ఆయ ననుంచి సమాధానాలు రాబట్టిన పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేసి సంతకాలు తీసుకున్నారు. 11 గంటల వరకు జరిగిన ఈ విచా రణ తరువాత ఈ వివరాలను పోలీసు ఉన్నతాధికారులకు చేరవేశారు. దీని తరువాత సిటీ ఎమ్మెల్యేను విచారించే వ్యవహారంపై ఉన్నతాధికా రులు నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల 3న రూప్‌ను పంటర్‌గా పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కాగా క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు సాగిస్తూ దొరికిన ప్రతి అంశాన్ని విచారిస్తూ ముందుకు నడుస్తున్నారు. కాగా తొమ్మిది మంది ప్రధాన క్రికెట్ బుకీలను మరోసారి అదుపులోకి తీసుకుని మరి కొంత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు వారి ముఖ్య అనుచరుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు బుకీల నుంచి సేకరించే సమాచారాన్ని

- **పోలీసు విచారణలో రూప్‌కుమార్ వెల్లడి**
- **క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో మలుపు**
- **రూపుకుమార్‌ను విచారించిన పోలీసులు**
- **ఆ సొమ్ము నా ఎన్నికల కోసమే ఖర్చు చేశా**
- **పోలీసు కస్టడీలోనే మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి!**



ఉందంటూ వచ్చిన ఆరోపణలపై నోటీసులు జారీ చేసిన పోలీ సులు తొలి విడత విచారణ పూర్తి చేశారు. రెండో విడతగా ఆదివారం ఇద్దరు ఎమ్మె ల్యేలను విచారించాల్సి ఉన్నా, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఒక్కరినే విచారించారు. రూప్ కుమార్‌ను విచారించిన తరువాత సిటీ ఎమ్మెల్యేను విచారించాలని పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆది వారం అహో బిలం పర్యటనలో ఉన్న రూప్ కుమార్ రాత్రి నెల్లూరుకు చేరుకుని సోమవారం ఉదయం 10 గంటలకు నాలుగో నగర పోలీసుస్టేషన్‌కు వచ్చారు. అప్పటికే సిద్ధం చేసుకున్న ప్రశ్నా వళిని పోలీసులు రూపుకుమార్ ముందు పెట్టారు. కృష్ణసింగ్ తెలుసా, ఆయనతో పరి చయం ఉందా, ఆయన రూ. 5 లక్షలు ఇచ్చినట్లు సమాచారం ఉంది అంటూ ప్రశ్నల పరంపర కొనసాగించారు. దీనికి రూప్‌కుమార్ కృష్ణసింగ్‌తో పరిచయం ఉందని, 2014లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఫండ్‌గా రూ. 5 లక్షలు తనకు ఇచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించినట్లు సరి చూసుకుని తదుపరి చర్యలు చేపట్టేందుకుఉద్యుక్తులవుతున్నారు. ఇవన్నీ చూస్తుంటే క్రికెట్ బెట్టింగ్‌ల కేసు విచారణ అంతం కాదది ఆరంభంగా మారిం దని అన్ని వర్గాల్లో చర్చ సాగుతోంది. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డిని రెండు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. టాస్క్‌ఫోర్స్ ఆధీనంలో ఉన్న మెట్టా నుంచి మరింత సమాచారం సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మెట్టా రూ. 1.50 కోట్ల వరకు కృష్ణసింగ్‌కు అందించినట్లు ఈ సొమ్మును బెట్టింగ్‌ల్లో పెట్టుబడి పెట్టారని పోలీసులకు పక్కా సమాచారం అందడంతో ఈ దశగా దర్యాప్తు జరుగుతోంది. ఈ సొమ్ము ఓ వైసీపీ నేతదిగా భావిస్తున్నారు. దీనిపై నాలుగు రోజులుగా మెట్టాను విచారిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఒకటి, రెండు రోజుల్లో ఈ క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం కీలక దశకు చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

నిధుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వేదాయపాళెం) : భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో ఉన్న సొసైటీలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహిస్తున్న మైనారిటీ పాఠశాలలు, మదరసాలు, వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు నిధుల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ ఎండీ ఇస్మాయిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో ఆయా పాఠశాలలు, మదరసాలలో మరుగుదొడ్ల కల్పన, టూల్స్, మిషన్స్, సొంత భవనాలు ఏర్పాటు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంపికైన వారికి రూ. 3లక్షల నుంచి గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జిల్లాలో అర్హులైన వారు సెప్టెంబరు 30వ తేదీ లోపు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ . ఎంఏఈఎఫ్ . ఎన్ఐసీ. ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ వేళల్లో 0861- 2311678 నెంబరును సంప్రదించాలని కోరారు.

తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలి

● ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ డివిజన్ అధ్యక్షుడు తొండా సుధాకర్

ఉద్యోగపర్వం



"విద్యుత్‌శాఖలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రోస్టర్ విధా నంతో రావాల్సిన ప్రమోషన్లు తక్షణమే ఇవ్వాలి. రాజ్యాంగం కల్పిం చిన రిజర్వేషన్ల పదోన్నతి కల్పించాలి. నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 50 యూనిట్‌ల లోపు ఉచిత విద్యు త్‌ను అందజేసేందుకు మా సంఘం పూర్తిస్థాయిలో పనిచేస్తోంది. అంతేకాకుండా వారు కేవలం 125 రూపాయలు చెల్లించి కరెంట్ మీటర్ పొందవచ్చు. ఈ విషయాలపై గ్రామాల్లో అవగాహన కల్పించి అనేక విద్యుత్ కనెక్షన్లు అందజేశాం. కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్, ఉద్యోగ విధానాలకు స్వస్తి పలకాలి. కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి."

- నాయుడుపేట

'అపోలో'లో తొలి కిడ్నీ మార్పిడి

నెల్లూరు (వైద్యం): నెల్లూరు నగరంలోని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. సోమవారం ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ మహేష్‌బాబు, ఆసుపత్రి హెడ్ నవీన్ మాట్లాడారు. కావలి మండలం రుద్రకోట గ్రామానికి చెందిన 21 ఏళ్ల బీటెక్ విద్యార్థి నాగార్జునకు రెండు కిడ్నీలు చెడిపోయాయన్నారు. ఆసుపత్రిలో పరీక్షించి ఎవరైనా ఒక కిడ్నీ దానం చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 19వ తేదీన నాగార్జునకు వాళ్ల అమ్మమ్మ కిడ్నీని అమర్చామన్నారు. ఆ యువకుడు పూర్తిగా కోలుకుంటున్నాడు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతోనే ఇది సాధ్యమైం దన్నారు. వైద్యులు రాజశేఖర్, స్వేతారెడ్డి, కిడ్నీ మార్పిడి కో ఆర్డినేటర్ అనిత, విజయకుమార్ పాల్గొన్నారు.


సేంద్రియ ఎరువుతో సాగు చేసిన వంగ తోట

ఆదర్శ రైతు తిరుమలేష్

ప్రకృతి వ్యవసాయంలో వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడి సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచాడు ఆ రైతు. సొంతగా సేంద్రియ ఎరువులు తయారు చేసి ఉపయోగించి భూమిని సారవంతం చేశాడు. తెగుళ్ల నివారణకు పలు రకాల కషాయాలు తయారు చేసుకుని వినియోగిస్తున్నాడు. అతనే జండాదిబ్బకు చెందిన తిరుమలేష్.

\- సంగం

- సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి
- ఆధునిక పద్ధతుల అమలు
- స్థానికంగానే కూరగాయల విక్రయం
- కషాయాల తయారీలోనూ దిట్ట



పెట్టుబడి తక్కువ.. దిగుబడి అధికం



సొంతంగా తయారు చేసిన సేంద్రియ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడి తగ్గింది. తెగుళ్ల కూడ పెద్దగా ఆశించవు. ఒక సారి వరి సాగు తరువాత మధ్యలో కూరగాయల సాగు చేయడంతో అధిక ఆదాయం వస్తోంది. సేంద్రియ ఎరువులతో పండించడంతో స్థానికంగానే గిరాకీ ఉంటోంది.

- తిరుమలేష్, రైతు

తిరుమలేష్ సంగం మండలంలోని జండాదిబ్బ గ్రామానికి చెందినవాడు. తనకున్న ఎకరా పొలంలో ఒక కారు వరిసాగు చేస్తాడు. మరో పంటగా వంగ, బెండ తదితర కూరగాయలు పండిస్తాడు. ఒక ఆవునూ పెంచుకుంటున్నాడు. ఈ ఆవు పేడ, చెట్ల ఆకులు, మట్టితో కలిపి సేంద్రియ ఎరువు తయారు చేసుకుంటాడు. దీనితోనే తనకున్న ఎకరాపొలం సారవంతం చేసుకుంటున్నాడు. వరి సాగుకు ఇతర రైతులు నాలుగు బస్తాల నుంచి ఆరు బస్తాల వరకు యూరియా వాడతారు. అదే తిరుమలేష్ రెండు విడతలుగా కేవలం 40 కిలోలు మాత్రమే వాడతాడు. పంట దిగుబడి కూడా ఇతరులకంటే ఒక బస్తా ఎక్కువే వస్తోంది. క్రిమి సంహారక మందుల వాడకమూ తక్కువే. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా తెగుళ్ల ఆశించినపుడు తప్పనిసరి అయితేనే క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తాడు. దీనివల్ల వ్యయం తగ్గుతుంది.


పేడతో సేంద్రియ ఎరువు తయారు చేస్తూ..

ఆ ఐదు లక్షలు నా కోసమే

(నెల్లూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం అంతం కాదది ఆరంభంగా మారుతోంది. ఒకటిన్నర నెలగా సాగుతున్న ఈ కేసుల దర్యాప్తు రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతోంది. సోమవారం సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అనుచరుడు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ రూప్ కుమార్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ వద్ద రూ. 5 లక్షలు తీసుకున్న విషయమై పోలీసులు ఆరా తీయగా, ఆ సొమ్ము తన ఎన్నికల కోసమే ఎన్నికల ఫండ్‌గా తీసుకున్నానని, ఇందులో ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని రూప్‌కుమార్ వెల్లడించినట్టు సమాచారం. గంటకు పైగా సాగిన విచారణలో పోలీసులు రూప్ వద్ద పలు విషయాలపై వివరాలు రాబట్టి రాత పూర్వకంగా సంతకం తీసుకున్నారు. మరో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణు వర్ధన్‌రెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాల్లో సిటీ, రూరల్ వైసీపీ ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పాత్ర ఉందంటూ వచ్చిన ఆరోపణలపై నోటీసులు జారీ చేసిన పోలీసులు తొలి విడత విచారణ పూర్తి చేశారు. రెండో విడతగా ఆదివారం ఇద్దరు ఎమ్మెల్యేలను విచారించాల్సి ఉన్నా, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఒక్కరినే విచారించారు. రూప్ కుమార్‌ను విచారించిన తరువాత సిటీ ఎమ్మెల్యేను విచారించాలని పోలీసులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆది వారం అహో బిలం పర్యటనలో ఉన్న రూప్ కుమార్ రాత్రి నెల్లూరుకు చేరుకుని సోమవారం ఉదయం 10 గంటలకు నాలుగో నగర పోలీసుస్టేషన్‌కు వచ్చారు. అప్పటికే సిద్ధం చేసుకున్న ప్రశ్నావళిని పోలీసులు రూపుకుమార్ ముందు పెట్టారు. కృష్ణసింగ్ తెలుసా, ఆయనతో పరిచయం ఉందా, ఆయన రూ. 5 లక్షలు ఇచ్చినట్లు సమాచారం ఉంది అంటూ ప్రశ్నల పరంపర కొనసాగించారు. దీనికి రూప్‌కుమార్ కృష్ణసింగ్‌తో పరిచయం ఉందని, 2014లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్నికల ఫండ్‌గా రూ. 5 లక్షలు తనకు ఇచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించినట్లు సమాచారం. ఆ నిధులు తన ఎన్నికల కోసమే ఖర్చు పెట్టుకున్నానని ఇందులో సిటీ ఎమ్మెల్యే అనిల్‌కు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారని తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు కూడా ఆయన నుంచి సమాధానాలు రాబట్టిన పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేసి సంతకాలు తీసుకున్నారు. 11 గంటల వరకు జరిగిన ఈ విచారణ తరువాత ఈ వివరాలను పోలీసు ఉన్నతాధికారులకు చేరవేశారు. దీని తరువాత సిటీ ఎమ్మెల్యేను విచారించే వ్యవహారంపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల 3న రూప్‌ను పంటర్‌గా పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కాగా క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు సాగిస్తూ దొరికిన ప్రతి అంశాన్ని విచారిస్తూ ముందుకు నడుస్తున్నారు. కాగా తొమ్మిది మంది ప్రధాన క్రికెట్ బుకీలను మరోసారి అదుపులోకి తీసుకుని మరి కొంత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు వారి ముఖ్య అనుచరుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు బుకీల నుంచి సేకరించే సమాచారాన్ని సరి చూసుకుని తదుపరి చర్యలు చేపట్టేందుకుఉద్యుక్తులవుతున్నారు. ఇవన్నీ చూస్తుంటే క్రికెట్ బెట్టింగ్‌ల కేసు విచారణ అంతం కాదది ఆరంభంగా మారిందని అన్ని వర్గాల్లో చర్చ సాగుతోంది. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డిని రెండు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. టాస్క్‌ఫోర్స్ ఆధీనంలో ఉన్న మెట్టా నుంచి మరింత సమాచారం సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మెట్టా రూ. 1.50 కోట్ల వరకు కృష్ణసింగ్‌కు అందించినట్లు ఈ సొమ్మును బెట్టింగ్‌ల్లో పెట్టుబడి పెట్టారని పోలీసులకు పక్కా సమాచారం అందడంతో ఈ దశగా దర్యాప్తు జరుగుతోంది. ఈ సొమ్ము ఓ వైసీపీ నేతదిగా భావిస్తున్నారు. దీనిపై నాలుగు రోజులుగా మెట్టాను విచారిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఒకటి, రెండు రోజుల్లో ఈ క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారం కీలక దశకు చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

- **పోలీసు విచారణలో రూప్‌కుమార్ వెల్లడి**
- **క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో మలుపు**
- **రూపుకుమార్‌ను విచారించిన పోలీసులు**
- **ఆ సొమ్ము నా ఎన్నికల కోసమే ఖర్చు చేశా**
- **పోలీసు కస్టడీలోనే మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి!**



నిధుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వేదాయపాళెం) : భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలో ఉన్న సొసైటీలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహిస్తున్న మైనారిటీ పాఠశాలలు, మదరసాలు, వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు నిధుల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ ఎండీ ఇస్మాయిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో ఆయా పాఠశాలలు, మదరసాలలో మరుగుదొడ్ల కల్పన, టూల్స్, మిషన్స్, సొంత భవనాలు ఏర్పాటు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంపికైన వారికి రూ. 3లక్షల నుంచి గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జిల్లాలో అర్హులైన వారు సెప్టెంబరు 30వ తేదీ లోపు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ . ఎంఏఈఎఫ్ . ఎన్ఐసీ. ఇన్ వెబ్‌సైట్ ధ్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ వేళల్లో 0861- 2311678 నెంబరును సంప్రదించాలని కోరారు.

తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలి

- **ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ డివిజన్ అధ్యక్షుడు తొండా సుధాకర్**

ఉద్యోగపర్వం



"విద్యుత్‌శాఖలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రోస్టర్ విధానంతో రావాల్సిన ప్రమోషన్లు తక్షణమే ఇవ్వాలి. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల పదోన్నతి కల్పించాలి. నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 50 యూనిట్‌ల లోపు ఉచిత విద్యుత్‌ను అందజేసేందుకు మా సంఘం పూర్తిస్థాయిలో పనిచేస్తోంది. అంతేకాకుండా వారు కేవలం 125 రూపాయలు చెల్లించి కరెంట్ మీటర్ పొందవచ్చు. ఈ విషయాలపై గ్రామాల్లో అవగాహన కల్పించి అనేక విద్యుత్ కనెక్షన్లు అందజేశాం. కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్, ఉద్యోగ విధానాలకు స్వస్తి పలకాలి. కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి."

- నాయుడుపేట

'అపోలో'లో తొలి కిడ్నీ మార్పిడి

నెల్లూరు (వైద్యం): నెల్లూరు నగరంలోని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. సోమవారం ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ మహేష్‌బాబు, ఆసుపత్రి హెడ్ నవీన్ మాట్లాడారు. కావలి మండలం రుద్రకోట గ్రామానికి చెందిన 21 ఏళ్ల బీటెక్ విద్యార్థి నాగార్జునకు రెండు కిడ్నీలు చెడిపోయాయన్నారు. ఆసుపత్రిలో పరీక్షించి ఎవరైనా ఒక కిడ్నీ దానం చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 19వ తేదీన నాగార్జునకు వాళ్ల అమ్మమ్మ కిడ్నీని అమర్చామన్నారు. ఆ యువకుడు పూర్తిగా కోలుకుంటున్నాడు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతోనే ఇది సాధ్యమైందన్నారు. వైద్యులు రాజశేఖర్, స్వేతారెడ్డి, కిడ్నీ మార్పిడి కో ఆర్డినేటర్ అనిత, విజయకుమార్ పాల్గొన్నారు.

సీఎం సమర్థతతోనే నంద్యాలలో విజయం

● ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు: సీఎం చంద్రబాబునాయుడు సమర్థతతోనే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించిందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో టవర్‌క్లాక్ కేంద్రం వద్ద నంద్యాలలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడంతో నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ



నవరంగ్ బ్యాండ్ వాయిస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు

టీడీపీ చేస్తున్న అభివృద్ధి, నాయకుడిపై నమ్మకంతో ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. అసమర్థ నాయకత్వం, నోరుపారేసుకోవడంలో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని, రోజాను ప్రజలు విశ్వసించలేదన్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి నవరంగ్ బ్యాండ్ వాయిస్తూ బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, చిల్లకూరు ఎంపీపీ రమాదేవి, గూడూరు వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, సోమిశెట్టి చెంచురామయ్య, గోను శివకుమార్, నిమ్మకాయల నరసింహులు, పల్లంపర్తి మధురెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించాలి

కోట: మెగా లోక్‌అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీజే సుధ కోరారు. కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం లోక్‌ఆదాలత్‌పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్‌లు ఎంతో ఉపయోగమన్నారు. అవసరమైతే గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వాకాడు సీఐ సత్యనారాయణ, ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశ్వరరావును కోరారు. సెప్టెంబరు 9వ తేదీన జరిగే జాతీయ లోక్ ఆదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి శైలజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధ

కనబడుట లేదు



"నాగన్నగారి వెంకటేశ్వర్లు" పెన్నాయపాళెం (చిన్నపట్టపుపాళెం) కావలి మండలం, మా నాన్న గారు తేది : 19-08-2017 శనివారం ఉదయం ఆరోగ్యరిత్యా కావలికి వచ్చి తప్పిపోయినారు. వారి వివరములు : వయస్సు : 60సం.లు. రంగు : ఛామనఛాయ ఎత్తు : 5.5. తెల్ల చొక్క, తెల్ల పంచె వేసుకొన్నాడు. ఈయన కావలి పరిసరప్రాంతాల్లో ఉండవచ్చును. ఎవరైనను ఈయనను గుర్తించిన చో క్రింది నెంబర్లకు తెలియపరచగలరు. తెలియపరచిన వారికి తగిన పారితోషికం యివ్వబడును.

వారి కుమారుడు
నాగన్నగారి రమణయ్య
సెల్ : 9701265763, 9441074516

సీఎం సమర్థతతోనే నంద్యాలలో విజయం

● ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు: సీఎం చంద్రబాబునాయుడు సమర్థతతోనే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించిందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో టవర్‌క్లాక్ కేంద్రం వద్ద నంద్యాలలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడంతో నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ చేస్తున్న అభివృద్ధి, నాయకుడిపై నమ్మకంతో ప్రజలు టీడీపీకి పట్టం కట్టారన్నారు. అసమర్థ నాయకత్వం, నోరుపారేసుకోవడంలో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని, రోజాను ప్రజలు విశ్వసించలేదన్నారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి నవరంగ్ బ్యాండ్ వాయిస్తూ బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, చిల్లకూరు ఎంపీపీ రమాదేవి, గూడూరు వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, సోమిశెట్టి చెంచురామయ్య, గోను శివకుమార్, నిమ్మకాయల నరసింహులు, పల్లంపర్తి మధురెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య పాల్గొన్నారు.



నవరంగ్ బ్యాండ్ వాయిస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించాలి

కోట: మెగా లోక్‌అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీజే సుధ కోరారు. కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం లోక్‌ఆదాలత్‌పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్‌లు ఎంతో ఉపయోగమన్నారు. అవసరమైతే గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వాకాడు సీఐ సత్యనారాయణ, ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశ్వరరావును కోరారు. సెప్టెంబరు 9వ తేదీన జరిగే జాతీయ లోక్ ఆదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి శైలజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుధ

బహిరంగ ప్రకటన

ICICI Bank — ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. ఋణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో ఋణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **సెప్టెంబర్ 8, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత ఋణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా ఋణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనను తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : గుడివాడ	
061105003591, 061105004125	మనోజ్ సూరపనేని
061105004118	వెలగల అజయ్ కుమార్
061105002429, 061105002445	వెంకటేశ్వరరావు డి
061105004095	పూర్ణ చంద్ర ప్రసాద్ కోగంటి
061105004120, 061105004123	వై. బాలాజీ
061105003368	నయన మారుతి కృష్ణ
061105003586, 061105003588, 061105004124	సూరపనేని జ్యోతి
061105003589, 061105003590, 061105004126	చైతన్య సూరపనేని
061105003583, 061105003584, 061105003585	శరత్ కుమార్ సూరపనేని
061105004127	రామ్‌గోపాల్ బత్తుల
శాఖ పేరు : గూడూరు	
069205006472	నెల్లి కృష్ణవేణి
069205005142	మణి U
069205007480	గౌతం కృష్ణ B
069205005011	పఠాన్ సలీమ్
069205006642	అనాల సిద్దార్థ
069205007495	బట్టల శ్రీనివాసుల రెడ్డి
శాఖ పేరు : జగ్గయ్యపేట	
179705000859	బారెడు సోమేశ్వర రావు
179705002059	రమేష్ కనగాల
శాఖ పేరు : కైకలూర్, ఆంధ్రప్రదేశ్	
377405000176	ఘంటసాల వెంకన్న బాబు
శాఖ పేరు : కంచికచర్ల	
068605003804	మౌలాలి షేక్
068605005163	శ్రీనివాసరావు పేర్ల
068605009022	అనిల్ కుమార్ బుడ్డి
068605009020	వీర వసంతరావు ఎర్రబాబు
068605009074	రంగారావు వెదురుమల్లి
068605009044	ములుగు కిరణ్ కుమార్
శాఖ పేరు : కావలి	
069305009212	పఠాన్ హమీద
069305008871	పాలిశెట్టి శ్రీనివాసులు
069305008851	మతకల సురేష్
069305007696	బిజ్జం శ్రీనివాసులు రెడ్డి
శాఖ పేరు : కొవ్వూరు	
377905000068	తిరుమల రెడ్డి బాసిరెడ్డి
377905000035, 377905000053	బాషా శంకర్
377905000059	అమృతబాయ్ చవన్
377905000062	పైడిమర్రి వెంకట రమణమ్మ
377905000072	గుండె సన్యాసిరావు
శాఖ పేరు : నాయుడుపేట	
069405005061	సయ్యద్ అబ్దుల్ రెహమాన్
069405006072	మాలకొండయ్య అబ్బూరు
069405006109	రవీంద్ర బాబు గుమ్మడి
069405005093, 069405005096	నల్లిపూడి సుచిత్ర
069405005042	పిట్ల కస్తూరమ్మ
069405006095	షేక్ జస్మీన్
069405006311	షేక్ షాజహాన్
శాఖ పేరు : నెల్లూరు	
631005016607	గోపాలయ్య గుమ్మడి
631005016593, 631005016594, 631005016595	సోరె మునీంద్ర నాథ్
631005016617	వల్లభనేని రాజేష్
631005016592	షేక్ నజీర్ బాషా
631005016583	షేక్ ముజమిల్ అహ్మద్
శాఖ పేరు : నెల్లూరు - వేదాయపాలెం	
250305000109	చిరంజీవి B
250305000111	మౌనిక కాపారం
శాఖ పేరు : విజయవాడ	
630605118548	ప్రవీణ్ కుమార్ దాళ్ల
630605118528	ఆదినారాయణ నలజాల
630605120215	జీవన్ కమ్మదార
630605120186	బచ్చు సాతి
630605120197	మోహన్ కోట
630605120208	యలమంచిలి కవిత
శాఖ పేరు : విజయవాడ - భారతినగర్	
665205600807	వి పద్మజ
శాఖ పేరు : విజయవాడ - ఏలూరు రోడ్	
180305000942	వెంకట నాగరాజు నవిరి
శాఖ పేరు : విజయవాడ - ఒన్‌టౌన్	
030305004084	JSLS రేష్మా
030305004089	కుమారి దూలం

సెప్టెంబర్ 8, 2017న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య **http://gold.samil.in** ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్/లు కు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 29.08.2017
ప్రదేశం : కృష్ణ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

హసనాపురంలో జ్వరాల విజృంభణ

ఏఎస్‌పేట: మండలంలోని హసనాపురం గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతి ఇంట్లోనూ జ్వర బాధితులు ఉన్నారని తెలిపారు. మహిళలు చిన్నారులు ఎక్కువగా అనారోగ్యం పాలవుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు.

● ఇంటర్వ్యూ



పంచాయతీల సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు

రవికుమార్, ఈవోఆర్డీ

?. కార్యదర్శులు గ్రామాల్లో చేస్తున్న సర్వేతో ప్రయోజనం ఏమిటి

!. జీపీఎస్ ద్వారా ప్రతి పంచాయతీలోని ఇంటిని మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని వల్ల పంచాయితీలో ఉన్న మౌలిక వసతుల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుని పర్యవేక్షించే అవకాశం కలుగుతుంది.

?. సర్వేలో ఏఏ వివరాలు సేకరిస్తున్నారు.

!. కుటుంబ యజమాని పేరు, ఆధార్ నెంబరు, ఇంటి విస్తీర్ణం, ఇంటి రకం, రహదారి స్థితి, డ్రైనేజీ పరిస్థితి, పొడవు, వెడల్పులు సేకరించి ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఇంటి పన్ను వసూలు సులభతరమవుతుంది. డ్రైనేజీ, వాటర్ ట్యాంకులను ఎప్పుడు శుభ్రం చేసింది. చేయాల్సింది తదితర వివరాలు తెలుసుకునే వీలుంటుంది

?. ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది

!. ఇప్పటికి ఐదు చిన్న పంచాయితీలు పూర్తయ్యాయి, మేజర్ పంచాయతీ సంగం తప్ప, మిగిలిన పంచాయితీల్లో ఈ నెలాఖరుకు పూర్తవుతుంది.

? పంచాయితీల్లో జనన, మరణాల వివరాలు సరిగా నమోదు చేయడంలేదని ఆరోపణలు వస్తున్నాయి.

!. జనన, మరణాల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని సూచిస్తున్నాం. కొందరు అవగాహన లేక వెంటనే సమాచారం తెలియజేయడంలేదు. అంగన్‌వాడీ, ఆశ, సాక్షర భారత్ కో- ఆర్డినేటర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.

- సంగం

బడుల్లో మెరుగుపడిన మెనూ!

● వారానికి మూడు కోడిగుడ్ల పంపిణీ

● నేరుగా ప్రభుత్వమే సరఫరా

అనంతసాగరం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించటంతోపాటు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు రోజు మార్చి రోజు కోడిగుడ్డు అందజేసేందుకు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ. 5.13 , ఉన్నత పాఠశాలల్లో రూ.7.18 చెల్లించేది. బహిరంగ మార్కెట్‌లో ఒక కోడిగుడ్డు రూ.5 పలుకుతుండడంతో, ఆ మొత్తానికి నిర్ణయించిన మేరకు కోడిగుడ్లు ఇవ్వడం సాధ్యం కాదంటూ, భోజన నిర్వాహకులు కేవలం ఒకటి, రెండు రోజులు మాత్రమే ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టు 1నుంచి కాంట్రాక్టర్ల ద్వారా పాఠశాలలకు కోడిగుడ్లు సరఫరా చేయించడం ప్రారంభించింది. విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో రోజుమార్చి రోజు ఉడకబెట్టిన కోడిగుడ్డును తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకుంది. దాంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

హాజరు శాతం పెరిగింది



ప్రభుత్వమే నేరుగా గుడ్లు సరఫరా చేస్తోంది. రోజు మార్చి రోజు కోడిగుడ్డు అందిస్తూ మెనూను తప్పనిసరిగా అమలు చేస్తున్నాం. దీంతో విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి వస్తున్నారు.

- సుబ్బరాయుడు, ఉపాధ్యాయుడు

పర్యవేక్షిస్తున్నాం



ప్రభుత్వమే పాఠశాలలకు కోడిగుడ్లు సరఫరా చేస్తోంది. వారంలో మూడు రోజుల పాటు కోడిగుడ్లు తప్పనిసరిగా అందేలా పర్యవేక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంతో మెనూ మెరుగుపడింది.

- పెంచలయ్య, ప్రధానోపాధ్యాయుడు

కోడిగుడ్డు ఇస్తున్నారు



పాఠశాలల్లో అన్నం సాంబారుతోపాటు కోడిగుడ్డు కూడా ఇస్తున్నారు. ఉపాధ్యాయులు భోజనం చేసే వరకు ఉంటున్నారు. రెండు రోజులకో సారి గుడ్డు ఇస్తున్నారు.

- అనూష, విద్యార్థిని

పందుల స్వైర విహారానికి చెక్



పందులను తరలిస్తున్న కార్మికులు

ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి దూరి గందరగోళం సృష్టిస్తున్నాయి. మనుషుల చేతుల్లోని సంచులను సైతం లాక్కునివెళుతున్నాయి. ఈ నేపథ్యంలో పందుల సంచారాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. సోమవారం పలుప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు పందులను పట్టించి దూరప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. అయితే గతంలో మాదిరి ఇక పట్టణంలో పందుల సంచారం తగ్గిందని ప్రజలు ఊపిరి పీల్చుకునేలోపే అర్ధరాత్రి సమయాల్లో కొందరుపెంపకందారులు పందులను వాహనాల్లో తీసుకొచ్చి వీధుల్లో వదిలేసి వెళుతుండడాన్ని అధికారులు నివారించగలిగితే పందుల బెడద తప్పినట్లే. ఆదిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ



ఎంఈవో కార్యాలయానికి చేరుకున్న సిలిండర్లు

సంగం: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సోమవారం ఎంఈవో హనుమయ్య గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. మండలంలోని 41 పాఠశాలల యాజమాన్య కమిటీలు ఒక్కొక్కటి రూ.2,500 చొప్పున గ్యాస్ కనెక్షన్‌కు డిపాజిట్ చెల్లించాయి. మొదటి విడత 20 సిలిండర్లు రెగ్యులేటర్, పైపులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

హామీల అమలులో టీడీపీ విఫలం

●ధర్నాలో సీపీఎం నేతలు

సంగం: ఎన్నికల హామీల అమలులో టీడీపీ విఫలమైందంటూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట కార్యకర్తలు ధర్నా చేశారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమైందనివారు ఆరోపించారు. అనంతరం తహసీల్దారు ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీపీఎం నాయకులు బాస్కరయ్య, అంకయ్య, సురేష్, సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆకాశజువ్వ తగిలి గాయాలు

అనంతసాగరం: వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండలంలోని అగ్రహారంలో ఆదివారం రాత్రి బాణసంచా కాలుస్తుండగా ఆకాశజువ్వ తలకు తగిలి రోహిత్ అనే యువకుడు గాయపడ్డాడు. చికిత్స కోసం అతడిని కుటుంబ సభ్యులు నెల్లూరుకు తరలించారు.

ఎర్రచందనం నరికితే జైలు తప్పదు

అనంతసాగరం: ఎర్రచందనం నరికినా, అక్రమ రవాణాకు పాల్పడినా జైలు శిక్ష తప్పదని అటవీశాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. మండలంలోని సోమశిల బస్టాండ్ సెంటర్‌లో అధికారులు ప్రజలకు సోమవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మోహన్‌రావు, ఎఫ్‌బీవోలు బాలయ్య, అనీలయ్య మాట్లాడుతూ ఎర్రచందనం నరికితే పడే శిక్షలను వివరించారు. ఎర్రచందనం అందరి సంపదని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా సూచించారు. ఎర్రచందనంపై లఘుచిత్రం ప్రదర్శించారు.



ఎర్రచందనంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వినాయక నిమజ్జనానికి నీటి సమస్య

సంగం: పెన్నానదిలో తగినన్ని నీళ్లు లేకపోవడంతో వినాయక నిమజ్జనానికి నీటి కోసం పరమేశ్వరా గంగను వదలమని భక్తులు వేడుకుంటున్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో నిలిపిన విగ్రహాలను పెన్నానదిలోని కొద్దిపాటి నీటిలో నిమజ్జనం చేశారు. దీంతో అవి సగం నీటిలో సగం పైకి కన్పిస్తున్నాయి.

విద్యుత్ విజిలెన్స్ దాడులు

చేజర్ల: మండలంలో సోమవారం పలు గ్రామాల్లో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న కొందరిపై అపరాధరుసుం విధించగా మరికొందరిపై కేసులు నమోదు నమోదు చేశారు.

చవితి ఉత్సవాల్లో అలరించిన పోటీలు



లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న మహిళలు



వడ్డిపాళెంలో ఉట్టి ఉత్సవంలో యువకులు

ఏఎస్‌పేట: వినాయక చవితి వేడుకల్లో భాగంగా సోమవారం గ్రామాల్లో పలు పోటీలు నిర్వహించారు. అనుమసముద్రంలోని వినాయక సెంటర్‌లో మ్యూజికల్ చైర్స్, లెమన్‌స్పూన్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. పలు చోట్ల గ్రీస్‌పోల్ , ఉట్టికొట్టే కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంగం: మండలంలోని వడ్డిపాళెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం ఉట్టి మహోత్సవం నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. పిల్లలు, పెద్దలు రంగులు పూసుకుని కేరింతలు కొట్టారు. ఐదో రోజు గ్రామోత్సవం అనంతరం వినాయకున్ని నిమజ్జనం చేయనున్నారు. స్థానిక శివాజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం గ్రామోత్సవం సందర్భంగా కేరళ కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

కాపులను సంఘ విద్రోహ శక్తులుగా చూడడం తగదు

బిట్రగుంట: కాపులను సంఘ విద్రోహశక్తులుగా చూస్తూ దాడులు నిర్వహించడం టీడీపీ ప్రభుత్వానికి తగదని రాష్ట్ర యువకాపునాడు మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి అన్నారు. బోగోలులోని తన స్వగృహంలో సోమవారం విలేకర్లతో ఆమె మాట్లాడారు. ముద్రగడ పాదయాత్రను అడ్డుకుని హిట్లర్ పాలన చేస్తున్న చంద్రబాబునాయుడు తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. పాదయాత్రలో కాపు నాయకులు ముద్రగడ పద్మనాభం, ఏసుదాసు, రమణ, రామకృష్ణ, ప్రకాష్‌రాజులను అరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని ఆమె ప్రశ్నించారు.

ప్రజా సేవలో తపాలాశాఖ

- ఆధార్ మార్పులు, చేర్పుల కౌంటర్ ప్రారంభం

కావలిటౌన్: తపాలాశాఖ అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతుందని తపాలా శాఖ ఎస్పీ పి. విశ్వనాథం పేర్కొన్నారు. సోమ వారం కావలి పట్టణ ప్రధాన తపాలా కార్యాలయంలో ఆధార్ మార్పులు, చేర్పులు చేసుకునే కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్‌లో మార్పులు, చేర్పులు చేసేందుకు బయట రూ.100 తీసుకుంటున్నారని తపాలాకార్యాలయంలో 25 రూపాయలు మాత్రమే తీసుకుంటారన్నారు. అన్నింటికి ఆధార్ అనుసంధానం తప్పనిసరైనందున పోస్టల్ సేవలతో పాటు ఇతర సేవలను చేపడుతున్నారన్నారు. నెల్లూరు తపాలా కార్యాలయంలో పాస్‌పోర్టులు పేమెంట్ బ్యాంక్, ఐపీపీబీ సేవలు, టీడీపీ స్పెషల్ దర్శనం(300 రూపాయలు టిక్కెట్లు), తదితర సేవలు అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పీ వి. గోవిందరాజులు, ఇన్‌చార్జ్ పోస్టుమాస్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆధార్‌కార్డును అందజేస్తున్న తపాలాశాఖ నెల్లూరు డివిజన్ ఎస్పీ

సేవతోనే సమాజాభివృద్ధి



ఉత్తమ సేవా గ్రహీతలను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలిటౌన్: సేవతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కార్యాలయంలో సంయుక్త సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు, వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్న తన తండ్రి గంధం పిచ్చియ్య 36వ వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలకు దాతగా వ్యవహరించారు. తన తండ్రి జ్ఞాపకార్థం 50వ సారి రక్తదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డబ్బు వృథా చేసుకోకుండా ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేయడం మంచి సామాజిక పరిణామమని ప్రసన్నను అభినందించారు.

ఉత్తమ సేవా గ్రహితలకు ఎమ్మెల్యే సత్కారం

ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న రెడ్‌క్రాస్ కన్వీనర్ డి రవిప్రకాష్, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్న, సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు గంగపట్ల సురేంద్రలను శాలువ, పూలమాలలతో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కావలి తాలూకా ఎన్‌జీవోస్ అధ్యక్షుడు శివకుమార్, సుకుమార్‌రెడ్డి, షాహుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై కౌన్సిలర్లతో బీఎంఆర్ సమావేశం

కావలి: కావలిలోని పలు అభివృద్ధి పనులు, అర్బన్ హౌసింగ్‌పై రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్ రావు సోమవారం కావలిలోని తన నివాసంలో టీడీపీ కౌన్సిలర్లతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఈ నెల 31న జరుగు కౌన్సిల్ సమావేశంలోని అజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. పట్టణంలో అన్ని వార్డులకు నిధులు కేటాయించకుండా కొన్ని వార్డులకే నిధులు కేటాయించారని కొందరు కౌన్సిలర్లు వెల్లడించారు. దీనిపై చర్చించిన బీఎంఆర్ అన్నివార్డులకు నిధులుకేటాయించేలా చూడాలని చైర్ పర్సన్‌కు సూచించారు. పట్టణానికి మంజూరైన 3510 ఇళ్లకు దరఖాస్తుచేసుకున్న వారు తమవాటా ఎంత వరకు చెల్లించారు ఇంకా చెల్లించని వారెవరనే దానిపై వార్డుల వారీగా సమీక్షించారు. చెల్లించని వారిని గుర్తించి ఈ నెల 30 లోపు చెల్లించేలా చూడాలని సూచించారు. ఆర్థికస్థోమత లేనివారిని గుర్తించి రూ.500 ల డిపాజిట్ చెల్లించే స్కీంలోకి మారిస్తే వారందరికీ తానే వాటా సొమ్మును డిపాజిట్ చేస్తానని తెలియజేశారు. ఈ నెల 30వ తేదీకి అర్బన్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల వాటా సొమ్ము చెల్లింపులు పూర్తి కావాలని ఆయన తెలిపారు. అలాగే సెప్టెంబర్‌లో జరిగే టీడీపీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా ప్రజలలోకి తీసుకెళితే 2019 ఎన్నికల్లోనూ టీడీపీకి తిరుగులేని విజయం తథ్యమని వివరించారు.

గణపతికి ప్రత్యేక పూజలు



ఉభయం అందిస్తున్న వెంకటసుబ్బయ్యయాదవ్ దంపతులు

బిట్రగుంట: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల వద్ద నాల్గవ రోజు సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. బోగోలు యాదవపాళెంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి మద్దెబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, జయమ్మ దంపతులు ఉభయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కావలి ఏఎంసీ మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం, మాలేపాటి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ దొడ్ల అంజయ్యయాదవ్, పాశం రవీంద్రబాబు, శ్రీనివాసులు, దేవరాల తిరుపతి శేషాద్రియాదవ్ తదితరులు ఉన్నారు. బోగోలు విజయ గణపతి విగ్రహం వద్ద కమిటీ సభ్యులు ఉట్టి కొట్టే కార్యక్రమం, ఆటల పోటీలు నిర్వహించారు. విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరులో యువత ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ ప్రసాదం పొట్టెల హరిబాబు రూ. 1,850లకు సొంతం చేసుకుని భక్తులకు పంచిపెట్టారు.

ఆత్మగౌరవంపై రాత్రి బస

జలదంకి: జలదంకి మండలంలో సోమవారం రాత్రి ఎల్ఆర్ అగ్రహారం, జమ్మలపాలెం, జలదంకిలో ఆత్మగౌరవంపై రాత్రి బస కార్యక్రమాలు జరిగాయి. ఎల్ఆర్ అగ్రహారంలో మండల ప్రత్యేక అధికారి సుధీర్‌బాబు జమ్మలపాళెంలో ఎంపీడీవో రవీంద్ర, జలదంకిలో ఇన్‌చార్జి తహసీల్దార్ జాన్ ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, పంచాయతీ కార్యర్శులు, వీఆర్‌వోలతో సమావేశాలు నిర్వహించారు. నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.

మానసా సెంటర్ ఉత్సవాలు జిల్లాకే గర్వకారణం



ముసునూరు ఆటోనగర్‌లో వినాయకుడు

- వైభవంగా నాలుగో రోజు గణేష్ ఉత్సవాలు
- ఆకట్టుకుంటున్న ప్రత్యేక అవతారాలు
- అలరించిన రేలారేలా జానపద గీతాలు

కావలిటౌన్: మానసా సెంటర్ యూత్ ఆధ్వర్యంలో కావలి పట్టణ కలుగోళశాంభవి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలు జిల్లాకే గర్వకారణమని రాజధాని నిర్మాణ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో మంగళ, సోమవారాల్లో బీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన మాటీవి రేలారే రేలాఫేం బృందం వారి జానపద ఆటపాటలతో ఆలరించింది. అంధ కళాకారుడు రషీద్‌కు అంధలిపి చదువు కోసం రూ. 10 వేలు, బృందానికి మరో రూ. 10 వేలు నగదు ప్రోత్సాహకాన్ని బీఎంఆర్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కావలి మానసా సెంటర్‌లో జరిగే విధంగా ఉత్సవాలు జిల్లాలో ఎక్కడా జరగవని తెలిపారు. క్రమశిక్షణ, భక్తి పారవశ్యంతో యువత ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అందుకు నాయకత్వం వహిస్తున్న మలిశెట్టిని బీఎంఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉత్సవాల విజయవంతానికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టితో పాటు ఏఎంసీ చైర్మన్ పి. అలేఖ్య, టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరి, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి, నాయకులు గుత్తికొండ కిషోర్, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కౌన్సిలర్లు మలిశెట్టి విజయలక్ష్మీ, అమరా విజయలక్ష్మీ, పులి రజని, వడ్లమూడి వెంకటేశ్వర్లు, నేతలు తటవర్తి వాసు, పాదర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆలయ ప్రాంగణంలో వివిధ దేవతామూర్తుల ప్రత్యేక సెట్టింగులు భక్తులను ప్రత్యేంగా ఆకట్టుకుంటున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి.



రేలారే రేలా బృంద సభ్యులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న బీఎంఆర్



పూజలు నిర్వహిస్తున్న బీఎంఆర్

● నాలుగో రోజు..

నాల్గవ రోజు గణేష్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. కచేరిమిట్టలో కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమానికి బీఎంఆర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు నిర్వహించారు. కావేటి చినకొటయ్య, సుశీలమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చెంచయ్య, కావేటి శివయ్య, పెంచలయ్య, గోపాల్, రమణయ్య, ఎఎంసీ, కెఎంసీ చైర్మన్‌లు అలేఖ్య, మలిశెట్టి, స్థానిక కౌన్సిలర్ ఆయేషా, టీడీపీ నేతలు అమరా వేదగిరి, తిరివీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● ముసునూరు ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

అభివృద్ధికి ఓటేసిన నంద్యాల ప్రజలు

కావలి: ప్రజా స్వామ్యంలో రౌడీజానికి తావులేదని నంద్యాల ప్రజలు అభివృద్ధికి ఓటువేశారని రాజధాని నిర్మాణకమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు తెలియజేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం కావలిలో టీడీపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ట్రంకు రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ భారీగా బాణా సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ నంద్యాల ప్రజలు వైసీపీ రౌడీయిజాన్ని తిప్పికొట్టి టీడీపీ అభివృద్ధిని చూసి ఓట్లు వేసి ఆదరించారన్నారు. 2019 ఎన్నికలకు ఈ విజయం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. వైఎస్ జగన్ ఈ ఉప ఎన్నిక 2019 ఎన్నికలకు రెఫరెండంమని ప్రగల్భాలు పలికారని ఆయన చెప్పినట్లుగా ఈ ఉప ఎన్నిక టీడీపీ పాలనకు రెఫరెండం లాంటిదన్నారు. నంద్యాలలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి టీడీపీకే ఓటేశారని అన్నారు. అన్ని సామాజిక వర్గాలు టీడీపీ వైపు మొగ్గు చూపారన్నారు. జగన్ ఉప ఎన్నిక ప్రచారంలో ఒక ఫ్యాక్షనిస్టుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడడాన్ని ప్రజలు తప్పుబట్టి ప్రజాస్వామ్యంలో ఇలాంటివారికి స్థానం ఇవ్వరాదని తీర్పు చెప్పారని పేర్కొన్నారు. వైసీపీ బలంగా ఉందని చెప్పుకునే రాయలసీమలో టీడీపీ అంచనాలకు మించి ఘన విజయాలు సాధించిందంటే ఇక రాష్ట్రంలో టీడీపీకి తిరుగులేదన్నారు. ఇకనైనా జగన్ తన పద్ధతి మార్చుకుని ప్రజలు తమకు ఎలాంటి స్థానం ఇస్తున్నారో తెలుసుకుని దానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. క్రికెట్ బెట్టింగ్ విషయమై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామక్రిష్ణ నిజాయితీగా వ్యవహరిస్తున్నారని తగిన ఆధారాలతోనే అవసరమైన వారిని మాత్రమే విచారిస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు తప్పుచేసినా పార్టీ కూడా వారిని సహించదని స్పష్టంచేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పి. అలేఖ్య, ఎఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షులు అమరా వేదగిరి, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్, నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పులి రజని, టీడీపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



మిఠాయిలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

31న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

కొండాపురం: మండలంలోని ఆయిపేట పంచాయతీ ఎస్సీకాలనీలో ఈనెల 31 వతేదీన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందనీ కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటలకు బాబాసాహెబ్ డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందనీ వారు తెలిపారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

కలిగిరి: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించడంతో పట్టణంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకుడు బిజ్జం వెంకటకృష్ణారెడ్డి తదితరులు కలిగిరమ్మ కూడలిలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.

నంద్యాల విజయం చంద్రబాబు ఘనతే



నినాదాలు చేస్తున్న టీడీపీ నాయకులు

అల్లూరు : నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయభేరి మోగించడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని ఆ పార్టీ మండల కన్వీనర్ బిట్రగుంట ఉమాప్రసాద్‌రెడ్డి తెలిపారు. నంద్యాల విజయాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం, ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధే పార్టీ విజయానికి దోహదపడ్డాయన్నారు. ఈ సంబరాల్లో నాయకులు హరీష్‌రెడ్డి, సామంతుల పరంధామిరెడ్డి, నాయుడు, వీరయ్య, రాజేంద్ర, రుద్రయ్య, దాసరి ప్రభాకర్, రాజశేఖర్‌బాబు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గణనాథుడికి విశేష పూజలు



అల్లూరులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

అల్లూరు : వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలోని నార్తుమోపూరు శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మూడు వేల మందికి అన్నదానం చేశారు.
అల్లూరులో : అల్లూరు పాతబస్టాండు కూలిలో విఘ్నేశ్వరాయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఊటు అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాపనబోయిన రత్తయ్య, లేబూరు వెంకటకృష్ణారెడ్డి, పప్పు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు రక్షించుకోవడం అందరి బాధ్యత

బిట్రగుంట: చెరువులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం తెలిపారు. బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతల చెరువులో సోమవారం నీరు-చెట్టు కింద రూ. 9.70 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు-చెట్టు ద్వారా చెరువులను అభివృద్ధి పరుచుకోవడం వల్ల రైతులకు సాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేవా రాష్ట్ర అధ్యక్షులు మధుబాబు యాదవ్, జిల్లా అకిలిమిత్ర యాదవ్ సమాజ్ అధ్యక్షుడు శేషాద్రియాదవ్, జనార్ధన్, సురేంద్ర, హరికృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

2019లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం

కలిగిరి: 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బొల్లినేని ఫోన్‌లో మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాకినాడలో జరగనున్న ఎన్నికల్లోనూ టీడీపీ విజయబావుటా ఎగురవేయడం ఖాయమన్నారు.

భూమా విజయంపై తమ్ముళ్ల సంబరాలు

బిట్రగుంట: నంద్యాల మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్లు బోగోలు కూడలిలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు భూమా విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేతల కల్లబొలి మాటలు ప్రజలు పట్టించుకోకుండా తగిన బుద్ధి చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ విజయం ఖాయమని అన్నారు. మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంజయ్యయాదవ్, రాఘురాంనాయుడు, వెంకటేశ్వరరెడ్డి, ఉదయ్‌కుమార్, యాదవ్, ఎద్రా, మన్నన్‌బాష, రామకృష్ణ, హర్ష, భాస్కర్, కృష్ణయ్య, హరిబాబు, శివకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

యమపాశాలు

- వేలాడుతున్న విద్యుత్ తీగలు
- పట్టించుకోని విద్యుత్ సిబ్బంది





ట్రాన్స్‌ఫార్మరు తగిలి చనిపోయిన ఆవు (ఇన్‌సెట్‌లో) విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు

దగదర్తి: మండలంలోని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదకు వస్తోంది. విద్యుత్ తీగలు మృత్యు పాశాలుగా మారుతున్నాయి. మండలంలోని 20 పంచాయతీల్లో ఇదే పరిస్థితి. పలు చోట్ల ఆయా గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతు చేతికందే స్థితిలో ఉన్నాయి. ధర్మవరం, దుండిగం, తిరివీధిపాడు గ్రామాల్లో గతంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలకు గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టరు తగిలి ట్రాక్టరు దగ్ధమైంది. ఒకవ్యక్తి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. మండలంలోని పలు ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె లేకుండా తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. పైగా ఇవి రోడ్డు పక్కనే ఉండడంతో మూగ జీవాలు బలై పోతున్నాయి. తాజాగా రెండు నెలల క్రితం వెలు పోడు సెంటర్‌లో రక్షణ కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ తగిలి ఓ ఆవు మృతిచెందింది. కొన్ని చోట్ల విద్యుత్ తీగలకు ఏపుగా పిచ్చి మొక్కలు అల్లుకుని ఉండడంతో వర్షాకాలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరుగుతోంది. దామవరం, దగదర్తి, తురిమెర్ల, వెలిపోడు, చెన్నూరు, పెదపుత్తేడు గ్రామాల్లో సమస్య తీవ్రంగా ఉంది. ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ అధికారుల్లో చలనం లేదు. విద్యుత్ సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాల్సి ఉన్నా ఉండడం లేదు. చుట్టపుచూపుగా గ్రామాలకు వచ్చి వెళ్లిపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నమాట వాస్తవమే. విద్యుత్ సమస్యలు మా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తాం. సిబ్బంది గ్రామాల్లో ఉండడం లేదనే విషయంపై కొన్ని చోట్ల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. అటు వంటి విషయాలపై చర్యలు తీసు కుంటాం.
- ఏఈ మన్మథరావు

తీగలు వేలాడుతున్నాయి



మండలంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. గాలి వీచే ట ప్పుడు తీగలు తగులుకుని తరచూ కరెంట్ పోతోంది. పలు చోట్ల చేతులు తగిలే ఎత్తులో ప్రమాద కరంగా ఉన్నాయి.
- మారెళ్ల తిరుపతినాయుడు, దగదర్తి

ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదాలు



రక్షణ కంచె లేని, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూగజీవాలు చనిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు రక్షణ కంచె ఏర్పాటు చేయాలి.
- నలగట్ల శ్రీనివాసులు తురిమెర్ల

అధికారులు ఉండడం లేదు



మండలంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు చనిపోయారు. సమస్యలు తెలిపేందుకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు.
- సోము మాధవరెడ్డి, తిరివీధిపాడు

అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారు

కొండాపురం: అభివృద్ధిని చూసే నంద్యాల ఓటర్లు టీడీపీకి పట్టం కట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు బొట్లగుంట హరిబాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ గెలుపొందిన అనంతరం సోమవారం మండలకేంద్రంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలలో మునిగిపోయారు. తెలుగుదేశం జెండాను ఎగురవేసి కేకును కట్‌చేసిన స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బొట్లగుంట మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు చేసినా ఓటర్లు మాత్రం భూమా బ్రహ్మానందరెడ్డికే ఓట్లు వేసి అభివృద్ధికి పట్టంగట్టారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పోలినేని చిన మాలకొండయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చంద్రబాబునాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు, తెలుగురైతు అధ్యక్షుడు పీ. రమేష్, గద్దె రాఘయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. తూర్పు ఎర్రబల్లిగ్రామంలో టీడీపీ నాయకులు స్వీట్లుపంచి సంబరాలు చేసుకున్నారు.



స్వీట్లు పంచుతున్న టీడీపీ నాయకులు

ప్రతిపక్షాల నోళ్లు మూయించిన నంద్యాల ఓటర్లు

నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీనీ గెలిపించి ఓటర్లు ప్రతిపక్ష నాయకుల నోర్లు మూయించారని జెడ్పీటీసీ దామా మహేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే ప్రజలు పట్టం కట్టారని 2019 ఎన్నికలలో టీడీపీ గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

నంద్యాల విజయంపై సంబరాలు

జలదంకి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిపై భారీ ఆధిక్యతతో విజయాలు సాధించడంతో జలదంకి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. జలదంకి బస్టాండ్ సెంటర్‌లో బాణా సంచ కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. టీడీపీ నేతలు మధురెడ్డి, మస్తాన్‌రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తిమ్మసముద్రంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వినోద్ నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.



జలదంకి బస్టాండ్‌లో మిఠాయిలు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు

చేయి తడిపితేనే పశువైద్యం

కలిగిరి: 'చేయితడపందే వైద్యసేవలు అందించడు, ఉచిత మందులకు డబ్బు అడుగుతున్నాడు, గ్రామాలకు వస్తే వేలరూపాయలు డిమాండ్ చేస్తున్నాడు, ఇలాంటి వైద్యాధికారిని ఇక్కడి నుంచి పంపించాలి. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం' అని కలిగిరి పశువైద్యశాల ఎదుట మండల రైతులు ఆందోళన చేపట్టారు. అదేవిధంగా తమను వేధింపులకు గురిచేస్తున్నాడని సిబ్బంది ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వైద్యాధికారిని తొలగించకుంటే ఆందోళన విరమించేదిలేదని స్పష్టం చేశారు. ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు వైద్యశాలవద్దకు చేరుకున్నారు.



ఆందోళన చేస్తున్న సిబ్బంది

పశుసంవర్ధకశాఖ జేడీ ఆదేశాల మేరకుబ కావలి డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కలిగిరి చేరుకున్నారు. పశువైద్యశాలలో మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం డీడీ మాట్లాడుతూ కలిగిరిలో ఎటువంటి మందులకొరత లేదన్నారు. పశువైద్యానికి రైతులు నగదు చెల్లించిన అవసరం లేదన్నారు. కలిగిరి పంచాయతీ పరిధిలో మాత్రమే ఏడీ వైద్య సేవలు అందించాలని మిగిలిన పంచాయతీలలో ఆయా ప్రాంత అధికారులు అందిస్తారని పేర్కొన్నారు. దీనిపై నివేదికను ఉన్నతాధికారులకు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఎర్ర స్మగ్లర్లపై పోలీస్ నజర్

- ఏకకాలంలో దాడులు
- 21 మంది అరెస్ట్
- రూ. కోటి సొత్తు స్వాధీనం
- కస్టడీలో మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్
- 2 నాటు తుపాకులు, 11 వాహనాల స్వాధీనం



స్మగ్లర్లనుంచి స్వాధీనం చేసుకున్న ఎర్ర దుంగలు, నాటు తుపాకులు, వాహనాలు

నెల్లూరు (క్రైం) :జిల్లాలో ఎర్రదొంగలపై ప్రత్యేక నిఘా ఉంచాం...ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు...వ రుసదాడులతో స్మగ్లర్ల ఆటకట్టించి దేశసంపదను కాపాడడమే లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో స్మగ్లర్లను పట్టుకున్నాం. సంపదను స్వాధీనం చేసుకుంటున్నాం. ఇందులో భాగంగానే రాపూరు, కలువాయి, అనంతసాగరం మండలాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించామని ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్ర పోలీసు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలు తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి అందిన పక్కా సమాచారంతో సోమవారం ఉదయం ఏకకాలంలో రాపూరు, అనంతసాగరం, కలువాయి మండలాల్లో దాడులు చేశాం. కోటి విలువైన 1,080 కిలోల 64 ఎర్రదుంగలు, రెండు నాటు తుపాకులు, రెండు ట్రాక్టర్లు ఆటో, కారు, ఏడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. 21 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 13 సెల్‌ఫోన్లు, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నాం. ఈ తనిఖీల్లో కొంతమంది స్మగ్లర్లు పోలీసులపై రాళ్లు రువ్వి పరారయ్యారు. వీరికోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అదుపులోకి తీసుకున్నవారిలో 30 ఏళ్లగా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అయిన సంగటి సుబ్బయ్య, దాదినేని సుబ్బయ్య ఉన్నారని ఎస్పీ తెలిపారు. సంగటి సుబ్బయ్యపై ఇప్పటికే 7 పోలీసు కేసులు, 8 ఫారెస్టు కేసులుండగా దాదినేని సుబ్బయ్యపై 6 పోలీసు కేసులు, 6 ఫారెస్టు కేసులున్నాయన్నారు. వీరంతా నాటు తుపాకులు వినియోగిస్తున్నారన్నారు. గతంలో ఓ ఫారెస్టు అధికారిని గాయపరిచి తప్పించుకున్న కేసు కూడా వీరిపై నమోదైందన్నారు.

పంగిలి కేంద్రంగా...

రాపూరు మండలం పంగిలి గ్రామంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కుటీర పరిశ్రమగా మార్చారని ఎస్పీ తెలిపారు. కడప జిల్లాలో ఎర్రచందనం ఎక్కువగా దొరికే వైదు కూరు, కడప, రాజంపేట, రైల్వే కోడూరు, చిట్వేలు ప్రాంతాలకు చెందినవారు దారిదోపిడీలు, దొంగతనాలు, అటవీ ఉత్పత్తుల స్మగ్లింగ్‌కు పాల్పడుడేవారని, వీరిలో చిట్వేలు మండలం చింతలచేరికి గ్రామానికి చెందిన రామానాయుడు, కృష్ణనాయుడు అనే అన్నదమ్ములు కొంతమందిని చేరదీసి గ్రూపులు తయారుచేసి నేరాలకు పాల్పడేవారన్నారు. వీరు రాపూరు పరిధిలోని అటవీ ప్రాంతం(పంగిలి)లో తల దాచుకునేవాళ్లన్నారు. పగిలి పంచాయితీలోనే ఉంటున్న వీరు ఆ ప్రాంతంలో స్మగ్లింగ్‌ను కుటీర పరిశ్రమగా అభివృద్ధి చేశారన్నారు 2005 తర్వాత ఎర్రచందనానికి డిమాండ్ పెరగడంతో గ్రామస్థులంతా స్మగ్లింగ్‌నే వృత్తిగా స్వీకరించారన్నారు.

21 మంది నిందితుల అరెస్టు

ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడే 21 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో రాపూరుమండలం పంగిలి గ్రామానికి చెందిన సంగటి సుబ్బయ్య, దాదినేని సుబ్బయ్య, కరిపెం నరిసింహులు అలియాస్ గోతాలోడు, సంగటి ప్రతాప్, ప్రకాశం జిల్లా ఒట్టిచేవనిపల్లికి చెందిన మేకల కోటేశ్వరరావు, జెర్రిపోతు శ్రీనివాసులు, యర్రగుంట గ్రామానికి చెందిన కనిగిరి పెద్దనారాయణ, చెన్నపనాయుని పల్లెకు చెందిన పల్లి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రామకృష్ణ, బట్టు నాగయ్యలను రాపూరు పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 578 కిలోల ఎర్రదుంగలు, 2 నాటు తుపాకులు, తొమ్మిది గొడ్డళ్లు, 5 సెల్‌ఫోన్లు, ఒక ట్రాక్టర్, ఆటో, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారన్నారు. అలాగే రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన తిరుపతి పెంచలస్వామి, గుర్రాల వెంకటేశ్వర్లు అలియాస్ తిమ్మయ్య, సంగటి మహేంద్ర, వల్లెపు వెంకటేశ్వర్లు, చల్లా నాగేశ్వరరావు అలియాస్ కూనయ్య, ఏపూరుకు చెందిన పోతల వెంకయ్యలను కలువాయి పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి 371 కిలోల ఎర్రదుంగలు, 4 సెల్‌ఫోన్లు, ట్రాక్టర్, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారన్నారు. రాపూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మన్నూరు బాబునాయుడు, రాపూరుకు చెందిన మంగళపూరి వెంకటేష్ అలియాస్ బాద్‌షా, సర్వేపల్లి శివ, పంగిలికి చెందిన పూజారి చంద్రయ్య, కలుజుగుంట్ల గ్రామానికి చెందిన టంగుటూరు పద్మనాభాచారి అలియాస్ గురు అలియాస్ చారిలను అనంతసాగరం పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 131 కిలోల ఎర్రదుంగలు, 3 సెల్‌ఫోన్లు, ఒక కారు, బైక్‌లు కలిపి మొత్తం రూ.1,11,40,000ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ పనితీరు భేష్...

ఎర్రచందనం కట్టడికి ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చక్కగా పనిచేస్తున్నారని ఎస్పీ కొనియాడారు. జులై 1న ప్రారంభించిన ఈ బృందం ఇప్పటి వరకు 17 కేసుల్లో 84 మందిని అరెస్టు చేసి వారి నుంచి 2.8 టన్నుల స్వాధీనం చేసుకుందన్నారు. అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లు అయిన చైనాకు చెందిన ఓయాపుమ, నేపాల్‌కు చెందిన సోనమ్ టోపీజ్యాల్, రితుపాండే, టిబెట్‌కు చెందిన టెంపాలను, అంతర్రాష్ట్ర స్మగ్లర్‌లయిన సాదిక్ మన్సూర్, వసీం రాజా, ఫారూక్, రసూల్‌లను, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అయిన సంగటి సుబ్బయ్య, దాదినేని సుబ్బయ్యలను అరెస్టు చేసి ఇప్పటి వరకు మొత్తం రూ.9 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ ప్రత్యేకాధికారి విఠలేశ్వరరావు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రామకృష్ణ వెనుక నిందితులు

కారు ఢీ కొని వృద్ధురాలి మృతి



అచ్చాల బాలమ్మ

చేజర్ల: బంధువుల ఇంటికి నడిచి వెళుతుండగా, అలసట రావడంతో రోడ్డు పక్కన కూర్చు న్న వృద్ధురాలిపై కారు దూసుకెళ్లడంతో ఆమె మృతి చెందింది. కొల్లపనాయుడుపల్లికి చెందిన అచ్చాల బాలమ్మ (70) సోమ వారం బంధువుల ఇంటికి వెళుతూ, రోడ్డు పక్కన కూర్చుని ఉండగా కారు ఆమెపై నుంచి దూసుకెళ్లింది. విషయం గమనిం చిన స్థానికులు కేకలు వేయడంతో, డ్రైవర్ కారును వదిలేసి పరార య్యాడు. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని బయటికి తీసే లోగానే ఆమె మరణించింది. ఎస్ఐ బాచిరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కారును స్వాధీనం చేసుకుని డ్రైవరుపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

లంచం కేసులో మూడేళ్ల జైలు

● పదివేలు జరిమానా

నెల్లూరు (లీగల్) : ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు ఓ రైతు నుంచి రూ.13వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన కేసులో నేరం రుజువు కావడంతో ప్రకాశం జిల్లా ఎర్రగుండ్లపాళెం ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసిన సుగ్గ శ్రీనివాసులురెడ్డికి మూడేళ్ల జైలు, రూ.10వేల జరిమానా విధిస్తూ ఏసీబీ కోర్టు స్పెషల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నిందిత అధికారి ఎర్రగుంట్లపాళెంలో 2013లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా ఏపీఎస్‌పీడీసీఎల్ పనిచేసేవాడు. ఎర్రగుంట్లపాళెం మండలం గుర్రపుశాల గ్రామానికి చెందిన మందా ఐజాక్ ఆ గ్రామంలో 4.10 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. ఆయన పత్తి పండించేవాడు. సదరు పొలానికి నీరు కోసం ప్రభుత్వం నుంచి ఉచితంగా ఇచ్చే బోర్ల కోసం 2013 జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో మీ సేవ ద్వారా రూ.25 చొప్పున కట్టి మూడు బోర్లకు దరఖాస్తు చేశాడు. అప్పట్లో నిందిత అధికారి సుగ్గ శ్రీనివాసరెడ్డి సదరు పొలాన్ని సందర్శించి అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ వేయాలంటే రూ.1,70,576లు అవుతుందని సదరు అమౌంట్ ప్రభుత్వమే భరిస్తుందని అందువల్ల సదరు ట్రాన్స్‌ఫార్మర్ బిగించేందుకు రూ.20వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పగా రూ.13వేలైనా ఇవ్వాలని కోరాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని ఐజాక్ 22-11-2014న ఏసీబీ అధికారులను సంప్రదించగా 24-11-2014 తేదీన నిందిత అధికారి ఎర్రగుంట్లపాళెంలోని తన కార్యాలయంలోనే ఐజాక్ నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు నిందిత అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందిత అధికారిపై కేసు రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగాతీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏసీబీ కోర్టు స్పెషల్ పీపీ పీ వెంకటసుబ్బయ్య వాదించారు.

ఎర్రచందనం రక్షణపైనే ప్రధాన దృష్టి

● జిల్లాల్లో మోడల్ నర్సరీలు: డీఎఫ్‌వో



రామ్మోహన్‌రావు
జిల్లా అటవీ శాఖాధికారి

నెల్లూరు (వెంకటేశ్వరపురం) : అరుదుగా లభించే ఎర్రచందనం రక్షణపై ప్రధాన దృష్టి, ప్రత్యేక నిఘా పెడుతున్నామని జిల్లా అటవీ శాఖాధికారి వీ రామ్మోహన్‌రావు తెలిపారు. గుంటూరు జిల్లా సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వోగా పని చేస్తున్న ఐఎఫ్ఎస్ అధికారి రామ్మోహన్‌రావును నెల్లూరు టెరిటోరియల్ డీఎఫ్‌వోగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈయన సోమవారం నిప్పో కూడలిలోనిల జిల్లా అటవీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో తొలిసారి పనిచేసే అవకాశం వచ్చిందన్నారు. జిల్లాలో ఎర్రచందనం, మోడల్ నర్సరీల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'నగరవనం'ను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అటవీ సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు లొంగి విధి నిర్వహణలో అలసత్వం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధ్యతలు స్వీకరించిన డీఎఫ్‌వోను జిల్లాలోని పలువురు రేంజర్లు, అటవీ సిబ్బంది అభినందించారు.

పేటలో మూడు గృహాల్లో చోరీ

- తాళంవేసి ఉన్న ఇళ్లపైనే కన్ను
- మిలటరీ ఉద్యోగికి చెందిన బుల్లెట్ మాయం
- ఓ బ్యాంక్ ఉద్యోగి గృహంలో బంగారు అపహరణ
- మరో మహిళ గృహంలో రూ.25వేలు చోరీ



వేలిముద్రల సేకరణలో క్లూస్ టీమ్

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో తాళంవేసి ఉన్న మూడు గృహాలను ఆదివారం రాత్రి దొంగలు కొల్లగొట్టారు. సాయినగర్‌లోని చర్చి వెనుకవీధిలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం శ్రీసిటీలో పనిచేస్తున్న ఆవుల దస్తగిరి, శ్రీసిటీలోని ఐసీఐసీఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బారెడ్డి వెంకటనారాయణ ఓ గృహంలో రెండు పోర్షన్లలో నివసిస్తున్నారు. ఈ ఇద్దరు కుటుంబాలతో వేర్వేరుగా బయట ప్రాంతాలకు వెళ్లి ఉండగా ఇంటికి తాళంవేసి ఉండటాన్ని గమనించిన దొంగలు ఈ రెండు గృహాల్లో చోరీకి పాల్పడ్డారు. దస్తగిరి ఇంటి తలుపు గొళ్లాన్ని గడ్డపారతో వంచి లోనికి ప్రవేశించి బీరువాలో ఉన్న వస్తువులను చెల్లా చెదరుగా బయటపడవేశారు. ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు లేకపోవడంతో చోరులకు ఏమీ దొరకలేదు. అయితే దస్తగిరికి తుపాకీ లైసెన్స్ ఉండటంతో ఇటీవలే 10 బుల్లెట్లను ఆయన తీసుకువచ్చినట్లు తెలిసింది. ఆ బుల్లెట్లలో ఓ బుల్లెట్‌ను అపహరించుకెళ్లినట్లు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఇంటి పక్కనే ఉన్న బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గృహంలో రెండు సవర్ల బంగారు చైన్, మరో సవర ఉంగరం అపహరణకు గురైనట్లు బాధితుడు తెలిపాడు. అలాగే రాఘవయ్యపేటలోని ఓ గృహంలో సైతం చోరీ జరిగింది. పీ షకీలాబాను అనే మహిళ ఆదివారం షార్ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న తన అన్నకుమారుడు ఇంటికి వెళ్లి అక్కడే నిద్రించింది. దీంతో తాళంవేసి ఉన్న ఆ ఇంటిని గమనించి చోరీ చేశారు. ఇంట్లో ఉన్న 25వేల రూపాయలను అపహరించుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై ఇంద్రసేనారెడ్డి, ఏఎస్సై మలికార్జున్‌రెడ్డి సంఘటనా స్థలాలను పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి దొంగల జాడలను పసిగట్టే ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాల హోరు

నెల్లూరు (కలెక్టరేట్) : పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సోమవారం పలు సంఘాల నాయకులు, బాధ్యులు ధర్నా చేశారు.

వన సంరక్షణ సమితిలో సమస్యలు పరిష్కరించాలని నెల్లూరు జిల్లా వన సంరక్షణ సమితుల సంఘ నాయకులు ధర్నాలో కోరారు. జిల్లా వన సంరక్షణ సమితుల సంఘం ప్రధాన కార్యదర్శి పీ బాలకృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలోని వన సంరక్షణ సమితులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సభ్యులకు పనులు కల్పించాలన్నారు. ఆ సమితుల చైర్మన్లకు రూ.5వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడేళ్ల వయస్సున్న జామాయిల్ చెట్లు నరికేందుకు అనుమతివ్వాలని కోరారు. వన సంరక్షణ సమితులకు కేటాయించిన రిజర్వు ఫారెస్టు భూములలో భూగర్భ జలాలు పెంపొందించడానికి ఊట చెరువులు, నిల్వ గుంతలు, చెక్ డ్యాం తదితర పనులు చేసుకునేందుకు ఉపాధి హామీ నిధులను మంజూరు చేయాలని కోరారు.



ధర్నా చేస్తున్న వనసంరక్షణ సమితి నాయకులు

సామాజిక హక్కుల వేదిక .

2016 - 17వ సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఎస్సీలైన చర్మకారులు, పురపాలక కార్మికులకు కేటాయించాలని కోరుతూ సామాజిక హక్కుల వేదిక నాయకులు ధర్నా చేశారు. వేదిక కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మున్సిపల్ వర్కర్లు, లెదర్ వర్కర్లకు అందేలా చూడాలన్నారు.



ధర్నా చేస్తున్న సామాజిక హక్కుల వేదిక నాయకులు

దళిత జేఏసీ

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2016 - 17 ఆర్థిక సంవత్సరానికి ఎంపికయిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దళిత జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ కమిటీ నాయకుడు తాతపూడి జయపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ రుణాలకు సంబంధించి 2017 ఏప్రిల్ 7, 8 తేదీలలో జేసీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు మూడుసార్లు పిలిపించుకుని, గ్రామాల్లో విచారించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన తరువాత తుది జాబితా తయారు చేశారన్నారు. జాబితా తయారైనప్పటికీ రుణాలు ఉద్దేశపూర్వకంగా రద్దు చేశారన్నారు. ఈ విషయమై విచారణ జరిపి ఎంపికైన వారికి రుణాలు ఇప్పించాలని వారు కోరారు.



ధర్నా చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

వృద్ధురాలిపై లైంగిక దాడి

నెల్లూరు (క్రైం) : కామంతో కళ్లుమూసుకుపోయిన ఓ కామాంధుడు 98 ఏళ్ల వృద్ధురాలిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. నగర పరిధిలోని పొర్లుకట్ట సుందరయ్యనగర్‌కు చెందిన షేక్ మస్తాన్‌బీ(98) అనారోగ్యంతో మంచాన పడింది. రెండు రోజుల కిందట అదే ప్రాంతానికి చెందిన వల్లూరు గుణ అనే యువకుడు రాత్రి సమయంలో మద్యం మత్తులో మంచంపై నిద్రిస్తున్న వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఉదయం కుటుంబ సభ్యులు నిద్రలేచి చూడగా వృద్ధురాలిపై రక్తం మరకలు గుర్తించి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు లైంగికదాడికి గురైందని నిర్ధారిస్తూ మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ఎస్.వెంకటేశ్వరరాజు బాధితురాలిని పరామర్శించి, ఆదివారం రాత్రి కేసు నమోదు చేశారు.

చెల్లని చెక్కు కేసులో తొమ్మిది నెలలు జైలు

నెల్లూరు (లీగల్) : చెల్లని చెక్కు ఇచ్చాడన్న కేసులో నేరం రుజువు కావడంతో ఆలకుంట విజయ్‌కి తొమ్మిది నెలల జైలు విధిస్తూ నెల్లూరు నగర మొదటి తరగతి స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ షేక్ అతిక్ అహ్మద్ సోమవారం తీర్పు చెప్పారు. సంతపేటకు చెందిన కుంచాల శైలజ నుంచి అదే ప్రాంతానికి చెందిన ఆలకుంట విజయ్ 25.9.2013న రూ. 2.50 లక్షలు అప్పుగా తీసుకుని ప్రో నోటీసు రాసిచ్చాడు. సదరు మొత్తం చెల్లించే నిమిత్తం 25.8.2016న రూ. 3 లక్షలకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్కును బ్యాంకులో జమ చేయగా చెల్లలేదు. దీంతో ఆమె 26.6.2016న తన న్యాయవాది ద్వారా ఆలకుంట విజయ్‌కుమార్‌కు నోటీసు ఇచ్చి కోర్టులో ఎన్ఐ యాక్టు కింద ప్రైవేట్ కంప్లయింట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు. చెక్కు మొత్తం రూ. 3 లక్షలు ఫిర్యాదికి పరిహారం కింద చెల్లించాలని అందులో పేర్కొన్నారు.

ఇదే తరహాలో చెల్లని చెక్కు ఇచ్చాడన్న కేసులో నేరం రుజువు కావడంతో శెట్టిగుంట రోడ్డుకు చెందిన వీ వీరరాఘవులుకి తొమ్మిది నెలల పాటు జైలు విధిస్తూ నెల్లూరు నగర మొదటి తరగతి స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ షేక్ అతిక్ అహ్మద్ సోమవారం తీర్పు చెప్పారు. బృందానంలో ఉన్న మెజెస్ హైటెక్ ఫార్మా కంపెనీ వారు రొయ్యలకు సంబంధించి మందులు అమ్మేవారు. సదరు కంపెనీలో వీరరాఘవులు 31.3.2015న రూ. 4,61,567లకు అప్పు కింద సరుకు తీసుకున్నాడు. ఆ అప్పు చెల్లింపు నిమిత్తం 21.12.2015న చెక్కు ఇచ్చాడు. చెక్కును కంపెనీ వారు బ్యాంకులో జమ చేయగా చెల్లలేదు.

దీంతో కంపెనీ వారు 3.2.2015న నిందితుడికి న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు ఇచ్చి కోర్టులో ఎన్ఐ యాక్టు కింద ప్రైవేట్ కంప్లయింట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా జైలు తీర్పు చెప్పారు. చెక్కు మొత్తం రూ. 4,61,567లను పరిహారం కింద ఫిర్యాదికి చెల్లించాలని అందులో పేర్కొన్నారు.

ఉక్కు జనార్దన్ మృతి టీడీపీకి తీరని లోటు

● మంత్రి నారాయణ



నెల్లూరు (క్యాంపస్) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, చిట్టమూరు ఎంపీపీ ఉక్కు జనార్దన్ మరణం పార్టీకి తీరనిలోటని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో పాటు కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున జనార్దన్ అంత్యక్రియలకు హాజరు కాలేకపోయానన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ, అంకిత భావం ఉన్న నాయకుల్లో జనార్దన్ మొదటి వరుసలో ఉంటారని కొనియాడారు. చిట్టమూరు మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేసిన ఆయన కష్టకాలంలో పార్టీకి వెన్నంటి ఉన్నారన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జనార్దన్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు.

మహిళపైదాడి

కావలి(క్రైం): స్థానిక వైకుంఠపురం రామాలయం వీధికి చెందిన తుళ్లూరు సరోజనమ్మ అనే మహిళపై ఏగూరిహరి, ఆలూరిశ్రీను, ప్రసాద్, సుగుణ, ఆదిలక్ష్మి, శారద, రవణమ్మ దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం మేరకు.. తాళ్లూరు సరోజనమ్మ అనే మహిళ కుటుంబ సమస్యల కారణంగా భర్తకు దూరంగా ఉంటోంది. ఆమెను ఏగూరి హరి నిత్యం వేధిస్తుం డేవాడు. దీనిపై హరి తనను వేధిస్తున్నాడని గత బుధవారం 2వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమెపై కక్ష పెంచుకున్న హరి మరి కొంతమందితో కలసి ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన ఆమెను 108 వాహనంలో ఏరియావైద్యశాలకు తరలించారు. 2వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నపై తమ్ముడి దాడి

కావలి(క్రైం): కుటుంబ సమస్యల కారణంగా అన్నపై తమ్ముడు దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. పెద్దపవని రోడ్డులో నివాసముంటున్న కందుల అంకమరావు ఇంట్లో వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో అతని తమ్ముడు కందుల రవి దాడిచేసి తీవ్రంగా గాయపరచాడు. గాయపడిన అంకమరావును 108 వాహనం లో ఏరియావైద్యశాలకు తరలించారు. 2వ పట్టణ పోలీసులు కేసు నమాదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


చికిత్స పొందుతున్న అంకమరావు

మూడేళ్ల పాలనకు నిదర్శనం

నంద్యాల ఫలితం చంద్రబాబు మూడేళ్ల పాలనకు నిదర్శనం. ప్రజలు చంద్రబాబు పాలనపై సంతృప్తికరంగా ఉన్నారని, మరో సారి స్పష్టమైంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా టీడీపీ విజయ ఢంకా మోగిస్తుంది.

- మంత్రి సోమిరెడ్డి

ప్రతిపక్షం కళ్లు తెరవాలి

నంద్యాల ఉప ఎన్నికలతో ప్రతిపక్షం కళ్లు తెరవాలి. సీఎంను తిడితే ఓట్లు రావలని నంద్యాల ప్రజలు రుజువు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఖాళీ కావడం ఖాయం.

- మంత్రి నారాయణ

చంద్రబాబును ఆశీర్వదించారు

నంద్యాల ప్రజలు చంద్రబాబును ఆశీర్వదించి టీడీపీ అభ్యర్థిని గెలిపించారు. రానున్న ఎన్నికల్లో కూడా ఇదే ఫలితాలు ఆవిష్కృతమవుతాయి.

- ఎమ్మెల్సీ బీద

గెలుపు కాదు బలుపు

నంద్యాలలో టీడీపీ గెలుపు బలుపు కాదని వాపే. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ప్రలోభాలు పెట్టి ఓట్లు వేయించుకున్నారు.

- కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు



నెల్లూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

'నంది' గెలుపుపై సంబరం

- టీడీపీ శ్రేణుల విజయోత్సవ ర్యాలీ
- వైసీపీ నేతల డీలా
- ఇరుపార్టీల వారు ఎవరివారు ప్రచారం
- నెలపాటు నంద్యాలలోనే మకాం
- ఫలించిన సోమిరెడ్డి, నారాయణ మంత్రాంగం

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నంద్యాల ఉప ఎన్నికల్లో కీలక బాధ్యతలను వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి పొంగూరు నారాయణలకు అప్పగించారు. వీరితోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, మేయర్ అబ్దుల్ అజీజ్ తదితరులంతా అక్కడే మకాం ప్రచారం చేశారు. షెడ్యూల్ ప్రకటించకముందే మంత్రి నారాయణ నంద్యా లలో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాంకేతిక సహకారంతో సోషల్ మీడియాలో ప్రచారాన్ని హోరెత్తించారు. టెలీకాలర్ ద్వారా ప్రతి ఓటరును ఫోన్‌లో మాట్లాడిస్తూ ప్రచారం చేశారు. దీని కోసం ప్రత్యేకంగా టీమ్‌ని ఏర్పాటు చేసి పర్య వేక్షించారు. ఇక ఫేస్‌బుక్, ఎస్ఎంఎస్ సందేశాలు తదితర ప్రచార సాధనాల ద్వారా ఓటర్లను ఆకట్టుకున్నారు. ఇక వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి నెలకు పైగా నంద్యాలలోనే మకాం వేశారు. ఇతర పార్టీల నేతలను పార్టీ లోకి ఆహ్వానిం చడం, క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఎప్పటికప్పుడు అంచనా వేసి సమావేశాలు నిర్వహించారు. వైసీపీ అధినేత జగన్ చేసే ఆరోపణలపై కౌం టర్ ఇస్తూ వచ్చారు. ప్రచారం ముగిశాక కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో మకాం వేసి పోలింగ్ సరళి పర్య వేక్షించారు. ఇవన్నీ టీడీపీ అభ్యర్థి విజయా నికి సహకరించాయి.

● వైసీపీ నేతలకు ప్రచార బాధ్యతలు

అలాగే నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు నంద్యాలకు పరుగులు తీశారు.

కోటం రెడ్డికి మీడియా బాధ్యతలు అప్పచెప్పగా, మిగిలిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలందరికి మున్సిపల్ వార్డుల ప్రచార బాధ్యతలు అప్ప గించారు. అప్పగించిన బాధ్యతను నెరవేర్చ డంలో జిల్లా వైసీపీ నేతలు శ్రమించారు. కాని జిల్లా నేతల బాధ్యతలు తీసుకున్న ప్రాంతాల్లో వైసీపీ మెజారిటీ సాధించలేదు.దీంతో నేతలు డీలా పడ్డారు.

ధన, అధికార బలంతో గెలిచారు

నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ధన బలం, అధికార బలంతో గెలుపు సాధించాయి. దీన్ని మేము గుర్తించడం లేదు.

- ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

బెదిరింపులతోనే గెలిచారు

ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసి టీడీపీ నేతలు గెలుపు సాధించారు. ధన బలంతో గెలిచిన గెలుపు గెలుపే కాదు.

- కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే

క్రీడలపై చిన్నచూపే!

- చదువులే తప్ప ఎవరికీ పట్టని ఆటలు
- తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్లక్ష్యం
- వసూళ్లకే పరిమితమైన వీఎస్‌యూ
- ప్రోత్సాహం శూన్యం
- ఓటమిని తట్టుకోలేకపోతున్న విద్యార్థులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

నెల్లూరు (క్యాంపస్) : శారీరక ఉత్సాహం, మానసిక ఉల్లాసం, గెలుపు, ఓటములను సమదృష్టితో అంగీకరించే మనస్తత్వం, దేశభక్తి.. వీటన్నిటికీ ఉపయుక్తమయ్యేవి క్రీడలు. చిన్నతనం నుంచి విద్యార్థుల్లో క్రీడాసక్తిని పెంచేందుకు పేరుకు ఎన్నెన్నో పథకాలు ఉన్నా అవేవీ అసలు లక్ష్యాన్ని చేరలేకపోతున్నాయి. ఇందుకు కారణం తల్లిదండ్రుల వైఖరి, ప్రైవేటు విద్యాసంస్థల నిర్లిప్త ధోరణే. మరోవైపు విక్రమ సింహపురి యూనివర్సిటీ సహా పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ క్రీడల పట్ల చిన్నచూపే కనిపిస్తోంది. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలో క్రీడాకారులకు ప్రోత్సాహం ఏ స్థాయిలో ఉందో పరిశీలిస్తే జిల్లానుంచి ఒకటో.. రెండో క్రీడలు మినహా జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు ఐదుకు లోపే కనిపిస్తారు. ఇదీ మన జిల్లాలో క్రీడల పరిస్థితి.

జాతీయ క్రీడా దినోత్సవం ఇలా వచ్చింది

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ ప్రభుత్వం మనల్ని పరిపాలిస్తున్న రోజుల నుంచి మన దేశంలో హాకీ క్రీడకు ఆదరణ అధికంగా ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన జాతీయ క్రీడ హాకీనే అన్న విధంగా దేశ కీర్తిని పెంచిన ఆటగాడు ధ్యాన్‌చంద్. అలహాదాబాద్‌లో 1905 ఆగస్టు 29వ తేదీన జన్మించిన ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో 3 సార్లు ఒలంపిక్ ఆటగాడిగా, 3 సార్లు కోచ్‌గా తన ప్రతిభ చూపి భారతదేశానికి 3 బం గారు పతకాలను సంపాదించి పెట్టాడు. ధ్యాన్‌చంద్‌ను దేశంలో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్న భావనతో ఆగస్టు 29, ఆయన పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. క్రీడల్లో దేశం ముందుకు పోవాలని ఆయన కన్న కలలు ప్రస్తుతం నెరవేరడంలేదు.

పాఠశాలల స్థాయిలో రాజకీయం

పాఠశాలల్లో స్థాయి నుంచి క్రీడల వైపు విద్యార్థులు మక్కువ చూపడంలేదు. ప్రభుత్వ పాఠశాలల మినహా, ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనల ప్రకారం క్రీడా మైదానాలు లేకపోవడం, నిబంధనల సడలింపులో భాగంగా పాఠశాలలకు కొంత దూరంలో ఏర్పాటు చేసిన మైదానాలలో విద్యార్థులచే క్రీడలు ఆడించకపోవడం అసలు ప్రైవేటు పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పీఈటీలు లేకపోవడంతో పాఠశాల స్థాయి నుంచే క్రీడల వైపు విద్యార్థులు మక్కువ చూపడంలేదు. చదువు... చదువు.. చదువు.. అంటూ విద్యార్థులు నిత్యం ఒకే జపం చేస్తూ క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అయితే మరో వైపు అన్నీ చూస్తూ చూడనట్లు ఉన్న జిల్లా విద్యాశాఖాధికారులే. ఆశ్చర్యకరంగా ఇంతలా క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకే పలు క్రీడా విభాగాల్లో బహుమతులు, మెడళ్లు అందుతుంటాయి. ఈ విషయంలో క్రీడా అసోసియేషన్ల రాజకీయ భ్రష్టత్వం బట్టబయలవుతుంది. అసోసియేషన్ ముసుగులో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతూ నిజమైన క్రీడాకారులు, ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంపిక కాలేకపోతున్నారు.

యూనివర్సిటీలో ఇష్టారాజ్యం

జూనియర్ కళాశాలల్లో క్రీడలపట్ల ప్రైవేటు యాజమాన్యం దృష్టి సారించడం లేదన్నది ఎంత సత్యమో, విక్రమ సింహపురి యూనివర్సిటీలో క్రీడలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది అంతే సత్యం. యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో క్రీడలకు సంబంధించి ప్రతి సంవత్సరం ఒక్కో విద్యార్థి నుంచి రూ.70 వసూలు చేస్తున్నారు. ఇలా సంవత్సరానికి రూ.35లక్షల నుంచి రూ.40 క్షల వరకు వసూళ్లు చేస్తున్నారు. అయి నప్పటికీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేందుకు యూనివర్సిటీ అధికారులు ఏమాత్రం దృష్టి సారించడం లేదు. జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో ఎంతమంది వీఎస్‌యూ విద్యార్థులు క్రీడాపోటీలలో పాల్గొన్నారని ఆరాతీస్తే సమాధానమే దొరకని పరిస్థితి ఎదురవుతోంది.

ఎవరికీ పట్టని నిబంధనలు

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో కచ్చితంగా క్రీడామైదానాలు ఉండాలి. అయితే ప్రభుత్వ విద్యా సంస్థలల్లో కొన్నింటిలోనైనా మైదానాలు ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎక్కడా మైదానాలు కానరావడంలేదు. ప్రతిరోజు ఫిజికల్ ఎడ్యుకేషన్ పీరియడ్లు కచ్చితంగా నిర్వహించాల్సి ఉన్నా, ఏ విద్యా సంస్థలోనూ వీటి ఊసే కానరావడం లేదు. ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమయ్యే రోజుల్లో మైదానాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించాల్సిన విద్యా శాఖాధికారులు మామూళ్లకు తలొగ్గి ఈ విద్యా సంస్థల్లో క్రీడలు అన్న పదానికే తావు లేకుండా చేస్తున్నారు.

ఓటమిని తట్టుకోలేకున్న విద్యార్థులు

రోజురోజుకు విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతూ ఉన్నాయి. ఆటలు ఆడే సమయంలో గెలుపు, ఓటములను విద్యార్థులు చూసే అవకాశం ఉంటుంది. దాంతో ఎటువంటి సమయంలోనైనా విద్యార్థులు వారి మనస్సును అదుపు చేసుకునే పరిస్థితి ఉంటుంది. కాని పాఠశాలలు, కళాశాలల్లో అసలు వ్యాయామం అన్నదే తెలియకుండా పెరిగే విద్యార్థులు గెలుపు, ఓటములకు అలవాటు పడకుండా క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

క్రీడలపై ప్రత్యేక కమిటీ వేస్తాం



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనల ప్రకారం పీఈటీ పీరియడ్లు నిర్వహిస్తున్నారా, లేదా పరిశీలనకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తాం. ప్రైవేటు పాఠశాలల్లో క్రీడలు ఆడించకపోతే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకుం టాం. తల్లిదండ్రులు, కార్పొరేట్ విద్యాసంస్థలు కలిసి పిల్లల హక్కులను హరిస్తున్నారు. పిల్లవాడు చదువుకోవడం ఎంత ముఖ్యమో ఆటలాడడం అంతే ముఖ్యం. ప్రస్తుతం చదువుకున్న తల్లిదండ్రులు సైతం గుడ్డిగా తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ఆశిస్తున్నారు తప్ప వారు చదవలేక మానసికంగా పడుతున్న బాధలను గమనించడంలేదు. తల్లిదండ్రులలో మార్పు రావాలి. క్రీడలను ప్రోత్సాహించాలి.

- డీఈవో మువ్వా రామలింగం

అవకతవకలు జరిగితే సరిదిద్దుతాం



అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడాకారుల ఎంపికలో అవకతవకలు జరిగిన సంఘటనలు ఉంటే, మా దృష్టికి తీసుకొస్తే విచారణ చేయిస్తాం. ఆ క్రీడాకారులకు మళ్లీ పోటీలు నిర్వహిం చి వారు చెప్పింది నిజమైతే మార్పులు, చేర్పులు చేస్తాం. అసోసియేషన్‌లు ప్రైవేటు విద్యా సంస్థలకు అండగా నిలిస్తే సహించేది లేదు.

- డీఎస్‌డీవో పి.వి.రమణయ్య



జొన్నవాడ పెన్నానదిలో నీరు లేక కరగని వినాయక ప్రతిమలు

పెన్నలో నీటి కొరత

● కరగని గణేశ్ ప్రతిమలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని జొన్నవాడ పెన్నానదిలో నీటి కొరతతో నిమజ్జనం చేసిన గణేశ్ విగ్రహాలు అలాగే వున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఆదివారం నుంచి పెన్నానదిలో విగ్రహాలు నిమజ్జనం చేస్తున్నారు. అవి నీటిలో కరగక వాటి ప్రభావంతో నదిలో ఉన్న కొద్దిపాటి నీరు కలుషితమౌతోంది. బుచ్చిమండలం తోపాటు జిల్లాలోని పలుప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ఇక్కడ నిమజ్జనం చేశారు.



మనుబోలు కండలేరు కాలువలో పచ్చనీరు

నిమజ్జనానికి నీటి ఇక్కట్లు

ఈ ఏడాది జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావంతో నీటివనరులు ఎండిపోయాయి. తీర ప్రాంతాల్లోని వారు సముద్రంలో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయగా, మరి కొన్ని ప్రాంతాలవారు ఇబ్బందులు పడ్డారు. ఏదో చేశామంటే చేశామని నిమజ్జన తంతు పూర్తి చేశారు. ఎక్కువభాగం మట్టి విగ్రహాలు కాబట్టి పైపుతో నీరు పట్టి ఉన్నచోటనే నిమజ్జనం చేసి ఉండే హుందాగా ఉండేది. వ్యయ ప్రయాసలు తగ్గేవి. ఇకముందు నిమజ్జనం చేసే మిగతా మండపాల నిర్వాహకులు ఇలా చేస్తే బావుంటుందేమో ఆలోచించాలి.

- నెల్లూరు



నెల్లూరులో..



నెల్లూరు : పెన్నాలో నీరులేక పైన తేలియాడుతున్న గణపతి ప్రతిమలు





వెంకటాచలం మండలం చెముడుగుంట చెరువులో నీరులేక మునగని వినాయక విగ్రహాలు

నెల్లూరులో..నీరులేక పైన తేలియాడుతున్న గణపతి ప్రతిమలు

ఆవు, గేదె పాల ధర రూ. 40 పలుకుతుండగా, గాడిద పాలు మాత్రం రూ. 500 పలుకుతున్నాయి. దీన్ని బట్టి ఆ పాలకు ఉన్న డిమాండ్ ఏమిటో అర్థవుతోంది. గాడిద పాలలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంటూ, ఇళ్ల వద్దకే వెళ్లి పాలు పితికి పోస్తున్నారు. పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా వీటికి మంచి ఆదరణ లభిస్తోంది.

- ఓజిలి



గాడిద పాలు పితుకుతున్న లాల్

గాడిద పాలకు గిరాకీ

● ఔషధ గుణాలు ఉన్నాయంటూ విక్రయం ● లీటరు ధర రూ.500

● పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ ఆదరణ



రోడ్డు పక్కన మేస్తున్న గార్ధభాలు

తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాకు చెందిన కొన్ని కుటుంబాలు ఈ ప్రాంతంలో గాడిద పాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. గాడిదలను గుజరాత్ నుంచి కొనుగోలు చేసి వారు తీసుకువస్తారు. వాటి పాలను అమ్మి కుటుంబం గడుపుకుంటున్నారు.

● ఉప్పుమూటలు మోసేందుకు..

గ్రామాలలో ఒకప్పుడు ఎక్కడ పడితే అక్కడ గాడిదలు కనిపిస్తుండేవి. అప్పట్లో వాటిపై ఉప్పుమూటలు వేసి గ్రామాలో తిరుగుతూ విక్రయిస్తుండేవారు. దాంతో పాటు మరికొందరు రజకులు వీటిపై బట్టల మూటలను వేసి చాకిరేవుకు తోలుకుపోయేవారు. కాలక్రమంలో గాడిదలు కనుమరుగైపోయాయి.

● పాలకు మంచి గిరాకీ

ప్రస్తుతం గాడిద పాలకు మంచి గిరాకీ ఉంది. గాడిద పాలలో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంటూ పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో సుదూర ప్రాంతాల నుంచి కూడా వ్యయప్రయా సాలకోర్చి గాడిదలను తీసుకువచ్చి పాల విక్రయాలను చేస్తున్నారు.

సొంత ఊరు వదిలి..



సొంత ఊరు వదిలిపెట్టి పొట్ట చేత పట్టుకుని ఇలా వచ్చాం. గాడిద పాలలో ఉన్న ఔషధగుణాలు ఉన్నాయని నమ్మేవారికే విక్రయిస్తున్నాం. పసి బిడ్డలకు ఈ పాలు సర్వరోగ నివారిణిగా పనిచేస్తాయి.

- సుభాష్, గాడిదల యజమాని

వీటితోనే కుటుంబ పోషణ



గాడిద పాలు ఔషధకారి. పిల్లలకు ఆస్మా, ఉబ్బసం, గర్భవాయుకుట్టు, నెమ్ము వంటి వంటి వ్యాధులు, శ్వాసకోస వ్యాధులకు బాగా పనిచేస్తాయి. వీటిపైనే ఆధారపడి జీవిస్తున్నాం.

- బ్రహ్మయ్య, గాడిదల యజమాని

గుజరాత్ నుంచి తీసుకువచ్చాం



మాది మంచిర్యాల జిల్లా. మేము గాడిదలను గుజరాత్ నుంచి తీసుకువచ్చి పెంచుంటున్నాం. గాడిదల పాలు చంటి బిడ్డలకు శ్రేష్టం. వీటిని పెంచడంలో ఇబ్బందులున్నా జీవనోభృతికోసం తప్పదు మరి.

- బాలాజీ, గాడిదల యజమాని

చిన్నచూపు వద్దు...



గాడిద పాలంటే చిన్నచూపు చూడొద్దు. వాటిలో విశేషమైన గుణాలు ఉన్నాయి.. ఇది నేను బాగా ఎరివున్నా... మా బిడ్డలకు వీటిని పట్టించి ప్రయోజనం పొందాం.

- అనసూయమ్మ, కురుగొండ, గృహిణి

మాపిల్లలకూ తాపించాం



గాడిద పాలను మాపిల్లలకు కూడా తాపించాం. వాయుకుట్టుతో బాధపడుతుంటే మా పెద్దలు చెప్పిన ప్రకారం వాటిని తాపించాం. ఇప్పుడు ఆ పాలు అమ్ముతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది.

- రమణమ్మ, రాజుపాళెం గృహిణి

The new Chairman of Railway Board?

Current Affairs & GK

A. Ravi Prakash Reddy
Senior Faculty



1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్‌**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్‌**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కుగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

కూలి డబ్బులు ఇవ్వాలంటూ వినతి

కొడవలూరు: మూడు నెలల నుంచి తాము చేసిన పనికి కూలి డబ్బులు ఇవ్వలేదని ఉపాధి కూలీలు సీపీఎం పార్టీ నాయకుల అధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు బషీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోనె దయాకర్ మాట్లాడుతూ మూడు నెలల నుంచి ఉపాధి కూలీలకు కూలి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు ఇప్పించవలసిందిగా తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బట్టేపాటి శ్యాముల్, బోలా రామచంద్రయ్య, తిరుపాలు, కాంతారావు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



వినాయకా.. వెళ్లిరావయ్యా !

వినాయక విగ్రహాల నిమజ్జనం సోమవారం కూడా కొనసాగింది. మండలంలోని గ్రామాల నుంచే కాకుండా సమీప ప్రాంతాల నుంచి విగ్రహాలు తరలి రావడంతో మైపాడు తీరం కిక్కిరిసింది. నీటి కొరత కారణంగా సముద్ర తీరానికి వస్తున్నట్లు తెలిసింది. మైపాడు బీచ్‌లో పోలీసులు గణేష్ నిమజ్జనానికి పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎస్సై బలరామిరెడ్డి, ఏఎస్సై మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేకంగా పహారా చేపట్టారు. - ఇందుకూరుపేట

నంద్యాల గెలుపు.. అభివృద్ధికి మలుపు

- టీడీపీ విజయంపై నేతల హర్షం



కోవూరు: మిఠాయిలు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు



నార్తురాజుపాళెంలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు



విడవలూరులో..



బుచ్చిరెడ్డిపాళెం: డప్పు కొడుతున్న టీడీపీ నేతలు

కోవూరు: నంద్యాలలో తమ పార్టీ అభ్యర్థి గెలుపు రాష్ట్రాభివృద్ధికి మలుపని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం విజయోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుతో వైసీపీని ప్రజలు ఎండగట్టారనీ చెప్పారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిల్ని పంపిణీ చేశారు. విజయోత్సవ వేడుకల్లో ఎంపీపీ గిద్దలూరు ఉమ, మాజీ ఎంపీపీ ఏలూరు కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పీశ్రీహరిరెడ్డి, పాలూరు వేంకటేశ్వర్లు తెలుగు యువత నాయకులు సాయితేజారెడ్డి, సర్వేష్, చైతన్య, చక్రి, అవినాష్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, అనిల్, హర్షవర్ధన్, కార్తీక్, హరి, శబరీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపుపై బుచ్చిరెడ్డిపాళెంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చి, డప్పులు వాయించి తమ ఆనందాన్ని చాటుకొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్ల విజయలక్ష్మి, టీడీపీ మండల కన్వీనర్ బత్తల హరికృష్ణ, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు వింజం నామానాయుడు, దుగ్గిశెట్టి హరనాథ్, షబ్బీర్, బాలకుమార్, సర్దార్, మునీర్, కావలి వెంకటేశ్వర్లు, తాళ్ల స్వామి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, వేణుమహేష్, శేఖరయ్య పాల్గొన్నారు.

విడవలూరు : నంద్యాలలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందటంపై మండలంలో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. విడవలూరు రామతీర్థం, ముదివర్తి గ్రామాల్లో టీడీపీ నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు, ఎస్‌కే రఫీ, సత్యవోలు సత్యంరెడ్డి, పచ్చిపాల శ్రీధర్, చెముకుల శ్రీనివాసులు, ఎస్‌కే హాజరత్ సంబరాలు జరిపారు.

కొడవలూరు: ప్రభుత్వం చేసిన అభివృద్ధికే నంద్యాల ప్రజలు పట్టం కట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి అన్నారు. నార్తురాజుపాళెం కూడలి వద్ద మండల సోమవారం టీడీపీ నాయకులు నంద్యాల ఉప ఎన్నిక విజయంపై మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించారన్నారు. ప్రతిపక్షనాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు అనే ఆయుధంతో నంద్యాల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. మంత్రి అఖిలప్రియను వైసీపీ ఎమ్మెల్యే రోజా ఆమె దుస్తులపై విమర్శించడం తగదన్నారు.భవిష్యత్‌లో వైసీపీ రాజకీయ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన అన్నారు. కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాసిన ప్రసాదు, మండల ప్రధాన కార్యదర్శి పాటూరు రమేష్,నీటి సంఘా అధ్యక్షుడు పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తువ్వర ప్రవీణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా గణేశ్ నిమజ్జనోత్సవాలు

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం అనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పలుచోట్లు ఉట్టిమహోత్సవాలు కోలాహలంగా రంగులు, నీళ్లు చల్లుకుంటూ యువత ఉట్టి మహోత్సవాలు నిర్వహించారు. మండలంలోని మినగల్లులోని బీసీ కాలనీలో గౌడు కమిటీ తరపున బాబు, శీనయ్యతోపాటు పలువురు అధ్వర్యంలో విగ్రహ నిమజ్జనం ఘనంగా జరిగింది.

బ్రిడ్జిపై బందోబస్తు: వినాయక విగ్రహాల నిమజ్జనంలో భాగంగా జొన్నవాడ బ్రిడ్జిమీద నెల్లూరురూరల్, బుచ్చిరెడ్డిపాళెం ఎస్సై నాగశివారెడ్డితోపాటు పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిమజ్జనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎలాంటి ప్రమాదాలకు గురవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు,

ట్రాక్టర్- బైక్ ఢీ

- ఒకరికి గాయాలు



క్షతగాత్రుడికి వైద్యం చేస్తున్న డాక్టర్

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : ట్రాక్టర్ బైక్‌ను ఢీకొనడంతో ఒకరికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. నార్తురాజుపాళెంకు చెందిన చెంబేటి రమేష్ సోమవారం నెల్లూరు నుంచి బుచ్చి వైపు వెళ్తుండగా పెనుబల్లి సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఓ ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు ట్రాక్టర్‌ను పక్కన పెట్టించి క్షతగాత్రుడికి సపర్యలు చేస్తుండగా ట్రాక్టర్ డ్రైవర్ పరారైనట్లు తెలిసింది. కాగా ట్రాక్టర్ నెల్లూరు రూరల్ మండలం ములుమూడికి చెందినదిగా తెలుసుకున్నట్లు వారు తెలిపారు.

క్షతగాత్రుడికి వైద్యసేవలు: ఆ సమయంలో బుచ్చి నుంచి జొన్నవాడ వస్తున్న స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్‌డీ ఖాదర్‌బాషా క్షతగాత్రుడిని గమనించి వైద్యసేవలు అందించారు. జొన్నవాడ ఆరోగ్యకేంద్రానికి సమాచారమిచ్చి అక్కడి నుంచి సిబ్బందితో అవసరమైన పరికరాలు, మందులు తెప్పించుకుని క్షతగాత్రుడికి నుజ్జునుజ్జైన కాలుకు వెంటనే ప్రథమచికిత్స చేశారు. తన కారులోనే క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించి వైద్య వత్తికే వన్నె తెచ్చాడు.

అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న ఎస్సై అంజిరెడ్డి

కొడవలూరు: నార్తురాజుపాళెం కుమ్మరి వీధి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు విశ్వజననీ అనాథ పిల్లలకు దుస్తులు పిల్లలకు అందజేశారు. కుమ్మరవీధిలోని వినాయక విగ్రహం వద్ద తహసీల్దార్ బషీర్,డార్టర్ సతీష్‌హరిశ్చంద్ర, ఎస్సై అంజిరెడ్డి చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు కె రామయ్య,పి రమేష్,రవి పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

బుచ్చిరెడ్డిపాళెం: స్థానిక ఎంపీపీ ఉర్దూ బాలికల పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులు షేక్ అహ్మద్‌బాషా, సయ్యద్ షబ్బీర్‌అహ్మద్, షాహీద్‌సాలను ఎంఈవోతోపాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా విజయం :ఎమ్మెల్యే పోలంరెడ్డి



కొమరికలో సిమెంటు రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి

ఇందుకూరుపేట : చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొమరిక గ్రామంలో దాదాపు రూ. 30 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అలాగే మరో రూ. 20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, రైతులు, మహిళల కోసం ప్రత్యేకంగా చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారన్నారు. అందులో భాగంగానే కోవూరు నియోజకవర్గంలో దాదాపు రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇందుకూరుపేట మండలంలో రూ. 100 కోట్లకు పైగా వివిధ పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. కొమరిక పంచాయతీ వారణాసి కండ్రిగకు, రావూరు - ముదివర్తి పాళెం రహదారి, హాస్పిటల్ సబ్ సెంటర్‌ను తదితర అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తానని తెలిపారు. అభివృద్ధి పరంగా పయనిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి, చంద్రబాబు నాయకత్వానికి ప్రజలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, నంద్యాల ఉప ఎన్నిక ఇందుకు సాక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావిళ్ల వీరేంద్రచౌదరి, ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు, ఎంఈవో శ్రీహరిబాబు, వ్యవసాయాధికారులు మారుతిదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

రజకులపై దాడి అమానుషం

నాయుడుపేటరూరల్ : రజకులపై అనుచితదాడి అమానుషమని చెంగాళమ్మ రజక సహకారసంఘ అధ్యక్షుడు కాలగంధ వెంకటరత్నం సోమవారం ఓ ప్రకటనలో ఖండించారు. చిత్తూరుజిల్లా మానేపల్లి గ్రామంలో జితేంద్ర అనే భూస్వామి రజకుడైన బాలయ్యపై దాడి చేయడంతోపాటు పూరిగుడిసెను కూల్చివేయడం అప్రజాస్వామికమన్నారు. సకాలంలో బట్టలు ఉతకలేదన్న చిన్న కారణంతో దాడి చేయడం అమానుషమన్నారు. ఇటువంటి వారిపై ప్రభుత్వం తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంకటరత్నం డిమాండ్ చేశారు.

నంద్యాల విజయం.. టీడీపీ సంబరం


విజయోత్సవ ర్యాలీలో మాజీమంత్రి పరసారత్నం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

నాయుడుపేట : నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్ప మోహన్‌రెడ్డిపై 27,466 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలుపొందటంపై రాష్ట్ర ప్రజలు టీడీపీపై ఉన్న నమ్మకానికి తార్కాణమని మాజీ మంత్రి పరసారత్నం అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో నాయుడుపేటలో సోమవారం విజయోత్సవర్యాలీ నిర్వహించారు. నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కూడలి ప్రాంతాలలో బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, ఎన్ డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ గూడూరు రఘునాథరెడ్డి, జిల్లా కార్యదర్శి చదలవాడ కుమార్, టీడీపీ నాయకులు మైలారి రాజశేఖర్, ఆదవరం నాగూరయ్య, వేనాటి చంద్రమోహన్‌రెడ్డి, గుంటూరు లక్ష్మయ్య, వెంకటకృష్ణారెడ్డి, పాపాడి చంద్రారెడ్డి, అత్తికాయల సుబ్రహ్మణ్యం, మంజిర శశి, లోకనాథం, గంగాప్రసాద్, మొండెం బాబు, రత్నం, శేఖర్, కోటి, మస్తాన్, దార్ల రాజేంద్ర, సాధు మోహన్ తదితరులు ఉన్నారు.

దొరవారిసత్రం: నంద్యాల ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని టీడీపీ మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, నెల్లూరు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, టీడీపీ మండల అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి అన్నారు. సోమవారం వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వేనాటి నేతలకు స్వీట్లు పంపిణీ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పామంజి శ్రీనివాసులు, వేమసాని శ్రీనివాసులునాయుడు, మాజీ జడ్పీటీసీ ఇట్టగుంట రత్నయ్య, గోను జకరయ్య, సర్పంచ్‌లు జాన్ రమేష్, కృష్ణమూర్తి, నాయకులు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, చింతకానీ కిశోర్‌నాయుడు, బుదూరు చంద్రయ్య, వెంకటేశ్వర్లుయాదవ్, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడంతో సూళ్లూరుపేటలో తెలుగుతమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు వాకిచర్ల రమేష్ తదితరులు మిఠాయిలు పంచారు. కార్యకర్తలు బాణసంచ కాల్చి సంబరపడ్డారు. పట్టణ కార్యదర్శి కిషోర్, కౌన్సిలర్ బుద్ది విజయలక్ష్మి, పెరుమాల్, యుగంధర్, బండారు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటరూరల్ : నంద్యాల ఉప ఎన్నిక ఘన విజయంపై టీడీపీ శ్రేణులు విజయోత్సవాన్ని జరుపుకున్నారు. నాయుడుపేట మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకులు పెసల జయబాబు తన కార్యాలయంలో స్వీట్లు పంచిపెట్టారు. ఈ విజయం రాబోయే ఎన్నికలకు శుభసూచికమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరం రమేష్‌నాయుడు, వేలూరు మురళీకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజు, తదితరులు ఉన్నారు.

చిట్టమూరు : నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయం సాధించడంతో చిట్టమూరు మండల నేతలు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, జడ్పీటీసీ సభ్యులు దువ్వూరు భారతమ్మ, ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, మాజీ మండల పార్టీ కన్వీనర్ దువ్వూరు మస్తాన్ రెడ్డి, చిట్టమూరు సింగిల్ విండో అధ్యక్షుడు వెదనపర్తి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గణపర్తి గోపాల్‌నాయుడు, మండల ఉపాధ్యక్షురాలు మంజులమ్మ, యల్లశిరి సర్పంచ్ పోలిన శ్రీనివాస్, చిరంజీవిరెడ్డి, ఎస్. రాఘవేంద్రరావు, సునీల్‌రెడ్డి, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్‌లు పంపిణీ చేశారు. ం

ఓజిలి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనా ప్రతిభకు నంద్యాల విజయం ఒక పట్టంగా టీడీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం ఆపార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయకుమార్ నాయుడు, కమలాకర్‌బాబుతోపాటు సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశరావు, గోపాల్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, తెలుగు మహిళ సరోజనమ్మ, నాయకులు ఈశ్వరరాజు, అర్జున్‌రాజు, పాడి వెంకటసుబ్బయ్య, వంకాయల వెంకటేశ్వర్లు, యువనాయకులు కంకణాల సత్యవరప్రసాద్‌రావు, ఉదయ్ కుమార్, సుబ్రమణ్యంరాజు తదితరులు ఈమేరకు హర్షం వ్యక్తం చేశారు.


దొరవారిసత్రం: సంబరాలు చేసుకుంటున్న టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజేత, అనూరాధ, తదితరులు


సూళ్లూరుపేట : మిఠాయిలు పంచుతున్న ఛైర్‌పర్సన్ నూలేటి, తదితరులు


నాయుడుపేట రూరల్: మాజీ ఎంపీపీ జయబాబుకు మిఠాయి తినిపిస్తున్న టీడీపీ నాయకులు

తడలో బైక్ చోరీ

తడ : స్థానిక సిండికేట్ బ్యాంక్ వద్ద బైక్ చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాలు ఇలా ఉన్నాయి. జాతీయ రహదారి సిండికేట్ బ్యాంక్ వద్ద నివాసం ఉంటున్న పి. మోహన్ సోమవారం మధ్యాహ్నం ఇంటి ముందు బైక్ నిలిపి భోజనం చేసి అరగంట తరువాత బయటకు వచ్చాడు. బైక్ కనపడకపోవడంతో చోరీకి గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టూరిస్ట్ పర్మిట్‌లపై ఫ్లెక్సీల ఏర్పాటు


ఫ్లెక్సీలను పరిశీలిస్తున్న ఎంవీఐ చంద్రశేఖర్‌రెడ్డి

తడ : నేషనల్ పర్మిట్‌తో తిరుగుతున్న టూరిస్ట్ బస్సులు వారంతపు పన్నులు చెల్లించాలంటూ రవాణాశాఖ ఆధ్వర్యంలో బీవీపాళెం చెక్‌పోస్టు వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గతంలో 3 నెలల పన్నులను రవాణాశాఖ అధికారులు వసూళ్ల చేసేవారు. తాజాగా వారం రోజుల పన్నులు వసూళ్ల చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో ఆ మేరకు రవాణాశాఖ అధికారులు చెక్‌పోస్టు పరిసరాలలో తెలుగు, తమిళం, ఆంగ్ల బాషల్లో బస్సు డ్రైవర్లకు అందులో ప్రయాణించే ప్రయాణికులకు అవగాహన కలిగేలా ఫ్లెక్సీలు తయారు చేయించారు. వాటిని రవాణాశాఖ ఎంవీఐ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

యువతిపై దాడిచేసి నగదు చోరీ

తడ : సెల్‌ఫోన్‌కు రీచార్జ్ చేయాలంటూ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులు ఓ యువతిపై దాడిచేసి గాయపరచి గల్లాపెట్టెలోని 3వేల రూపాయల నగదును చోరీ చేశారు. స్థానిక ఐటీఐ కళాశాల సమీపంలోని సెల్‌ఫోన్ రీచార్జ్ దుకాణం వద్దకు సోమవారం మధ్యాహ్నం ఇద్దరు వచ్చారు. దుకాణంలోని దివ్యతో 20 రూపాయలకు రీచార్జ్ చేయాల్సిందిగా కోరారు. దీంతో ఆమె సెల్‌ఫోన్ కోసం కిందికి చూస్తున్న సమయంలో ఆగంతకులు ఆ యువతి ముఖంపై బలంగా మోది కిందపడవేసి గల్లాపెట్టెలో ఉన్న 3వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు. ఖంగుతిన్న యువతి వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. గాయపడ్డ యువతిని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోలాహలంగా నిమజ్జనోత్సవాలు

నాయుడుపేట : వినాయక చవితి వేడుకల్లో మూడోరోజు సోమవారం వినాయక విగ్రహాలు నిమజ్జనానికి భారీగా తరలివెళ్లాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బ్యాండు మేళాలతో పట్టణమంతా కోలాహల వాతావరణం ఏర్పడింది. నిమజ్జనానికి విగ్రహాలు తరలివెళ్లే సమయంలో మంగళవాయిద్యాల నడుమ రంగులు చల్లుకొంటూ యువత నృత్యాలతో కేరింతలు కొట్టారు. నిమజ్జనానికి తరలివెళ్లే ముందు అనేక ప్రాంతాలలో అన్నదానాలు నిర్వహించారు.


నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక విగ్రహం

రెవెన్యూ సమస్యలపై స్పందించండి : ఆర్డీవో


తహసీల్దార్లతో మాట్లాడుతున్న ఆర్డీవో శీనానాయక్

నాయుడుపేటరూరల్ : గ్రామాల్లో ఎదురయ్యే రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌లు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని మండల తహసీల్దార్‌లతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శీనానాయక్ పలురెవెన్యూ అంశాలపై చర్చించారు. మండలాల వారీగా రెవెన్యూ కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రెవెన్యూ పరమైన సమస్యలపై స్పందించి ఖచ్చితమైన చర్యలు తీసుకుంటే అవి మరలా పునరావృతం కావన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఎదురైనా ఖచ్చితమైన వివరాలతో రెవెన్యూ రికార్డులతో సరిపోల్చుకొని వాటి పరిష్కారంవైపు దృష్టి పెట్టాలన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచాలి : నాయుడుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా తహసీల్దార్‌లు చొరవచూపాలని ఆర్డీవో శీనానాయక్ కోరారు. ఇందుకోసం ఆయా మండల తహసీల్దార్‌లు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఇసుక రవాణాపై నిఘా ఉంచాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన రీచ్‌ల ద్వారా ఇసుక రవాణాకు చర్యలు తీసుకున్నామని రవాణా అవుతున్న ఇసుక సక్రమంగా సంబంధిత లబ్ధిదారులకు చేరుతుందోలేదో కూడా పరిశీలన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఏవో రవికుమార్, 6 మండలాల తహసీల్దార్‌లు, డీటీలు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గుర్తింపుపై ఆగ్రహం

- గ్రామీణ వైద్యులకు ఆ హోదా వద్దు
- ప్రజావైద్యం దెబ్బతింటుందన్న వైద్యుల సంఘం
- నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిర్ణయం
- న్యాయ పోరాటానికి ఐఎంఏ సిద్ధం

నెల్లూరు (వైద్యం): గ్రామాల్లో ప్రాథమిక వైద్యం అందిస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపుపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. వారికి శిక్షణ ఇచ్చి వైద్య చికిత్సలు చేసేందుకు తగిన గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఇలాంటి గుర్తింపు సర్టిఫికెట్‌ను ప్రభుత్వం ఇస్తే ఇక ప్రజారోగ్యం ఏం కావాలంటూ వైద్యులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ వైద్యుల్లో కొందరికి కనీస అర్హత కూడా లేదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు వైద్యం అందిస్తే వారి ఆరోగ్యపరిస్థితి ఏమిటంటూ వారు నిలదిస్తున్నారు. దీంతో గ్రామీణ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మధ్య విభేదాలు చోటు చేసుకుంటున్నాయి.

● న్యాయపోరాటం

ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై ఐఎంఏ న్యాయ పోరాటానికి సిద్ధం అవుతోంది. హైకోర్టులో పిటిషన్ వేసేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రెండువేల మందికి పైగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల గుర్తింపుపై సందిగ్ధం ఏర్పడింది.

తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం



ప్రభుత్వం జీవో జారీ చేయడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. దీనిపై ఐఎంఏ న్యాయ పోరాటం చేస్తుంది.

-డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు

ప్రాథమిక చికిత్సే చేస్తున్నాం



పీఎంపీ, ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారు. పెద్ద పెద్ద వ్యాధులకు వైద్యులను సంప్రదించాలని సిఫార్సు చేస్తున్నాం. ప్రాథమిక వైద్యానికి తగిన గుర్తింపు ఇవ్వాలని 55 ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

- శాఖరపు వేణుగోపాల్, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు

వ్యతిరేకించడం సరికాదు



ఆర్ఎంపీ, పీఎంపీలు చేస్తున్న వైద్య సేవలకు ప్రభుత్వం తగ్గిన గుర్తింపు ఇవ్వడాన్ని అందరూ స్వాగతించాలి. దీన్ని ఐఎంఏ వ్యతిరేకించడం సరికాదు. వీరికి తగిన శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం మెరుగు పరిచేలా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రోత్సహించాలి.

-డాక్టర్ సిరాజ్, కమ్యూనిటీ పారా మెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

సీజనల్ వ్యాధులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

నెల్లూరు (వైద్యం) : ప్రస్తుత వర్షా కాలంలో సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వరసుందరం హెచ్చరించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో సోమవారం ఏఎన్ఎంలు, ఎస్‌సీవోల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉన్న ఆశ కార్యకర్తల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైన వ్యాధులు ప్రబలితే వెంటనే వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ రాబోయే రానున్న మూడు నెలల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ సీజన్‌లో ఎక్కువగా వ్యాధులు ప్రబలుతాయన్నారు. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీర ప్రతాప్, డయాలజిస్ట్ మనోరమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వరసుందరం

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (క్యాంపస్) : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష నవంబర్ 5వ తేదీన జరుగుతుందని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మువ్వారామలింగం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016 - 2017 విద్యా సంవత్సరంలో 7వ తరగతిలో ఓసీ, బీసీ విద్యార్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ పీహెచ్ విద్యార్థులు 50 శాతం ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే వారు జిల్లా పరిషత్, ప్రభుత్వ మున్సిపల్, ఎయిడడ్ పాఠశాలల విద్యార్థులై ఉండాలన్నారు. విద్యార్థుల దరఖాస్తులను సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు సెప్టెంబర్ 18వ తేదీలోపు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీఎస్ఈఏపీ.వోఆర్‌జీలో చూడాలని సూచించారు.

ఇరిగేషన్ సర్కిల్ బ్రాంచి కమిటీకి ఎన్నికలు



నూతన నాయకత్వాన్ని అభినందిస్తున్న కార్యకర్తలు

నెల్లూరు (వ్యవసాయం) : ఏపీ ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పీఆర్, పీహెచ్, మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (క్షేత్ర స్థాయి చిరుద్యోగులు) నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్ బ్రాంచి నూతన కమిటీ సోమవారం ఎంపికైంది. స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడిగా కానుబోయిన సుధాకర్‌రావు, అధ్యక్ష, కార్యదర్శులుగా పీ చిన్నయ్య, షేక్ ఖాదర్‌బాషా ఎంపికయ్యారు. ఇందులో క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఉద్యోగి సభ్యుడై ఉంటారని అధ్యక్షుడు చిన్నయ్య తెలిపారు. స్థానికంగా శాఖాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారాలకు కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎంపికైన నాయకత్వం నిత్యం సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. సహాయక అధ్యక్షులు, కార్యదర్శులును కూడా ఎంపిక చేయడం జరిగిందని వెల్లడించారు.

లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ లిల్లీ బదిలీ

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరు నగరం లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ లిల్లీ పదోన్నతిపై కృష్ణా జిల్లా ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులో ఆమె స్థానంలో ఇన్‌చార్జ్‌గా జిల్లా ఇన్‌స్పెక్టర్ సామ్యేల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఇన్‌స్పెక్టర్‌గా, నెల్లూరు, కావలి పట్టణాలలో పీ లిల్లీ ఉత్తమ సేవలు అందించారు. బదిలీ సందర్భంగా సిబ్బంది ఆమెను అభినందించారు.

నేడు వస్త్ర వ్యాపారులకు జీఎస్‌టీ సదస్సు

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరు జిల్లా వస్త్ర వ్యాపారులకు మంగళవారం సాయంత్రం 5 గంటలకు జీఎస్‌టీ సదస్సు జరుగుతుందని ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు నెల్లూరు ఆచారి వీధిలోని ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో ఉంటుందన్నారు. ఈ సదస్సులో జీఎస్‌టీఎన్ రాష్ట్ర జాయింట్ కమిషనరు ఎస్.ఈ.కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొంటారని, జిల్లాలోని వస్త్ర వ్యాపారులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 11 విన్నపాలు

నెల్లూరు (కలెక్టరేట్) : సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 11 మంది ఫోన్ చేసి విన్నపాలు వినిపించారు. భూ సమస్యలు పరిష్కరించాలని, బుచ్చి, జొన్నవాడ తదితర పంచాయితీలకు ప్రత్యేకంగా వీఆర్‌వోలను నియమించాలని కోరారు. స్థలాలు ఇప్పించాలన్నారు. వినతులను విన్న కలెక్టర్ ముత్యాలరాజు సంబంధిత అధికారుల చేత వారికి వివరణ ఇప్పించారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,802
సవర (8 గ్రాములు)	-	22,416
వెండి కిలో ధర	-	42,200
వెండి గ్రాము ధర	-	42.20

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	90
లేయర్	82
స్కిన్ చికెన్	147
స్కిన్‌లెస్ చికెన్	173
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	100
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	164
స్కిన్‌లెస్	192
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.2,500 నుంచి రూ. 3,200 వరకు

పండ్లు: రూ.1,500 నుంచి రూ.2,000 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు


సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	10.50 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	8273 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	550 క్యూసెక్కులు
ఆవిరి :	41 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.


కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం

3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



ధ్యాన్‌చంద్‌కు కళా శుభాకాంక్షలు





సూక్ష్మ హాకీ బ్యాట్, బంతి, శిల్పి కే పార్వతి

హాకీ క్రీడాకారులకు స్ఫూర్తి ప్రదాత ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా రాపూరు మండలం వేపినాపి జడ్పీ హైస్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్న కే పార్వతి సూక్ష్మకళారూపంలో శుభాకాంక్షలు తెలిపారు. 1905 ఆగస్టు 29వ తేదీన ధ్యాన్‌చంద్ జన్మించారని ఆయన హాకీ మంత్రికుడన్నారు. భారత హాకీ క్రీడకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు కోసం ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన జయంతి సందర్భంగా మూడు గంటలు శ్రమించి అగ్గిపుల్లలు, ఫెవికాల్ ఉపయోగించి హాకీ బ్యాట్, బంతిని సూక్ష్మ రూపంలో మలిచానన్నారు. ధ్యాన్‌చంద్ ఉత్తరప్రదేశ్ ప్రయాగలో జన్మించారని, 1956లో భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. ఆయన జయంతి అయిన ఆగష్టు 29వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ హాకీ క్రీడాదినంగా ప్రకటించిదని ఆమె వివరించారు.

- నెల్లూరు (సాంస్కృతికం)

రావి ఆకుపై తెలుగు తల్లి




రావి ఆకుపై తెలుగు తల్లి, చిత్రకారుడు కేవీ శేషగిరిరావు

తెలుగుభాష దినోత్సవం సందర్భంగా అందరూ తెలుగులో మాట్లాడాలి - తెలుగు చదవాలి - రాయాలి - తెలుగు భాష అమ్మ భాష అని గుర్తుంచుకోవాలని కోరుతూ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న కేవీ శేషగిరిరావు తెలుగు తల్లి చిత్రాన్ని రావి ఆకుపై వేశారు. ఈ చిత్రానికి ఆయన వాటర్ కలర్స్ వేశానన్నారు. ప్రతీ ఒక్కరు మాతృభాషను గౌరవించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

- నెల్లూరు (సాంస్కృతికం)

కానుగ కాయపై తెలుగు అక్షరమాల





కానుగ కాయపై తెలుగు అక్షరాలు, చిత్రకారుడు సోమా పద్మారత్నం

మాతృభాషా దినోత్సవం సందర్భంగా కానుగకాయపై తెలుగు అక్షరమాలను చిత్రించారు ముత్తుకూరు మండలం సుబ్బారెడ్డిపాళెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సోమా పద్మారత్నం. రెండు సెంటీమీటర్ల వెడల్పు ఉన్న కానుగ కాయపై అచ్చులు, హల్లులు, ఉభయాక్షరాలతో కూడిన 56 తెలుగు అక్షరాలను లిఖించి మాతృభాషను కాపాడుకోవడం మనందరి బాధ్యతని తెలియజేశారు.

- ముత్తుకూరు

'నవోదయ' అథ్లెటిక్స్ విజేత కాసరగోడ్

- జాతీయ స్థాయిలో రాణించాలని జేసీ పిలుపు
- ముగిసిన రీజినల్ క్రీడా పోటీలు



నవోదయ రీజనల్‌లో ప్రథమస్థానంలో నిలిచిన కాసరగోడ్ క్రీడాకారులతో జేసీ సుబ్బారెడ్డి

మర్రిపాడు: కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న 28వ రీజనల్ అథ్లెటిక్ పోటీలు సోమవారం ముగిశాయి. తొలి రెండు రోజులు బళ్లారి నవోదయ క్రీడాకారులు ముందంజలో వున్నా, చివరిరోజు కాసరగోడ్ నవోదయ క్రీడాకారులు అత్యధిక పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని ఆదిలాబాద్, బళ్లారి, కాసరగోడ్, కొట్టాయం, మైసూర్, పుదుచ్చేరి, షిమోగా, పశ్చిమగోదావరి ప్రాంతాలకు చెందిన 73 నవోదయ విద్యాలయాల నుంచి 471 మంది క్రీడాకారులు పరుగు, హైజంప్, లాంగ్‌జంప్, ట్రిపుల్‌జంప్, జావలిన్‌త్రో, షాట్‌పుట్, హ్యామర్‌త్రో, నడక, క్రాస్‌కంట్రీ, హర్డిల్స్, పోల్‌వాల్ట్‌లతో పాటుగా 96 రకాల పోటీల్లో పాల్గొన్నారు. అన్ని విద్యాలయాల నుంచి 83 మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. కాసరగోడ్ విద్యార్థులు 184 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, 167 పాయింట్లు సాధించిన కొట్టాయం రెండవ స్థానంలో, 157 పాయింట్లతో బళ్లారి క్రీడాకారులు తృతీయ స్థానంలో నిలిచారు. ఆదిలాబాద్-150(నాల్గవ), పుదుచ్చేరి-130(ఐదవ), షిమోగా-125 (ఆరవ), పశ్చిమగోదావరి-42(ఏడవ), మైసూర్-34 ఎనిమిదవ స్థానాల్లో నిలిచారు.

జాతీయ స్థాయిలోనూ రాణించాలి

నవోదయ అథ్లెటిక్ పోటీల ముగింపు సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారెడ్డి క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్ స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు జాతీయ స్థాయిలోనూ రాణించాలని కోరారు.

పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, విజయం సాధించలేనపుడు కుంగిపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ రాజన్, కడప నవోదయ ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చివరిరోజు పరుగు పందెంలో బాలికలు

తేనెలొలుకు తెలుగు.. ఉద్యమిస్తేనే వెలుగు

● నేడు మాతృభాషాదినోత్సవం

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి) :

మహాభారతం ఆంధ్రీకరణకు పురిటిగడ్డ, శ్రీనాథుడి కావ్యాలకు జీవం, తెలుగువారితో ఓనమాలు దిద్దించిన పెద్దబాలశిక్షకు నెలవు, తెలుగు వ్యాకరణప్రదాత. తెలుగు నుడికారానికి ప్రసిద్ధిగాంచిన సింహపురి సీమ తొలినాళ్ల నుంచి తెలుగుభాషకు పట్టంగట్టింది. అంతటి ఘన కీర్తిని నిన్నటి వరకు దువ్వూరు రామిరెడ్డి, మరుపూరు కోదండరామిరెడ్డి, వేదం వెంకటరాయశాస్త్రి, గుంటూరు శేషేంద్రశర్మ, పఠాభి తదితర ఉద్దండ పండితులు నలుదిశలా విస్తరించారు. ఇటీవల తెలుగుభాషకు జిల్లాలో పురిటినొప్పులు పడడం విచారకరమని భాషా సంఘాలు, సాహిత్యవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రపంచంలో 250 భాషలు కనుమరుగవుతున్న నేపథ్యంలో తెలుగుభాష అందులో లేకపోవడం ఆనందించదగ్గ విషయమే అయినప్పటికీ, ఆ పరిస్థితి ఎందో దూరంలో లేదని వారంటున్నారు. ప్రభుత్వపరంగా, విద్యా పరంగా, సాహితీ పరంగా ప్రోత్సహం లేకపోవడం, తెలుగు భాషపై మమకారాన్ని చూపకపోవడంతో అచ్చమైన తెలుగు ప్రజలకు మాతృభాష దూరమై మామ్, డాడ్ సంస్కృతి గ్రామ స్థాయివరకూ వేళ్లూనుకుంటోంది. ప్రపంచీకరణ నేపథ్యం నుంచి ఆధునికీకరణ అందుకున్న సీమల్లో నెల్లూరు ఒకటి కావడం, నగరీకరణ వేగవంతం కావడం, పల్లెసీమలు స్మార్ట్ సిటీలుగా మార్చే ప్రయత్నంలో మాతృ భాషకు విద్యార్థులు దూరమవుతున్నారు. ఇందుకు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్య కూడా పల్లెలపై ప్రభావాన్ని చూపుతోంది. దీంతో తెలుగు పాఠశాలలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. పల్లెసీమలను కాపాడుకుంటేనే తెలుగుభాష బతుకుతుంది. బంధాలు, విలువలు, మానవీయ కోణాలు ఉన్నప్పుడే తెలుగు భాషను ప్రేమిస్తారన్నది అక్షర సత్యం. నెల్లూరు జిల్లాలో తొలినాళ్ల నుంచి తెలుగు భాషాభివృద్ధికి విశేషమైన కృషి చేస్తూ 1885లోనే పండిత భాషకాదు ప్రజల భాష కావాలని వాడుక భాషను విశేషంగా వెలుగులోకి తెచ్చిన వేదం వెంకటరాయశాస్త్రి ఈ దిశలో ఆద్యుడిగా చెప్పవచ్చు. తమిళ భాష ఎప్పటికప్పుడు మార్పు చేసుకుంటూ ఆంగ్ల పదాలకు కూడా తమిళ పదాలను ప్రత్యామ్నాయంగా ప్రవేశపెడుతూ భాషను కాపాడుకుంటున్నారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో అధికారులు, ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించక పోవడంతో జిల్లాలో మాతృభాష మందగిస్తోందనే విమర్శలున్నాయి. గతంలో జిల్లాలో భాషా ఉద్యమ సమితులు విశేషమైన కృషి చేసినప్పటికీ ఆ తర్వాత జిల్లా అధికారులు వాటిని రద్దు చేశారు. కలెక్టర్‌గా రవిచంద్ర ఉన్న సమయంలో రాష్ట్రంలోనే తెలుగు భాష అమలులో ప్రథమ స్థానాన్ని జిల్లా దక్కించుకుంది. అప్పట్లోనే ప్రకటనలు వ్యాపార సంస్థల బోర్డులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తరప్రత్యుత్తరాలు అన్నీ తెలుగులోనే ఉంటూ వాహనాలపై కూడా తెలుగు అక్షరాలనే రాసుకుంటే ప్రోత్సహిస్తామని ప్రశంసా పత్రాలు ఇస్తామని ప్రకటించిన ఘనత ఆ కలెక్టర్‌కే దక్కింది. ఉద్యోగులకు కూడా తెలుగు వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి అమలుకు కృషి చేయడంతో అప్పట్లో తెలుగుభాష దేదీప్యమానంగా వెలిగింది. ప్రస్తుతం విద్యా విధానంలో మార్పులు, ఆంగ్ల విద్య ప్రవేశంతో గ్రామ సీమల్లో కూడా మాతృ భాష కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయి. సినిమాలు, నాటకాలు, సాహిత్యాలలో కూడా తెలుగుభాష, అందులోనూ నెల్లూరు నుడికారానికి ఆచార్య ఆత్రేయ, ఎంఎస్‌రెడ్డి, ముద్రణారంగంలో వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రి తదితర ప్రముఖులు నాటి నుంచి నేటికీ కూడా ప్రేరణగా నిలిచారు. కానీ జిల్లాలో కారణమేదైనా తెలుగుభాష అభివృద్ధి కుంటుతూ నడుస్తుందని భాషాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వేదవెంకట్రాయశాస్త్రి



ఎం.ఎస్.రెడ్డి



ఆచార్య ఆత్రేయ



వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రి

పల్లెలతోనే భాష

పల్లెలు బతికి ఉన్నంతకాలం తెలుగు భాషకు ఢోకా లేదు. కానీ పల్లెసీమలే అంతరించి పోతున్నాయన్న ఆందోళన లేకపోలేదు. పల్లెల్లో చదువు బతికించుకున్నంత కాలం భాష ఎక్కడికీ పోదు. అయితే ప్రతి ఒక్కరికీ భాషపై అభిమానం, ప్రేమ ఉండాలి. ఈ భాష మనది అనే మమకారం జీర్ణించుకున్నప్పుడే మాతృ భాష మనగలుగుతుంది.

- మోపూరు వేణుగోపాలయ్య (సాహితీవేత్త)

ఉద్యమిస్తేనే భాష

వ్యాపారానికి వచ్చి వందల ఏళ్లు పాలించిన ఆంగ్లేయుల భాషను వదిలించుకోవాలంటే మరో ఉద్యమాన్ని చేపట్టకతప్పదు. అవసరానికి ఒకటో, రెండో ఆంగ్ల పదాలు చొచ్చుచుకువచ్చి నేడు తెలుగు భాషను అణగదొక్కింది. మాతృ భాషను కాపాడుకోవడానికి మనం కృషి చేయాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

- బాలకృష్ణమూర్తి (విశ్రాంత ప్రిన్సిపాల్)

గణేష్ లడ్డూ రూ.2 లక్షలు



గణేష్ లడ్డూను దక్కించుకున్న పోలంరెడ్డి పెంచలరెడ్డి

డక్కిలి: గణేష్ లడ్డూ వేలంలో రూ.2 లక్షలు పలికింది. డక్కిలి మండలం మాటుమడుగు గ్రామంలో ప్రతి ఏటా గణేష్ ఉత్సవాలు గ్రామస్థులు వైభవంగా నిర్వహిస్తారు. ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి స్వగ్రామమైన ఈ గ్రామంలో ఈ దఫా ఉత్సవాల్లో గణేష్ లడ్డూ వేలం పాట అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొంది. గణేష్ లడ్డూకు సోమవారం వేలం పాట నిర్వహించగా స్వామి వారి లడ్డూను పొందేందుకు పలువురు పోటీ పడ్డారు. చివరకు పోలంరెడ్డి పెంచలరెడ్డి రూ.2 లక్షలకు సొంతం చేసుకొన్నారు. ఎన్నడూ లేని విధంగా అంత ధర పలకడంపై మండలంలో చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి: ఎమ్మెల్యే



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

కలువాయి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని సక్రమంగా ప్రజలకు అందేలా అధికారులు పనిచేయాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎస్.సంపూర్ణమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు పింఛన్, పక్కాగృహాలు అందాలన్నారు. అనంతరం దాచూరు గ్రామానికి చెందిన యనమల సంపతమ్మకు రూ.66వేలు, పెరంకొండకు చెందిన చావా సరోజనమ్మకు రూ.40వేలు సీఎం సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మాకిరెడ్డి కృష్ణారెడ్డి, తహసీల్దారు రవీంద్రనాథ్, ఎంపీడీవో మాణిక్యం పాల్గొన్నారు. గతంలో కలువాయిలో తహసీల్దారుగా పనిచేసిన వ్యక్తి పాత తేదీలతో బోగస్ పట్టాలు ఇస్తున్నారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు మండల టీడీపీ అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు ఫిర్యాదు చేశారు. మండలంలో కొందరు అక్రమార్కులు ఈ విధంగా పట్టాలు పొందారని, ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తే చలా విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. కలువాయి, కుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి మార్చాలని కలువాయి పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చల్లా విశ్వనాథరెడ్డి ఎమ్మెల్యేకు విన్నతిపత్రం అందజేశారు. కలువాయి గ్రామంలోని కొంత భాగంతో పాటు కలువాయికి దగ్గరిలోని తోపుగుంట, బాలాజీరావుపేట గ్రామాలను కుల్లూరు పీహెచ్‌సీలలో చేర్చారని, వాటిని కలువాయి పీహెచ్‌సీ పరిధిలోకి తీసుకు రావాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమానికే పట్టం

● ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



రాపూరు: టపాసులు కాల్చుతున్ననాయకులు

కలువాయి: సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలుకు నంద్యాల ప్రజలు పట్టం కట్టారని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం కలువాయిలో జరిగిన విజయోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మోటారు సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిని ఆకాంక్షించి నంద్యాల ప్రజలు టీడీపీని గెలిపించారన్నారు. ఈ ఎన్నిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మధ్య జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు నంద్యాలలో 14 రోజులు ఉండి ఇంటింటికి తిరిగినా ప్రజలు ఆయనను తిరస్కరించారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, షేక్ కరిముల్లా, పాలా పిచ్చిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు నూటేటి నరసింహులు, కండే శ్రీనివాసులు, చల్లా విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి(టౌన్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ప్రజల మద్దతు టీడీపీకే ఉందని రుజువు అయిందని మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయంతో పట్టణంలోని పోలేరమ్మ ఆలయం వద్ద టెంకాయలు కొట్టారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల వలన టీడీపీ విజయం సాధించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పీఠం ఎక్కుతారని, జగన్ కలలు కలగా మిగిలిపోతాయని స్పష్టం చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజా కుటుంబీకులు సర్వజ్ఞ కుమార యాచేంద్ర, ఏఎంసీ చైర్మన్ పులి



వెంకటగిరి(టౌన్): దొంతు శారద ఆధ్వర్యంలో..

కొల్లు రాజేశ్వరరావు, బీరం రాజేశ్వరరావు, చెలికం శంకరరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కేవీకే ప్రసాద్, గొల్లగుంట ముని, దొంతు బాల, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాపూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మండల తెలుగు తమ్ముళ్లు సోమవారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక కచేరి ఎదుట బాణసంచాకాల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు బత్తిన శ్రీహరిరెడ్డి, ఆరీఫ్, ముక్కియార్, రాజా, విజయభాస్కర్ పాల్గొన్నారు.

డక్కిలి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడంతో డక్కిలిలో టీడీపీ నాయకులు బాణసంచా కాల్చి జనానికి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.



డక్కిలి: సంబరాలు జరుపుకొంటున్ననాయకులు



కలువాయి: ర్యాలీలో ఎమ్మెల్యే కురుగొండ్ల

కమ్మపల్లి రోడ్డు సెంటరులో టపాసులు పేల్చారు. అంతకు ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, ఆసుపత్రి సలహా కమిటీ చైర్మన్ చెలికం భాస్కరరెడ్డి, ఆర్సీ నాయుడు, మేరిగ రామయ్య, వేముల నాగయ్య, కొమ్మి కోటి, సర్రావుల వెంకటేశ్వర్లు, మునెయ్య, రత్నాకరరెడ్డి, పాయసం ఈశ్వరయ్య, మచ్చల వేణు పాల్గొన్నారు.

బాలాయపల్లి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో మండల నాయకులు బాలాయపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్‌నాయుడు, కూను శ్రీహరి, సీవీఎన్ పాల్గొన్నారు.

సైదాపురం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడంతో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటమడుగు కృష్ణంరాజు, సురేంద్ర, సుబ్రహ్మణ్యంరాజు, వీ హరనాథ్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంనాయుడు, బెల్లంకొండ మస్తాన్‌నాయుడు, నల్లమారు వెంకటేశ్వర్లురెడ్డి, దశయ్యనాయుడు, కేవీ రాఘవరెడ్డి, రమణయ్యనాయుడు పాల్గొన్నారు.



బాలాయపల్లి: స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

హిందూ సమాజాన్ని అభివృద్ధి చేయండి



మాట్లాడుతున్న కమలానంద భారతి స్వామి

వెంకటగిరి(టౌన్): హిందూ సమాజాన్ని అభివృద్ధి చేయాలని పీఠాధిపతి కమలానంద భారతి స్వామి అన్నారు. సోమవారం మండలంలోని పంజాం, మొగళ్లగుంట, పెట్లూరు, లింగంనాయుడుపల్లి, కమ్మపల్లి, గొల్లగుంట గ్రామంలో గ్రామ దేవాలయాల సందర్శన యాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాలు దీప, ధూప నైవేద్యాలతో సుభిక్షంగా ఉంటే గ్రామాలు సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి గ్రామంలో రామాలయం, శివాలయాలనికి వెళ్లి పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో తోట రామచంద్రయ్య, వెంకటాచలం, ధనంజయ, శేషాద్రి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత వీధుల్లో సిమెంటు రోడ్లు వేస్తాం



సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

రాపూరు: మేజర్ పంచాయతీ పరిధిలోని అన్ని అంతర్గత వీధులను సిమెంటు రోడ్లు వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు టీడీపీ నాయకులు తుమ్మలపల్లి మధుసూదనరావు తెలిపారు. వినాయకనగర్‌లో రూ.7.5 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేశారు.

నవరత్నాల సభ ఏర్పాట్ల పరిశీలన

వెంకటగిరి(టౌన్): ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న వైసీపీ నవరత్నాల సభ ఏర్పాట్లను జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సోమవారం పద్మశాలి కల్యాణ మండపంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ గుమ్మళ్లపు డిల్లీబాబు, నక్కా వెంకటేశ్వర్లు, గిరిరెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

రాపూరు: వినాయకచవతి సంబరాల్లో భాగంగా స్థానిక శివాలయం, వినాయకనగర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక గణేష్ మండపాల వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ నాయకులతో పాటు గ్రామ సర్పంచు తుమ్మలపల్లి శ్రీదేవి, భక్తులు పాల్గొన్నారు. గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ లక్ష్యం

సైదాపురం: ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుంటమడుగు కృష్ణంరాజు అన్నారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో టీడీపీ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను గర్తించి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సురేంద్ర, సుబ్రహ్మణ్యంరాజు, పెంచలకోన ట్రస్టు బోర్డు కమిటీ సభ్యుడు హరనాథ్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంనాయుడు, బెల్లంకొండ మస్తాన్‌నాయుడు, నల్లమారు వెంకటేశ్వర్లురెడ్డి, దశయ్యనాయుడు, కేవీ రాఘవరెడ్డి, రమణయ్య నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణంరాజు

సినీ నటుడు సుమన్ జన్మదిన వేడుకలు

సైదాపురం: కలిచేడు గ్రామంలో సుమన్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సినీనటుడు సుమన్ 59వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ అభిమానులు బాబు, సురేష్, వర్మ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సినీనటుడు సుమన్ అభిమానులు

రైతులకు పాల క్యాన్ల పంపిణీ

కలువాయి: హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో సోమవారం చింతలాత్మకూరు, వెరుబొట్లపల్లిలో పాడి రైతులకు ఉచితంగా స్టీలు క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ ఏరియా మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమ నిధి ద్వారా రైతులకు రూ.2లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. కలువాయి ప్లాంటు మేనేజర్ కె.బాలకృష్ణ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై దాణా, బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు కె.నాగమణి, బి.శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

ఏఎంసీ ప్రాంగణంలో మొక్కలు నాటిన చైర్మన్

రాపూరు: స్థానిక ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం చైర్మన్ కండే రమణయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, మైనార్టీ నాయకుడు ఆరీఫ్ పాల్గొన్నారు.

నూకనపల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

కలువాయి: నూకనపల్లి, ఇప్పపల్లిలో శివసాయి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభించారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించి కంపచెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నరేంద్రకుమార్, మల్లికార్జున, ప్రిన్సిపాల్ వెంకోజీరావు, ఏవో పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని:	లై
జ్యోతిమహల్:	నేనే రాజు నేనే మంత్రి
భ్రమరాంబ :	జయ జానకి నాయక

రాపూరు

శ్రీనివాసమహల్:	లై
వెంకటేశ్వరమహల్:	జయ జానకి నాయక

బ్యాంకు ఖాతాలో నగదు ఇవ్వడం లేదు

చిల్లకూరు: కోట మండలం విద్యానగర్ స్టేట్‌బ్యాంకులో ఉన్న తన ఖాతాలో నుంచి నగదు డ్రా చేయనివ్వకపోవడంతో అవస్థ పడుతున్నానని మండలలోని ఈదలవారిపాళెం గ్రామానికి చెందిన గడ్డం సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తనకున్న కొద్దిపాటి భూమిని పోర్టు ఏర్పాటుకు సేకరించారన్నారు. అందుకు నా ఖాతాలో రెండు విడతలుగా రూ.1,44,900 చెక్కు ద్వారా జమ చేశారన్నారు. అయితే గత నెల 4వ తేదీన రూ.45 వేలు డ్రా చేసుకున్నా నన్నారు. మూడు రోజులుగా మిగిలిన నగదు డ్రా చేసేందుకు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా నగదును డ్రా చేయనివ్వడం లేదన్నారు. నాకు కారణాలు తెలిపి నగదు ఎందుకు డ్రా చేయనివ్వడం లేదో తెలపాలని బాధితులు వాపోయాడు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

నంద్యాల ఎన్నిక వైసీపీకి గుణపాఠం

● సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గూడూరు: నంద్యాల ఉప ఎన్నిక వైసీపీకి గుణపాఠమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణంరాజు, వెంకటనారాయణ, సుబ్బారెడ్డి, మమతలకు చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.95 లక్షలు చెక్కులకు ఆయన అందజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి, అభివృద్ధికి మధ్య జరిగిన ఉప ఎన్నికలలో నంద్యాల ప్రజలు అవినీతి, అబద్దపు ప్రచారాలు సాగించిన వైసీపీకి తగిన గుణపాఠం చెప్పి అత్యధిక మెజార్టీతో టీడీపీని గెలిపించారన్నారు. 2019లో జరిగే ఎన్నికలు ఇదే తరహాలో ఉంటాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలంటే ఒక్క సీఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ప్రజలు విశ్వసించారని ఈ ఎన్నికలు రుజువు చేశాయన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని, వ్యక్తిగత విమర్శలు చేసేవారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ గెలుపులో మన జిల్లాకు చెందిన మంత్రులు సోమిరెడ్డి చంద్రమెహన్‌రెడ్డి, నారాయణ, ఇన్‌చార్జి మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర, తాను భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఫలితాలను చూసైనా స్థానికంగా ఉన్న వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వస్తూ స్థానిక సమస్యలు తెలియని వ్యక్తి తమ కార్యకర్తలను చులకనగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే బలమని గుర్తించి జాగ్రత్తగా మాట్లాడాలని వైసీపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, చిల్లకూరు ఎంపీపీ రమాదేవి, గూడూరు వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, సోమిశెట్టి చెంచురామయ్య, గోను శివకుమార్, నిమ్మకాయల నరసింహులు, పల్లంపర్తి మధురెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య పాల్గొన్నారు.

31 నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు



మాట్లాడుతున్న నాయకులు

గూడూరు(రూరల్): సెప్టెంబరు రెండో తేదీన జనసేన అధినేత, సినీహీరో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పవన్ కళ్యాణ్ పట్టణ యువత అధ్యక్షుడు నయీం అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31, సెప్టెంబరు 1, 2 తేదీలలో రెడ్ సంస్థ, మెగా ఫ్యామిలీ అభిమానుల సంఘం కలిసి పలు కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. 31వ తేదీన ఆదిశంకర కళాశాల సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమం, 1న పట్టణంలో మెగా రక్తదాన శిబిరం, రెండో తేదీన దివ్యాంగులకు వీల్‌ఛైర్స్, దుస్తులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తూపిలి తీరానికి పోటెత్తిన భక్తులు

● ఆనందోత్సాహాల నడుమ గణేష్ విగ్రహాల నిమజ్జనం



వాకాడు: నిమజ్జనానికి తరలిస్తున్న గణనాథుడు

వాకాడు: తూపిలి తీరం సోమవారం భక్తులతో పోటెత్తింది. వినాయక చవితి సందర్భంగా గూడూరు, నాయుడుపేట రెవెన్యూ డివిజన్ల పరిధిలోని వివిధ మండలాల్లో గ్రామాల్లో వీధివీధిన ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను నిమజ్జనానికి సోమవారం తరలించారు. మేళతాలాలు, డప్పు వాయిద్యాలు, భక్తుల నృతాల నడుమ రంగులు చల్లుకుంటూ తూపిలిపాళెం సముద్ర తీరానికి తరలించిన గణనాథులను భక్తులు సముద్ర ఆనందోత్సాహాల నడుమ నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా తరలివచ్చిన భక్త జనంతో కడలి పరిసర ప్రాంతాలలో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు చేసిన గణనాథుడి నినాదాలతో తీరం హోరెత్తింది. పురుషుల కంటే మహిళా భక్తుల సందడి ఎక్కువగా కనిపించింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విగ్రహాలు తరలి వస్తుండటంతో ఆదివారం రాత్రి 11 గంటల వరకూ పోలీసులు దగ్గరుండి నిర్వాహకులతో విగ్రహాలను నిమజ్జనం చేయించారు. సోమవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. భక్తులు తండోపతండాలుగా తరలి వస్తుండటంతో పోలీసు బందోబస్తు ఇంకా కొనసాగుతితోంది.



వాకాడు: తీరంలో భక్తులు

ఉత్సాహంగా ఉట్టి కార్యక్రమం

గూడూరు(టౌన్): స్థానిక కోనేటి మిట్టలోని కోదండరామాంజనేయ స్వామి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరస్వామి విగ్రహం వద్ద సోమవారం స్థానిక యువత ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సమీపంలో వినాయక స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా యువత కేరింతల నడుమ ఉట్టి కార్యక్రమాన్ని టీడీపీ నాయకుడు పిళ్లేల శ్రీనివాసులు ప్రారంభించారు.

వైభవంగా గణనాథుని ఉత్సవాలు

కోట: వినాయక చవితిని పురస్కరించుకుని నాల్గో రోజు గ్రామాల్లో గ్రామోత్సవాలు నిర్వహించారు. మేళతాళాలు, తెనాలి బ్యాండ్‌లతో యువత కేరింతలు, చిందులు వేస్తూ గణనాథుల గ్రామోత్సవాలు నిర్వహించారు. క్రాస్‌రోడ్డు, కోట, విద్యానగర్, శ్యామసుందరపురం, వీరరెడ్డిసత్రం, తదితర ప్రాంతాలలో గణనాథుడి గ్రామోత్సవాలు నిర్వహించారు.



వాకాడు: విగ్రహాన్ని మోసుకెళుతున్న యువకులు



గూడూరు(టౌన్): ఉట్టికొడుతున్న యువత



వాకాడు: నిమజ్జనం చేస్తున్న యువకులు



కోట: క్రాస్‌రోడ్డులో ఊరేగుతున్న గణనాథుడు

ప్రభుత్వ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

గూడూరు: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి ఆర్‌ఐవో పట్టించుకోవడంలేదన్నారు. స్థానికంగా ఓ కళాశాలకు అనుమతి లేదన్నారు. అయినా వారు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకున్న సమయంలో విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారుతుందన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఏ కళాశాలకు ల్యాబ్ సౌకర్యం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నా ఆర్‌ఐవో పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం సెలవుదినాలలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ఈ సమస్యలపై ఏబీవీపీ పోరాటం సాగిస్తుందన్నారు. అనంతరం ఆర్డీవో అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిన్నా, ఖలీల్, గురు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మంద కృష్ణయ్య మాట్లాడుతూ డివిజన్‌లోని పలు గ్రామాలలో నీటి సమస్యలు ఉన్నాయని, వాటిపై అధికారులు స్పందించాలన్నారు. ప్రధానంగా చిల్లకూరు మండలంలోని చేడిమాల, కలువకొండ గ్రామాలలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా దళితవాడల్లో నీటి సమస్య అధికంగా ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా ఈ గ్రామాలలో పేదలకు అందజేసిన భూములను ప్రభుత్వం కర్మాగారాల ఏర్పాటుకు తీసుకున్నా ఇప్పటి వరకు బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగేంద్ర, వెంకటసుబ్బయ్య, పెంచలయ్య, గోవిందు శ్రీనివాసులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

11 నుంచి సమ్మెటివ్-1 పరీక్షలు

కోట: మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సెప్టెంబర్ 11 నుంచి జరిగే సమ్మెటివ్ - 1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో ఎం వెంకటసునీల్ కోరారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలతో ఆయన సమీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్న పత్రాలను మూల్యాంకనానికి మండల కేంద్రానికి పంపాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో సునీల్

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	వివేకం
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	విఐపి 2
సంగం:	అర్జున్‌రెడ్డి

కోట

ఆర్‌ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

బీసీలను విస్మరిస్తే పతనం తప్పదు

కోట: రాజకీయ పార్టీల గెలుపు ఓటములను శాసించేది బీసీలు మాత్రమేనని, వారిని విస్మరిస్తే పథనం తప్పదని మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు కందల బాలకృష్ణయాదవ్, వాకాడు టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు వల్లీప్రసాద్ హెచ్చరించారు. కోట క్రాస్‌రోడ్డులో సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో బీసీల సత్తా ఎంటో చూపించారన్నారు. వైసీపీ బీసీలను విస్మరించిందన్నారు. బీసీలను ఆధరిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ టీడీపీనేనని, దీనిని దృష్టిలో ఉంచుకుని నంద్యాలలో బీసీల ఓట్లన్నీ టీడీపీ అభ్యర్థికి వేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

పాఠశాలల భవనాలు శిథిలం!



● భయాందోళనలో విద్యార్థులు

మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఏ భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన సాగిస్తామని, మెరుగైన వసతులు కల్పిస్తామన్న అధికారులు, ప్రజా ప్రతినిధుల హామీలు ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో దశాబ్దాల క్రితం నిర్మించిన పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. వర్షం వస్తే ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు పడే అవస్థలు వర్ణనాతీతం. - కోట

కోట మండలం అధిక శాతం సముద్రతీర ప్రాంతంలో విస్తరించి ఉంది. ఈ ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో పాఠశాలల భవనాలు మూడు నుంచి నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. కొన్ని భవనాలు పగుళ్లిచ్చి పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్నాయి. అందులో ప్రధానంగా జరుగుమల్లి ప్రథమిక పాఠశాల, కోట పట్టణంలోని ఆకుతోటదిబ్బ ప్రాథమిక పాఠశాల, ఉత్తమనెల్లూరు పంచాయతీ మిట్టపాళెంచెరువు ప్రాథమిక పాఠశాలల భవనాలు అత్యంత దారుణంగా ఉన్నాయి. జరుగుమల్లి పాఠశాలల్లో 35 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తుండగా ఆ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కు మంటున్నారు. ఆకుతోటదిబ్బ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండగా పాఠశాల భవనం అక్కడక్కడ పగుళ్లిచ్చి పూర్తి శిథిలావస్థలో ఉంది. అలాగే సముద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఉత్తమనెల్లూరు పంచాయతీ పరిధిలోని మిట్టపాళెం ప్రాథమిక పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాల భవనం మూడు దశాబ్దాల క్రితం నిర్మించినది కావడంతో పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల గోడలు, శ్లాబ్ పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్నాయి. గతంలో విద్యాబోధన జరిగే సమయంలో శ్లాబ్ పెచ్చులూడి విద్యార్థులపై పడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నా యి. భవనం గోడలు పగుళ్లిచ్చి తేళ్లు, విషపురుగులతో పాటు పాములు కూడా తరగతి గదుల్లోకి వస్తుండటంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. వర్షం వస్తే పాఠశాల తరగతి గదుల్లోకి నీరు చేరుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థపడుతున్నారు. అంతేకాకుండా ఈ పాఠశాల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం పూర్తిగా ఆగిపోయింది. ఇక్కడ ఉన్న చేతిపంపు మరమ్మతులకు గురికావడంతో తాగునీటికి పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



పగుళిచ్చిన గోడలు



కూలిపోయే స్థితిలో మిట్టపాళెంచెరువు ప్రాథమిక పాఠశాల

భవనం శిథిలావస్థకు చేరింది



వింట్ట పాళెం చెరువు ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరింది. తరగతి గదులన్నీ కూలిపోయే స్థితిలో ఉన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో ఉన్నాం. శ్లాబ్ పెచ్చులూడి విద్యార్థులపై పడిన సంఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

- ఎస్. సుజాత, హెచ్‌ఎం

ప్రతిపాదనలు పంపాం



శిథిలావస్థకు చేరిన పాఠశాలల దుస్థితిపై ఉన్నతాధికారులకు నివేదికతో పాటు ప్రతిపాదనలు పంపాం. పలు పాఠశాలల మరమ్మతులకు శ్రీకారం చుడుతున్నాం. మిట్టపాళెం చెరువు పాఠశాలకు త్వరలోనే పనులు చేపడుతాం. ఈ పాఠశాలతో పాటు పలు పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నది వాస్తవమే.

- వెంకటసునీల్, ఎంఈవో

ఒకరిపై కేసు నమోదు

కోట: మండలంలోని ఉచ్చూరువారిపాళెం వద్ద ఇటీవల రెండు మోటారుబైక్‌లు ఢీకొని ఇకరు గాయపడటంతో ప్రమాదానికి కారణమైన కస్తూరయ్యపై సోమవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టుబుల్ రాధమ్మ తెలిపారు. ఆమె కథనం మేరకు.. ఇటీవల ఉచ్చూరువారిపాళెంకు చెందిన వీరాస్వామి తన మోటారుబైక్‌లో వంజివాకకు వెళుతుండగా వాకాడుకు చెందిన కస్తూరయ్య మోటారుబైక్‌లో ఉచ్చూరువారిపాళెం వస్తూ పోలేరమ్మ గుడి వద్ద ఢీకొన్నాయి. ఈ సంఘటనలో వీరాస్వామి తీవ్రంగా గాయపడటంతో కస్తూరయ్యపై కేసు నమోదు చేసినట్లు రాధమ్మ తెలిపారు.

యువకుడికి గాయాలు

మండలంలోని కొత్తపట్నం వద్ద సోమవారం మోటారుబైక్ అదుపుతప్పి పడిన సంఘటనలో నిరంజన్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీనివాససత్రంకు చెందిన అతనిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

భూ సమస్యలు పరిష్కరించండి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చిల్లకూరు: కలువకొండ గ్రామంలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బాధితులు సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద క్రిష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. చేడిమాల గ్రామంలో 9 మందికి పంపిణీ చేసిన భూములకు హద్దులు చూపాలన్నారు. అనంతరం తహసీల్దారు రమణయ్యకు వినతిపత్రం అందజేశారు.

ఏవోగా పదోన్నతి

కోట: మండల వ్యవసాయ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న జోతిర్మయికి వ్యవసాయాధికారిణిగా పదోన్నతి లభించిందని ఏవో నిర్మల సోమవారం తెలిపారు. పదోన్నతి పొందిన జోతిర్మయిని తడ వ్యవసాయాధికారిగా నియమించారని తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

చిల్లకూరు: చిల్లకూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సోమవారం ఏపీవో గిరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంటసంజీవని పనులు చేస్తున్నామన్నారు. అనంతరం కూలీల మస్టర్లు తనిఖీ చేశారు. ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం

కోట: మండల కాంప్లెక్స్ భవనాల సముదాయంలో వ్యవసాయశాఖ కార్యాలయ నిర్మాణానికి సోమవారం ఆ శాఖ అధికారులు కొలతలు తీశారు. ఈ నెల 30వ తేదీన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని వ్యవసాయాధికారిణి నిర్మల తెలిపారు. ప్రస్తుతం క్రాస్‌రోడ్డులోని ఓ అద్దె భవనంలో ఈ కార్యాలయం నడుస్తోంది.



భవన నిర్మాణానికి కొలతలు తీస్తున్న అధికారులు

నంద్యాలలో విజయంపై టీడీపీ నాయకుల సంబరాలు

కోట: నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో కోట క్రాస్‌రోడ్డులో సోమవారం ఆ పార్టీ నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మధుయాదవ్, దారా సురేష్, నెల్లూరు మోహన్‌రెడ్డి, మర్రి అనిల్, గూడూరు కిరణ్‌కుమార్, ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి, చెంగల్‌రాయులు, కోటారెడ్డి, సురేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చిట్టేడులో యాకసిరి చిన్నయ్య, చంద్రశుఖర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

వాకాడు: టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి నంద్యాల ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదనరెడ్డి అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు టీడీపీని ఆదరించారన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, అధికార ప్రతినిధి మారెంరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



క్రాస్‌రోడ్డులో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఎరుకులలను ఆదుకోవాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజలు

కోట: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎరుకుల సామాజిక వర్గాన్ని అన్ని విధాల ఆదుకోవాలని, లేకపోతే ఉద్యమాలే శరణ్యమని ఎరుకుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఇట్టా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లు అయినప్పటికీ ఎరుకుల ప్రజలు అభివృద్ధి చెందలేదన్నారు. కోటమ్మగుడి సమీపంలో 30 ఏళ్ల నుంచి ఆదివాసి తెగలకు చెందిన ఎరుకుల, యానాది సామాజిక వర్గాలకు చెందిన 200మంది గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారన్నారు. వీరికి ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు

మురికి కూపాలు

- దోమల ఉధృతికి ఆవాసాలు
- సర్వేతో సరిపెట్టిన అధికారులు



జేఆర్‌పేటలో ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు

ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఖాళీస్థలాలు మురికికూపాలుగా మారి, దోమల ఉధృతికి కారణమవుతున్నాయి. ఇళ్ల మధ్యఉన్న ఖాళీస్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ఉన్న ఖాళీస్థలాలకు యజమానులెవరో తెలియదు... ఆ స్థలాలకు పన్ను వసూలు చేయడం లేదు. దాంతో మున్సిపాలిటీకి రావాల్సిన వీఎల్‌టీ(వేకెన్ట్ ల్యాండ్‌ట్యాక్స్) రావడం లేదు. దీంతో మున్సిపాలిటీ ఆదాయం కోల్పోవడమేకాక పారిశుధ్యం అధ్వానంగా మారి ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు 2,500లకు పైగా ఖాళీస్థలాలు ఉన్నాయి. ఈ ఖాళీస్థలాలు మురికికూపాలుగా కళ్ళముందు కనిపిస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. భవనం నిర్మిస్తే ఆ స్థలానికి పన్ను వసూలు చేయడం మినహా ఖాళీస్థలాలపై దృష్టిసారించడం లేదు.. సెంటు స్థలం లక్ష రూపాయలు ఉంటే 0.2 శాతం అంటే రూ.200ల మేర 5 సెంట్ల ప్లాట్‌కు ఏడాదికి రూ.1000లు పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేర ఖాళీ స్థలాలపై మున్సిపాలిటీకి ఏడాదికి లక్షల రూపాయల ఆదాయం చేకూరడంతో పాటు ఖాళీస్థలాలన్నీ శుభ్రపడి పారిశుధ్యం మెరుగుపడుతుంది.

చట్టం ఇలా...

మున్సిపాలిటీలోని ఖాళీ స్థలాలను సంబంధిత యజమానులే శుభ్రపరచుకుని వాటి చుట్టూ రక్షణ చర్యలు చేపట్టి స్థానికులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి. అలా కాని పక్షంలో, మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి, జేఆర్‌పేట, ప్రియదర్శిని నగర్ తదితర ప్రాంతాల్లో అధునాతన భవనాల మధ్య ఖాళీ స్థలాలు ఉండడంతో అవి చెత్తకూపాలుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం నిల్వ ఉండడంతో కుళ్లిన చెత్త నుంచి మిథైల్ అనే విషవాయువు ఉత్పత్తవుతుంది. దీన్ని పీలిస్తే ప్రజలు అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది.

- మున్సిపాలిటీ పరిధిలో ఆరేడు ఏళ్లుగా నూతన కాలనీలు, లే అవుట్లు వెలిశాయి. లేఅవుట్లు వేయాలంటే స్థలాలను చదును చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం కల్పించాలి. అయితే అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రావెల్ రోడ్లు వేసి మొక్కుబడిగా డ్రైనేజీలు ఏర్పాటు చేసి, వేసిన లేఅవుట్లు ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. దీంతో భవన నిర్మాణ సమయంలో నివాసిత ప్రాంతాలకు పక్కన ఉన్న స్థలాలు చెరువుల్లా మారి దోమలకు నిలయంగా మారాయి. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఖాళీస్థలాలపై దృష్టిసారిస్తే పారిశుధ్యం మెరుగుపడడంతో పాటు మున్సిపాలిటీకి ఆధాయం చేకూరనుంది.



ఎల్‌ఆర్‌పల్లి సమీపంలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు

ఖాళీ స్థలాలను సర్వే చేయిస్తున్నాం



మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ స్థలాలను సర్వే చేశాం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సంబంధిత యజమానుల అడ్రస్ తీసుకుని వారికి నోటీసులు జారీ చేస్తాం. ఖాళీ స్థలాలకు పన్ను విధించి, ఆ మొత్తంతో ఖాళీస్థలాలను శుభ్రం చేయించి కంచె ఏర్పాటు చేయిస్తాం. ఖాళీస్థలాల యజమానులు స్థలాల్లో నీరు నిలువకుండా జాగ్రత్తలు పాటించాలి. లేదంటే చట్టప్రకారం ఆయా స్థలాలను స్వాధీనపరచుకుంటాం.

\- శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్

అభివృద్ధి పనులే గెలిపించాయి

- వాడవాడలా టీడీపీ నేతల సంబరాలు
- భూమా గెలుపు పై సర్వత్రా హర్షం



ఆత్మకూరు పట్టణంలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నేతలు



చేజర్లలో మిఠాయిలు పంచుతున్న నేతలు

ఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం సాధించిన నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఆత్మకూరు పట్టణంలోని బీఎస్‌ఆర్ సెంటర్‌లో బాణసంచా పేల్చి మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులే టీడీపీ అభ్యర్థికి విజయం చేకూర్చాయన్నారు. వైఎస్‌జగన్‌కు నంద్యాల ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, మండల మాజీ ప్రధాన కార్యదర్శి పల్లవోలు ప్రభాకర్, టీడీపీ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, గోగుల మహేంద్ర, బత్తల నాగేశ్వరరావు, షేక్ గౌస్‌బాషా, తోడేటి మని, సాగునీటిసంఘం ఉపాధ్యక్షుడు మాదాల మస్తాన్‌నాయుడు, పలువురు ముస్లీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని వాశిలి, చెర్లోయడవల్లి, మహిమలూరు తదితర గ్రామాల్లో నిర్వహించిన సంబరాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, ప్రధాన కార్యదర్శి కేతా విజయభాస్కర్ రెడ్డి, వీరరాఘవులు పేర్కొన్నారు.

చేజర్ల: చేజర్లలో సర్పంచు రాజలక్ష్మీనరసారెడ్డి, ఆదురుపల్లిలో మండల టీడీపీ అధ్యక్షుడు మోదెపల్లి నవకృష్ణ చౌదరి, ఓబులాయపల్లిలో నాయకుడు శివ, మడపల్లిలో కొండాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. రెండు వారాలకు పైగా నంద్యాలలో పర్యటించినా, జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వ్యతిరేకత తప్పలేదన్నారు. ఇకనైనా వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించటం మాని ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సంగం: సంగం బస్టాండు సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక చంద్రబాబునాయుడు నాయకత్వానికి, టీడీపీకి ప్రభంజనానికి ఎదురులేదన్నారు. నాయకులు రవీంద్రరెడ్డి, శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు సంగం బస్టాండుకు ర్యాలీగా తరలివచ్చారు. టీడీపీ టౌన్ ప్రధాన కార్యదర్శి కె శేషయ్య, వెంకటేశ్వర్లు యాదవ్, కాకు మధుసూదన్ యాదవ్, సమన్ గునుపూడి గిరి, మదన్, షేక్ బాబు, బాణా శ్రీనివాసులురెడ్డి, కుండా సుబ్బారావు, గోపి మండల తెలుగు యువత అధ్యక్షుడు కృష్ణ నాగరాజు, ముతహర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం: మండలంలోని గౌరవరం, సోమశిల, అనంతసాగరం, తదితర గ్రామాల్లో నిర్వహించిన సంబరాల్లో టీడీపీ ప్రధాన కార్యదర్శి శాకమూరి సుబ్బారావు, మాజీ టీడీపీ అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డి, చిన్నసూరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేట: ఏఎంసీ డైరెక్టర్ వాకిచర్ల వీరప్రతాప్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.



సంగంలో విజయోత్సవం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



సంగం బస్టాండులో కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంఈవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు

మర్రిపాడు: నందవరం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు మాధవిని సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఎనిమిదేళ్లుగా ఆమె పాఠశాలకు అందించిన సేవలను ఎంఈవో సత్యనారాయణ కొనియాడారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌జీ రాజేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

అనంతసాగరం: సోమశిల జలాశయం శివాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం సోమశిల హిల్ కాలనీకి చెందిన కరీముల్లాకు చెందిన బైక్ అపహరణకు గురైంది. వాహనికి తాళం వేసి చేపలు కొనేందుకు వెళ్లగా వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు తీసుకెళ్లారని బాధితుడు వాపోయాడు. బైక్ చోరీపై సోమశిల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

జనావాసాల్లోకి కొండచిలువ

ఏఎస్‌పేట: జనావాసాల్లోకి ఆకస్మాత్తుగా కొండచిలువ రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మండలంలోని చిన్నఅబ్బీపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం గణపతి విగ్రహ నిమజ్జనం నిర్వహిస్తుండగా కొండచిలువ కనిపించడంతో మహిళలు చిన్నారులు కేకలు వేస్తూ పరుగులు తీశారు. సుమారు 12అడుగుల పొడవు ఉండే కొండ చిలువను స్థానిక యువకులు కర్రలతో కొట్టి చంపేశారు.



యువకుల చేతిలో మృతి చెందిన కొండచిలువ

ఉపాధి హామీ రికార్డుల తనిఖీ

ఉదయగిరి: స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సోమవారం ఏపీడీ శ్రీహరి రికార్డులు పరిశీలించారు. పనులపై సమీక్షించి తగు సూచనలు, సలహాలు అందచేశారు. ఇన్‌చార్జి ఏపీవో నరసింహారావు, సిబ్బంది తదితరులున్నారు.

బిందు, సూక్ష్మ సేద్యంపై రైతులకు శిక్షణ

మర్రిపాడు: మర్రిపాడు మండలంలోని పొంగూరులో అధికారులు సోమవారం రైతులకు బిందుసేద్యంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్ఐడీసీ ఎమ్ నరేష్ హాజరై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బిందు సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు సాధ్యమవుతుందన్నారు. దీంతో, తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునే వీలుంటుందని తెలిపారు. పంటకు అవసరమైనంత మేరకే నీరు అందే అవకాశం ఉండడంతో కలుపు, చీడపీడల సమస్య తగ్గుతుందని తెలిపారు. గతంలో బిందు సేద్య పరికరాలు అమర్చుకునేందుకు అయ్యే వ్యయం అధికంగా ఉండేదని, ప్రస్తుతం బిందు పరికరాలు అమర్చుకునేందుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం , ఇతర రైతులకు 90 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. కావున రైతులు బిందు సేద్యం వైపు ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఏఓ విజయ్, డీసీఓ నాగేశేషారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

హసనాపురంలో జ్వరాల విజృంభణ

ఏఎస్‌పేట: మండలంలోని హసనాపురం గ్రామంలో జ్వరాలు విజృంభించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు. వాతావరణంలో మార్పుల కారణంగా ప్రతి ఇంట్లోనూ జ్వర బాధితులు ఉన్నారని తెలిపారు. మహిళలు చిన్నారులు ఎక్కువగా అనారోగ్యం పాలవుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు.

బడుల్లో మెరుగుపడిన మెనూ!

- వారానికి మూడు కోడిగుడ్ల పంపిణీ
- నేరుగా ప్రభుత్వమే సరఫరా

అనంతసాగరం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించటంతోపాటు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు రోజు మార్చి రోజు కోడిగుడ్డు అందజేసేందుకు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రూ. 5.13 , ఉన్నత పాఠశాలల్లో రూ.7.18 చెల్లించేది. బహిరంగ మార్కెట్‌లో ఒక కోడిగుడ్డు రూ.5 పలుకుతుండడంతో, ఆ మొత్తానికి నిర్ణయించిన మేరకు కోడిగుడ్లు ఇవ్వడం సాధ్యం కాదంటూ, భోజన నిర్వాహకులు కేవలం ఒకటి, రెండు రోజులు మాత్రమే ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టు 1నుంచి కాంట్రాక్టర్ల ద్వారా పాఠశాలలకు కోడిగుడ్లు సరఫరా చేయించడం ప్రారంభించింది. విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో రోజుమార్చి రోజు ఉడకబెట్టిన కోడిగుడ్డును తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకుంది. దాంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

హాజరు శాతం పెరిగింది


ప్రభుత్వమే నేరుగా గుడ్లు సరఫరా చేస్తోంది. రోజు మార్చి రోజు కోడిగుడ్డు అందిస్తూ మెనూను తప్పనిసరిగా అమలు చేస్తున్నాం. దీంతో విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి వస్తున్నారు.

- సుబ్బరాయుడు, ఉపాధ్యాయుడు

పర్యవేక్షిస్తున్నాం


ప్రభుత్వమే పాఠశాలలకు కోడిగుడ్లు సరఫరా చేస్తోంది. వారంలో మూడు రోజుల పాటు కోడిగుడ్లు తప్పనిసరిగా అందేలా పర్యవేక్షిస్తున్నాం. ఈ కార్యక్రమంతో మెనూ మెరుగుపడింది.

- పెంచలయ్య, ప్రధానోపాధ్యాయుడు

కోడిగుడ్డు ఇస్తున్నారు


పాఠశాలల్లో అన్నం సాంబారుతోపాటు కోడిగుడ్డు కూడా ఇస్తున్నారు. ఉపాధ్యాయులు భోజనం చేసే వరకు ఉంటున్నారు. రెండు రోజులకో సారి గుడ్డు ఇస్తున్నారు.

- అనూష, విద్యార్థిని

● ఇంటర్వ్యూ



పంచాయతీల సమాచారం
ఆన్‌లైన్‌లో నమోదు

రవికుమార్, ఈవోఆర్డీ

?. కార్యదర్శులు గ్రామాల్లో చేస్తున్న సర్వేతో ప్రయోజనం ఏమిటి

!. జీపీఎస్ ద్వారా ప్రతి పంచాయతీలోని ఇంటిని మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని వల్ల పంచాయితీలో ఉన్న మౌలిక వసతుల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుని పర్యవేక్షించే అవకాశం కలుగుతుంది.

?. సర్వేలో ఏఏ వివరాలు సేకరిస్తున్నారు.

!. కుటుంబ యజమాని పేరు, ఆధార్ నెంబరు, ఇంటి విస్తీర్ణం, ఇంటి రకం, రహదారి స్థితి, డ్రైనేజీ పరిస్థితి, పొడవు, వెడల్పులు సేకరించి ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఇంటి పన్ను వసూలు సులభతరమవుతుంది. డ్రైనేజీ, వాటర్ ట్యాంకులను ఎప్పుడు శుభ్రం చేసింది. చేయాల్సింది తదితర వివరాలు తెలుసుకునే వీలుంటుంది

?. ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయింది

!. ఇప్పటికి ఐదు చిన్న పంచాయితీలు పూర్తయ్యాయి, మేజర్ పంచాయతీ సంగం తప్ప, మిగిలిన పంచాయితీల్లో ఈ నెలాఖరుకు పూర్తవుతుంది.

? పంచాయితీల్లో జనన, మరణాల వివరాలు సరిగా నమోదు చేయడంలేదని ఆరోపణలు వస్తున్నాయి.

!. జనన, మరణాల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని సూచిస్తున్నాం. కొందరు అవగాహన లేక వెంటనే సమాచారం తెలియజేయడంలేదు. అంగన్‌వాడీ, ఆశ, సాక్షర భారత్ కో- ఆర్డినేటర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.

- సంగం

పందుల స్వైర విహారానికి చెక్


పందులను తరలిస్తున్న కార్మికులు

ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి దూరి గందరగోళం సృష్టిస్తున్నాయి. మనుషుల చేతుల్లోని సంచులను సైతం లాక్కునివెళుతున్నాయి. ఈ నేపథ్యంలో పందుల సంచారాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. సోమవారం పలుప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు పందులను పట్టించి దూరప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. అయితే గతంలో మాదిరి ఇక పట్టణంలో పందుల సంచారం తగ్గిందని ప్రజలు ఊపిరి పీల్చుకునేలోపే అర్ధరాత్రి సమయాల్లో కొందరు పెంపకందారులు పందులను వాహనాల్లో తీసుకొచ్చి వీధుల్లో వదిలేసి వెళుతుండడాన్ని అధికారులు నివారించగలిగితే పందుల బెడద తప్పినట్లే. ఆదిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ


ఎంఈవో కార్యాలయానికి చేరుకున్న సిలిండర్లు

సంగం: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సోమవారం ఎంఈవో హనుమయ్య గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. మండలంలోని 41 పాఠశాలల యాజమాన్య కమిటీలు ఒక్కొక్కటి రూ.2,500 చొప్పున గ్యాస్ కనెక్షన్‌కు డిపాజిట్ చెల్లించాయి. మొదటి విడత 20 సిలిండర్లు రెగ్యులేటర్, పైపులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

హామీల అమలులో టీడీపీ విఫలం

- ధర్నాలో సీపీఎం నేతలు

సంగం: ఎన్నికల హామీల అమలులో టీడీపీ విఫలమైందంటూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట కార్యకర్తలు ధర్నా చేశారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వ విఫలమైందనివారు ఆరోపించారు. అనంతర తహసీల్దారు ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీపీఎం నాయకులు భాస్కరయ్య, అంకయ్య, సురేష్, సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆకాశజువ్వ తగిలి గాయాలు

అనంతసాగరం: వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండలంలోని అగ్రహారంలో ఆదివారం రాత్రి బాణసంచా కాలుస్తుండగా ఆకాశజువ్వ తలకు తగిలి రోహిత్ అనే యువకుడు గాయపడ్డాడు. చికిత్స కోసం అత డిని కుటుంబ సభ్యులు నెల్లూరుకు తరలించారు.

వినాయక నిమజ్జనానికి నీటి సమస్య

సంగం: పెన్నానదిలో తగినన్ని నీళ్లు లేకపోవడంతో వినాయక నిమజ్జనానికి నీటి కోసం పరమేశ్వరా గంగను వదలమని భక్తులు వేడుకుంటున్నారు. వినాయక చవితి పండగను పురస్కరించుకుని గ్రామాల్లో నిలిపిన విగ్రహాలను పెన్నానదిలోని కొద్దిపాటి నీటిలో నిమజ్జనం చేశారు. దీంతో అవి సగం నీటిలో సగం పైకి కన్పిస్తున్నాయి.

విద్యుత్ విజిలెన్స్ దాడులు

చేజర్ల: మండలంలో సోమవారం పలు గ్రామాల్లో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న కొందరిపై అపరాధరుసుం విధించగా మరికొందరిపై కేసులు నమోదు నమోదు చేశారు.

చవితి ఉత్సవాల్లో అలరించిన పోటీలు


లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న మహిళలు


వడ్డిపాళెంలో ఉట్టి ఉత్సవంలో యువకులు

ఏఎస్‌పేట: వినాయక చవితి వేడుకల్లో భాగంగా సోమవారం గ్రామాల్లో పలు పోటీలు నిర్వహించారు. అనుమసముద్రంలోని వినాయక సెంటర్‌లో మ్యూజికల్ చైర్స్, లెమన్‌స్పూన్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. పలు చోట్ల గ్రీస్‌పోల్ , ఉట్టికొట్టే కార్యక్రమాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంగం: మండలంలోని వడ్డెపాళెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం ఉట్టి మహోత్సవం నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. పిల్లలు, పెద్దలు రంగులు పూసుకుని కేరింతలు కొట్టారు. ఐదో రోజు గ్రామోత్సవం అనంతరం వినాయకున్ని నిమజ్జనం చేయనున్నారు. స్థానిక శివాజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం గ్రామోత్సవం సందర్భంగా కేరళ కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఎర్రచందనం నరికితే జైలు తప్పదు

అనంతసాగరం: ఎర్రచందనం నరికినా, అక్రమ రవాణాకు పాల్పడినా జైలు శిక్ష తప్పదని అటవీశాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. మండలంలోని సోమశిల బస్టాండ్ సెంటర్‌లో అధికారులు ప్రజలకు సోమవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మోహన్‌రావు, ఎఫ్‌బీవోలు బాలయ్య, అనీలయ్య మాట్లాడుతూ ఎర్రచందనం నరికితే పడే శిక్షలను వివరించారు. ఎర్రచందనం అందరి సంపదని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా సూచించారు. ఎర్రచందనంపై లఘుచిత్రం ప్రదర్శించారు.


ఎర్రచందనంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జనార్ధన్‌కు టీడీపీ నేతల నివాళి

దొరవారిసత్రం: చిట్టమూరు మండల అధ్యక్షుడు, టీడీపీ నేత ఉక్కు జనార్ధన్ అకాల మృతికి దొరవారిసత్రం టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. దొరవారిసత్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ చిట్టమూరు మండలంలో ఎనలేని కృషి చేసిన జనార్ధన్ మృతి పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా వేనాటి సతీష్‌రెడ్డి తెలిపారు. బీసీ సామాజిక వర్గంలో ఒక మంచి నాయకుడిని కోల్పోయామన్నారు. మంత్రి సోమిరెడ్డి చొరవ తీసుకోని జనార్ధన్ కుటుంబానికి పార్టీ పరంగా ప్రాధాన్యం కల్పించేలా చూడాలని కోరారు.

మృతదేహాల అప్పగింత

తడ : వినాయక విగ్రహ నిమజ్జన ఉత్సవ ఊరేగింపులో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన పిచ్చుక యువకృష్ణ, పిచ్చుక శ్రీనివాసులు మృతదేహాలకు సోమవారం పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం వినాయక విగ్రహ ఊరేగింపులో విద్యుత్ వైర్లను తప్పించబోయి షాక్‌కు గురై ఈ యువకులు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. వీరి మృతదేహాలను సోమవారం తెల్లవారుజామున సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి అక్కడ పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం ఈ మృతదేహాలను గ్రామానికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ దుర్ఘటనతో అండగుండాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి, మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, తదితరులు పరామర్శించారు.

రోటరీ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట రోటరీ క్లబ్ సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. స్థానిక అలవల రోటరీ కంటి ఆసుపత్రిలో జరిగిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. 149 మందికి కంటి పరీక్షలు చేశారు. 33 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి ఎంపిక చేశారు. వారిని రోటరీక్లబ్ ప్రత్యేక వాహనంలో నెల్లూరులోని మోడరన్ కంటి వైద్యశాలకు తరలించారు. వీరికి అవసరమైన మందులు, భోజనం సైతం రోటరీ నిర్వాహకులే సమకూరుస్తున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభింపచేశారు. ఈ శిబిరం చైర్మన్‌గా అలవల సురేష్ వ్యవహరించారు. రోటేరియన్‌లు డాక్టర్ సాయిబాబా, వేనాటి ధనంజయరెడ్డి, కాళంగి ప్రభాకర్, క్లబ్ ఉపాధ్యక్షురాలు సుంకర ప్రతిమ, ఎంఎం శ్రీనివాసులు, అలవల సుధాకర్, నాదెంళ్ల శాంతకుమారి, వేనాటి విజయలక్ష్మి, జానకి, సతీష్, సుబ్రహ్మణ్యం, రవీంద్ర, సుధాకర్‌రెడ్డి, చంద్రబాబు తదితరులు నిర్వహణకు సహకరించారు.

చంద్రబాబు పాలనా దక్షతకు నంద్యాల విజయమే నిదర్శనం

● మాజీ ఎంపీ నెలవల



మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవల, టీడీపీ నేతలు

నాయుడుపేట : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన దక్షతకు నంద్యాల విజయం నిదర్శనమని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేటలో ఆయన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకువెళ్లాలంటే కేవలం చంద్రబాబునాయుడుకే సాధ్యమని ఇది రాష్ట్ర ప్రజలంతా గుర్తించారన్నారు. అందుకే నంద్యాల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, టీడీపీ రైతు జిల్లా కార్యదర్శి జలదంకి మధుసూధన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బిరదవాడ నారాయణ, రవి, రత్నం తదితరులు ఉన్నారు.

పేటలో పారిశుధ్యం ఏదీ..?

● పెరిగిపోతున్న చెత్తకుప్పలు
● ఎక్కడ చూసినా పందుల సంచారాలు
● మురికికంపు కొడుతున్న మున్సిపాలిటీ



శ్రీలక్ష్మి థియేటర్ వీధిలో ఇలా..



తాత్కలిక కూరగాయాల మార్కెట్ వద్ద పందులు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మున్సిపాలిటీలో రోజు రోజుకు పారిశుధ్యం పరిస్థితి దిగజారిపోతుంది. ఏ వీధి చూసినా చెత్త కుప్పలు పెరిగిపోతున్నాయి. ఎక్కడ చూసినా పందుల సమూహాల సంచారాలు... చిన్న వాన వచ్చినా.. వీధుల్లో మురుగునీటి ప్రవాహాలు.. ఇదీ సూళ్లూరుపేట పట్టణ పరిస్థితి. పట్టణంలో కనీసం పారిశుధ్యాన్ని కూడా మెరుగుపరచలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉండటంతో పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆది నుంచి ఖాళీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టు : 2012లో సూళ్లూరుపేట మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీటు ఖాళీగానే ఉంటుండటం విచిత్రం, ఎన్నికల్లో అధికారపార్టీ ఈ మున్సిపాలిటీని అధిష్టించినా కనీసం శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టును కూడా భర్తీచేయించుకోలేకపోవడం స్థానిక టీడీపీ నేతల తీరుకు నిదర్శనం. నిధులు వచ్చినా ఉపయోగించుకోలేక అభివృద్ధి ఆగిపోయేలా పాలకవర్గం వ్యవహరించిందేగాని పట్టణాన్ని బాగుచేద్దామన్న ధ్యాసకూడా లేకుండా మూడేళ్లు గడిపేసింది. చివరికి పట్టణంలో పారిశుధ్యం దిగజారిపోయి మున్సిపాలిటీ మురికికంపు కొడుతోంది.

చివరికి 6 నెలల క్రితం ఈ మున్సిపాలిటీకి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ప్రభుత్వం భర్తీ చేసింది. ఆయన వచ్చి బాధ్యతలు స్వీకరిస్తూ సంతకం పెట్టారు. కానీ ఆ సంతకం తడి ఆరకముందే డిప్యూటేషన్ వేయించుకొని పరారైపోయాడు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పాలకవర్గం తీరుతో బెంబేలెత్తిపోయి ఆత్మకూరుకు వెళ్లిపోయాడు. గత మున్సిపల్ సమావేశంలో డిప్యూటేషన్‌పై వెళ్లిపోయిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను వెనక్కు రప్పిస్తామంటూ కొత్తగా వచ్చిన కమిషనర్ ప్రకటించారు. బుధవారం మరలా మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ జరగబోతున్నా కార్యచరణకు మాత్రం నోచుకోలేదు. చివరికి పారిశుధ్యం పరిస్థితిని చక్కదిద్దే అధికారి లేక ఇటు పాలకవర్గం, అటు అధికారులు పట్టించుకోక ఇలా సూళ్లూరుపేటలో పారిశుధ్య పరిస్థితి మూడు చెత్తకుప్పలు... 60 పందుల్లా తయారైంది.

ఎమ్మార్ వ్యాక్సిన్ పిల్లలందరికి అందాలి

● డివిజన్ ప్రోగ్రాం అధికారిణి రమాదేవి



వైద్యాధికారి జనార్దన్‌కు సూచనలిస్తున్న రమాదేవి

ఓజిలి: తట్టు, మీజుల్స్ (ఎంఆర్) వ్యాక్సిన్ టీకాలు 9 నెలలనుంచి 15 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలందరికి వేయాలని ప్రోగ్రాం అధికారిణి రమాదేవి అన్నారు. ఓజిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ టీకాలను బాధ్యతగా వేయాలని సూచించారు. పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు ఈ టీకాలు ఎంతో ఉపయోగకరమని ఆమె పేర్కొన్నారు. అనంతరం వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను నేరుగా ఆమె రోగులనుంచే అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో కు.ని. శస్త్ర చికిత్సల వివరాలను కూడా తెలుసుకున్నారు. రోగులకు ఎల్లప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె వైద్యసిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జనార్ధన్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

2019 ఎన్నికల ప్రభంజనానికి నంద్యాలతో శ్రీకారం

● మాజీమంత్రి పరసారత్నం



మాట్లాడుతున్న పరసా, వేనాటి

సూళ్లూరుపేట : నంద్యాల విజయం రాబోయే 2019 అసెంబ్లీ ఎన్నికల విజయానికి శ్రీకారమని మాజీమంత్రి పరసారత్నం సంబరపడ్డారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వేనాటి, పరసా విలేఖర్లతో మాట్లాడారు. 27వేల ఓట్ల మెజార్టీతో తెలుగుదేశంపార్టీకి నంద్యాల ప్రజలు విజయం చేకూర్చారని చెప్పారు. ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు అక్కడే మోహరించి ప్రచారం చేసినా ప్రజలు వారిని విశ్వసించలేదన్నారు.

చంద్రబాబునాయుడు పాలనా దక్షత, భూమా కుటుంబానికి ఉన్న మంచి పేరు అక్కడ విజయానికి మార్గం కలిగించిందన్నారు. నంద్యాల ఎన్నికలను జగన్‌మోహన్‌రెడ్డి రెఫరెండంగా స్వీకరిస్తామని ప్రకటించారన్నారు. ఈ ఫలితాన్ని బట్టి ఆయన మాటమీద నిలబడాలన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున బాణసంచ కాల్చి సంబరాలు చేశారు. ఈ సమావేశంలో చెంగాళమ్మ ఆలయ చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, కొక్కు శంకరయ్య, ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఇసుజు'లో ట్రైనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

తడ : శ్రీసిటీ సెజ్‌లోని ఇసుజు పరిశ్రమలో ట్రైనీ ఉద్యోగాలకు సెప్టెంబరు 1న ఇంటర్వ్యూలు జరగనున్నట్లు శ్రీసిటీ హెచ్‌ఆర్ మేనేజర్ శివకుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో మెకానికల్, ఆటోమొబైల్, ట్రిపుల్‌ఈ, కెమికల్ మెకట్రానిక్స్ విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన పురుష అభ్యర్థులు మాత్రమే ఇందుకు అర్హులని ఆయన తెలిపారు.

వచ్చే నెల 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు శ్రీసిటీ సెజ్‌లోనే ఉన్న చెన్నై బిజినెస్ స్కూల్‌లో ఇంటర్వ్యూలు జరుగుతాయని అర్హులైన అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలను హాజరుకావచ్చని ఆయన తెలిపారు. ఏడాది శిక్షణలో నెలకు 10వేల రూపాయల జీతంతో పాటు ఇతర వసతులు కల్పిస్తామని ఆయన చెప్పారు.

మైనింగ్‌శాఖ ద్వారా అనుమతులు పొందండి : ఆర్డీవో

నాయుడుపేటరూరల్ : పరిశ్రమలకు, కమర్షియల్‌కు సంబంధించి ఇసుకకు మైనింగ్‌శాఖ ద్వారా అనుమతులు తీసుకొని ఇసుకను తీసుకోవాలని నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్ అన్నారు. నాయుడుపేట ఆర్డీవో కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ గ్రీవెన్స్‌సెల్‌లో రెవెన్యూ డివిజన్ పరిధిలోని వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఎన్టీఆర్ గృహాలకు, మరుగుదొడ్లకు మాత్రమే మండలస్థాయి అధికారుల అనుమతుల మేర మాత్రమే ఇసుకను తీసుకువెళ్లాలని తెలిపారు. అలాగే ట్రాక్టర్లకు పోలీస్ శాఖ ఇచ్చిన స్టిక్కర్లను ఖచ్చితంగా వేయించుకోవాలన్నారు. ఎక్కడైన అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



అర్జీ పరిశీలిస్తున్న ఆర్డీవో

సత్వర పరిష్కారానికి కృషి

ముత్తుకూరు: ప్రజా విజ్ఞప్తులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ముత్తుకూరు తహసీల్దారు చెన్నయ్య తెలిపారు. తహసీల్దారు కారాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు అధికంగా వస్తున్నాయన్నారు. భూ రికార్డుల శుద్ధి కార్యక్రమానికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని వీఆర్‌వోలను ఆదేశించారు. నెలాఖరులోగా అప్పగించిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం మహిళల ధర్నా

పొదలకూరు: పొదలకూరు పంచాయతీ పరిధిలోని తొగటవీధి, పద్మావతినగర్‌లలో 20రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 20రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో నీళ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. చేతి పంపులు పనిచేయకపోవడంతో ఇంటి అవసరాల నిమిత్తం రోజుకు పది క్యాన్లు చొప్పున వంద రూపాయలు నీటి కొనుగోలుకు వెచ్చించాల్సి వస్తోందన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం చుట్టూ పలు సార్లు ప్రదక్షిణలు చేసినా ఫలితం లేక పోయిందన్నారు. వినాయక చవితి పండుగ రోజు కూడా ఇళ్లు శుభ్రం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని విచారం వ్యక్తం



ధర్నా చేస్తున్న మహిళలు

చేశారు. నీళ్ల కొనుగోలు చేయలేక రెండు, మూడు రోజుల కోసారి స్నానం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వీధులకు తాగునీటిని వదిలే వాటర్‌మన్ సక్రమంగా పనిచేయక పోవడం వల్ల ఇబ్బంది తలెత్తుతోందని పేర్కొన్నారు. సమస్య పరిష్కరించాలని కోరారు. పంచాయతీలో పన్నులు కట్టించుకున్నప్పుడు తాగునీరు సరఫరా చేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేశారని, ఇప్పుడేమా పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకునే నాధేడు లేడని వాపోయారు. ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో మహిళలు మండల ప్రత్యేకాధికారి కన్నయ్యకు కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించి వెంటనే తాగునీరు సరఫరా చేయకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వైభవంగా వినాయక నిమజ్జనం



కృష్ణపట్నం తీరంలో యువకుల సందడి

ముత్తుకూరు: ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం సముద్ర తీరంలో సోమవారం గణేశుని నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామాల్లో గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కనులపండువగా గ్రామోత్సవం నిర్వహించారు. తప్పెట్లు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు. యువకులు రంగులు చల్లుకుంటూ, గణపతి బప్పా మోరియా అని నినాదాలు చేస్తూ సందడి చేశారు. గ్రామోత్సవం అనంతరం వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా తరలివెళ్లి కృష్ణపట్నం తీరంలో సముద్రంలో నిమజ్జనం చేశారు.

ఘనంగా వినాయకుడి గ్రామోత్సవం



గ్రామోత్సవం నిర్వహిస్తున్న యువకులు

తోటపల్లిగూడూరు : మండలంలోని చిన్నచెరుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుని విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ప్రతిష్ఠించి ప్రత్యేకపూలతో అలంకరించడంతోపాటు బాణాసంచా కాలుస్తూ, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. నాయకులు మల్లిఖార్జున, రహీమ్, రవణయ్య, శీనయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

తోటపల్లిగూడూరు: గ్రామంలో ఎటువంటి పనులు లేవని దానికితోడు ఉపాధిహామీ పనులులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధిహామీ పనులు కల్పిస్తే తప్ప జీవనాధారం కష్టం అవుతుందని కమ్యూనిస్టు ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు గంగపట్నం రవణయ్య మాట్లాడుతూ మండలంలోని పాపిరెడ్డిపాళెం గ్రామ అరుంధతీయులకు ఎటువంటి వ్యవసాయ భూములు లేవన్నారు. వ్యవసాయ కార్మికులుగా జీవిస్తున్న ఈ అరుంధతీయులకు మూడేళ్లుగా కూలి పనులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రతినెలా ఇచ్చే రేషన్ బియ్యం వారానికి సరిపోతున్నాయన్నారు. తక్షణం జాబ్‌కార్డులు ఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధిపనులు కల్పించాలని ఆయన కోరారు. దాదాపు గంటసేపునకుపైగా మండల పరిషత్ కార్యాలయం



ఆందోళన చేస్తున్న ఐక్యవేదిక నాయకులు

ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో హేమలతకు వినతిపత్రాన్ని అందజేశారు. సమస్య పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు నందయ్య, దొరసానమ్మ, వెంకటరవణమ్మ, శంకరమ్మ, సుగుణమ్మ, గరికిపాటి వాణి, కాకుమూడి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేయబోయాడు..

మనుబోలు : మండలంలోని మడమనూరు గ్రామంలోని వడ్డిపాళెంకు చెందిన గుంజి అశోక్ అనే యువకుడు తనపై అత్యాచారం చేయబోయాడని అచ్చి వసంత సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వసంత భర్త పెంచలరత్నం లారీ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలు. ఆదివారం రాత్రి 8గంటల ప్రాంతంలో పిల్లలకు భోజనం పెడుతుండగా అశోక్ గోడదూకి ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమెపై అత్యాచారయత్నం చేశాడు. ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. ఏఎస్ఐ సుబ్బారావు గ్రామానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. అశోక్ పరారీలో ఉన్నాడని, బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు



మనుబోలు జాతీయరహదారి వద్ద విజయ సంకేతాలు చూపుతున్న తెలుగు తమ్ముళ్లు

తోటపల్లిగూడూరు : రాష్ట్రంలోని కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ గెలుపుపై సోమవారం మండలంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం ముందు నాయకులు ఆనందోత్సవాలు చేసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మి సురేంద్ర ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు బాణాసంచా కాల్చి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పేడూరు, తోటపల్లిగూడూరు సొసైటీ అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గూడూరు శ్రీనివాసులురెడ్డి, వెంకన్నపాళెం, సౌత్‌అమలూరు, కోడూరు నీటిసంఘాల అధ్యక్షులు రాజ్‌కుమార్‌రెడ్డి, మద్దెన గోపాల్‌నాయుడు, వీరబోయిన గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు బైనబోయిన శ్రీనివాసులు, టిడిపి నాయకులు కొణతం రఘుబాబు, పాల్గొన్నారు.

ఆదరణ తగ్గదు

వెంకటాచలం: రాష్ట్రంలో తెలుగుదేశం పట్ల ఎన్నటికీ ఆదరణ తగ్గదని టీడీపీ మండల అధ్యక్షులు కుంకాల నాగేంద్ర ప్రసాద్ స్పష్టంచేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించినందుకు సోమవారం వెంకటాచలంలోని పార్టీ కార్యాలయం వద్ద విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఈపూరు వెంకటసుబ్బారెడ్డి, ధనుంజయ నాయుడు, చాట్ల వెంకటసుబ్బయ్య, కోదండరామానాయుడు, కుంచె శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరులో సంబరాలు

పొదలకూరు: నంద్యాల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించడంతో సోమవారం పొదలకూరులో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిపాటి వెంకటరత్నం నాయుడు, బొద్దులూరు మల్లికార్జున నాయుడు, అక్కెం బుజ్జిరెడ్డి, దేవరం రఘురామిరెడ్డి, కోవూరు వెంకటేశ్వర్లునాయుడు, పాల్గొన్నారు.

2019 ఎన్నికల్లోనూ విజయం మాదే..

మనుబోలు : రాబోయే 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీదే విజయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి అన్నారు. నంద్యాల ఉపఎన్నిక ఫలితాలపై సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో తెలుగుతమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, కిషోర్ నాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రఘురామనాయుడు పాల్గొన్నారు.



పొదలకూరు పంచాయతీ బస్టాండులో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

నిమజ్జనానికి నీటికష్టాలు

మనుబోలు : రైతుకు సాగునీటి కష్టాలు, గ్రామాల్లోని వారికి తాగునీటి ఇబ్బందులు, చివరికి గణేషుడికి నిమజ్జన కష్టాలు.. ఈఏడాది గణపయ్యను నిమజ్జనం చేసేందుకు ప్రజలు చెరువుల్లో, కాలువల్లో నీళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కండలేరు కాలువలో ప్రతి ఏటా మండలంలోని పలు గ్రామాల నుంచి గణనాథులను నిమజ్జనం చేసేందుకు తీసుకువచ్చేవారు. ఒక్క మండలమే కాక గూడూరు పరిసర ప్రాంతాల నుంచివచ్చిన గణపయ్యలను మనుబోలు కండలేరులోనే నిమజ్జనం చేసేవారు. కండలేరు కాలువలోకి వ్యర్థపు నీరు చేరి పచ్చగా మారిపోయింది. అంతేకాక భయంకరంగా దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పచ్చనీటిలో భారీ గణేష్‌లను నిమజ్జనం చేయలేక ఉత్సవాల నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. గతంకంటే ఈ ఏడాది వినాయక ప్రతిమల ఏర్పాటు చాలావరకు తగ్గింది. ఖర్చులు భారీగా పెరిగిపోవడం ఒక కారణమైతే, నీటి ఇబ్బందులు మరో కారణం. దీంతో చాలా వరకు పల్లెలో చవితిశోభ తగ్గింది. భారీ గణనాథులనే కాక ఇళ్లలోని బుల్లి వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు చెరువుల్లో నీరులేక పోవడంతో బుల్లి వినాయకులను భారీ వినాయకుడి వద్ద ఇచ్చేస్తున్నారు. దీంతో లంబోదరుడిని నిమజ్జనం చేసేందుకు తూపిలిపాళెం, కృష్ణపట్నం ప్రాంతాలకు తరలించి సముద్రంలో నిమజ్జనం చేయాల్సి వస్తోంది. దీంతో నిర్వాహకులకు అదనపు భారం పడి ఇబ్బందులు పడుతున్నారు.

సమస్యలు పరిష్కరించండి

● పోలీస్ గ్రీవెన్స్‌లో బాధితుల వినతి

నెల్లూరు (క్రైం) : సమస్యలతో సతమతమవుతున్నాం...పరిశీలించి పరిష్కారాలు చూపాలంటూ పలువురు బాధితులు ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను కోరారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా పలువురు బాధితులు హాజరై వారి సమస్యలు పరిష్కరించమని ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ శరత్‌బాబుకు విజ్ఞప్తి చేశారు.

కుమార్తె కనిపించడంలేదు

నేను శ్రీరామపురంలో ఉంటున్నా. కుమార్తె రాజేశ్వరికి మాయమాటలు చెప్పి వినోద్ అనే యువకుడు గత నెల 14వ తేదీన ఇంటినుంచి తీసుకెళ్లాడు. ఇప్పటి వరకు వారి ఆచూకీ తెలీదు. వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా. వారు స్పందించడంలేదు. నా బిడ్డ ఆచూకీ తెలియజేయండి.

- సుబ్బమ్మ, వెంకటాచలం

ప్రాణ రక్షణ కల్పించండి

నేను ఇస్కపల్లిలో ఉంటా. గ్రామంలో మాకున్న స్థలంలో చెట్టు నాటుకున్నాం. భాస్కరావు అనే వ్యక్తి చెట్లను నరికి ఇబ్బందులు పెట్టాడు. ప్రశ్నిస్తే బెదిరిస్తున్నాడు. అల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా. దీంతో చంపుతానని బెదిరించడంతో అతడికి కనిపించకుండా తిరుగుతున్నా. విచారించి మాకు ప్రాణ రక్షణ కల్పించండి.

- కోటేశ్వరమ్మ, అల్లూరు

2019లో మళ్లీ టీడీపీ ప్రభుత్వం

కలిగిరి: 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తెలిపారు.

ప్రజా సమస్యలు తక్షణం పరిష్కరించాలి

ఉదయగిరి: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో తహసీల్దారు వెంకటసునీల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో భూ రికార్డుల ప్యూరిఫికేషన్ పూర్తి చేయాలని వీఆర్వోలను ఆదేశించారు. ఎంపీడీవో వీరాస్వామి, హౌసింగ్ డీఈ హరిగోపాల్, ఏఈ సయ్యద్ కరీముల్లా, ఎంఈవో మోహన్‌రావు, ఏపీఎం కాంతారావు, ఈవోపీఆర్డీ కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

వింజమూరు: కాటేపల్లిలోని సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని గ్రామస్థులు సోమవారం ఆత్మకూరు ఆర్డీవో బాపిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎస్‌పేట మండలం గుడిపాడుకు చెందిన ఒక వ్యక్తి డి-ఫారం ఒకచోట పొంది, మరో చోట ఉన్న భూమికి పాసు పుస్తకాలు పొందారన్నారు. వింజమూరుకు చెందిన కొందరు నకిలీ పాసుపుస్తకాలతో యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. దీంతో భవిష్యత్తులో జీవరాశులకు మేత దొరికే పరిస్థితి ఉండదన్నారు. ఆక్రమణలను సాక్ష్యాధారాలతో వివరించినా చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి భూ ఆక్రమణలను ఆపాలని కోరారు.

ఉపాధి హామీ రికార్డుల తనిఖీ

ఉదయగిరి: స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సోమవారం ఏపీడీ శ్రీహరి రికార్డులు పరిశీలించారు. పనులపై సమీక్షించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఇన్‌చార్జి ఏపీవో నరసింహారావు, సిబ్బంది తదితరులున్నారు.

కుట్టు మెషీన్లకు తుప్పు!

● శిక్షణకు నోచుకోని మహిళలు ● ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు



వెలుగు కార్యాలయంలో నిరుపయోగంగా కుట్టుమెషీన్లు

సీతారామపురం: పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు కుట్టు పని నేర్పిస్తే వారు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక స్వాలంబన సాధిస్తారనే ఉద్దేశంతో అధికారులు జిల్లా పరిషత్ నిధులతో వెలుగు కార్యాలయాలకు కుట్టు మిషన్లు అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కుట్టు మిషన్లు అందజేసి నెలలు గడుస్తున్నా నేటి వరకు శిక్షణ తరగతులు ప్రారంభంకాక పోవడంతో పొదుపు మహిళల్లో నిరాశ వ్యక్తమవుతోంది. నియోజకవర్గంలోని అన్ని వెలుగు కార్యాలయాలకు గతేడాది మార్చిలో పది చొప్పున కుట్టు మిషన్లు అందచేశారు. ఒక్కో కేంద్రం ద్వారా తొలివిడతలో 30 మందికి శిక్షణ ఇవ్వాలనేది లక్ష్యం. బ్యాచ్‌కు 15 మంది చొప్పున రెండు బ్యాచ్‌లుగా విభజించి టైలరింగ్ నేర్పించాలి. ఇందుకోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించి ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున గౌరవవేతనం అందచేయాలని నిర్ణయించారు. ఈ పథకం కింద మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వడమే కాక, అవసరమైతే బ్యాంకు లింకేజీ ద్వారా రుణం ఇప్పించి వారు టైలరింగ్ వృత్తిలో స్థిరపడేలా ప్రోత్సహించాలి. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా, క్షేత్రస్థాయిలో మాత్రం నీరుగారుతోంది. విడతల వారీగానైనా శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తే పొదుపు మహిళల్లో చాలా మంది టైలరింగ్ ద్వారా ఉపాధి పొందేందుకు అవకాశముంటుంది. ఆయా మండలాల్లో వెలుగు కార్యాలయాల కోసం ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన స్త్రీశక్తి భవనాలు సద్వినియోగం చేసుకుని కుట్టుశిక్షణ తరగతులు ప్రారంభించాలని కోరుతున్నారు.

శిక్షకులను నియమించే అవకాశం లేదు



డీఆర్‌డీఏ తరపున శిక్షకులను నియమించే అవకాశంలేదు. పొదుపు సంఘాల్లో ఉంటూ కుట్టు పని నేర్చుకున్న మహిళలు ఇతర మహిళలకు నేర్పించాలి. లేదా కుట్టు పని నేర్చుకోవాలన్న ఆసక్తి ఉన్న మహిళలే శిక్షకులను ఏర్పాటు చేసుకుని నేర్చుకోవాలి. ఈ కుట్టు మిషన్ల వ్యవహారాన్ని మూడు నెలల క్రితం ఎంపీడీవోకు అప్పగించాం..

- వైనారూత్, ఏపీఎం, వెలుగు

ఎదురుచూస్తున్నాం



గతేడాది మే నెల నుంచి కుట్టు శిక్షణ ఇస్తారని చెపుతున్నారు. నెలలు గడుస్తున్నాయే తప్ప శిక్షణ మాత్రం ప్రారంభం కాలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నాం.

- సంధ్య, బసినేనిపల్లి

ఎంతో ఉపయోగం



కుట్టు శిక్షణ ఇస్తే మాలాంటి వారికి చాలా ఉపయోగం. టైలరింగ్‌లో శిక్షణ ప్రారంభిస్తామంటే ఆనందించాం. నెలలు గడుస్తున్నాయే తప్ప, ఆ ప్రక్రియ ప్రారంభానికి నోచుకోలేదు.

- శారద, సీతారామపురం

పనుల్లో నాణ్యత తప్పనిసరి

ఉదయగిరి: అంగన్‌వాడీ కేంద్ర భవనాల నిర్మాణాలు, శ్మశానాల అభివృద్ధి, సిమెంట్‌రోడ్ల పనుల నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ డీఈ భానుప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని కృష్ణంపల్లి, ఉదయగిరి, మాసాయిపేట, గండిపాళెం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న శ్మశానాల అభివృద్ధి పనులు, సిమెంట్‌రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు చేస్తేనే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. క్వాలిటీ కంట్రోల్ ఏఈ ఆర్.మనోహర్‌బాబు, పంచాయతీరాజ్ ఏఈ దయాళ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ఉదయగిరి రూరల్: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవిచంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గండిపాళెం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడంతోపాటు పలు రకాల కషాయాలు తయారుచేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగంతో పలు కష్ట, నష్టాలు చవిచూడాల్సి వస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడులు తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. అనంతరం ఘనసార జీవామృతం, కషాయాల వినియోగంపై అవగాహన కల్పించడంతోపాటు అజోస్పైరిల్లమ్, పాస్ఫోబ్యాక్టీరం వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీడీఏ శివన్నారాయణ, వ్యవసాయాధికారులు షేక్ జహీర్, ఇందిరావతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఏఓయూలో సెమిస్టర్ విధానం

వింజమూరు: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వైఆర్ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ వి.జలరామిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కళాశాలలో అధ్యయన కేంద్ర కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు సీబీసీఎస్ పద్ధతి ద్వారా సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రయోజనం కాపాడడం, గరిష్ఠ లబ్ధి చేకూర్చడానికే ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

గణనాథులకు పూజలు

ఉదయగిరి: మండలంలో సోమవారం గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణవీధి, సినిమాహాలు సెంటర్‌లో అన్నదానం చేశారు. బాలాజీనగర్, యాదవపాళెం తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాజీనగర్‌లో పండరి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

అభివృద్ధికి పట్టం కట్టారు

నంద్యాల ఉప ఎన్నిక విజయంతో సంబరాలు



ఉదయగిరి: హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు



దుత్తలూరు: సంబరాల్లో టీడీపీ నాయకులు

ఉదయగిరి: పేదల పక్షాన నిలిచేది టీడీపీయేనన్న విశ్వాసంతోనే నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి భారీ మెజార్టీ కట్టబెట్టారని టీడీపీ నాయకులు వ్యాఖ్యానించారు. నంద్యాలలో టీడీపీ విజయం సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులు విజయో త్సవాలు నిర్వహించారు. బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఓటుతో సరైన సమయంలో, సరైన సమయంలో తీర్పు చెప్పారన్నారు. వైఎస్ జగన్‌కు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలన్నారు. నంద్యాల స్ఫూర్తితో కాకినాడలోనూ టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. ఎంపీటీసీ సభ్యుడు రమేష్, టీడీపీ నాయకులు రియాజ్, జి.ఓబుల రెడ్డి, నల్లిపోగు రాజా, వెంకటాద్రి, సందానీ, కిరణ్, అలీజాన్, ఇలియాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, బయ్యన్న, బొజ్జ నరసింహులు, కల్లూరి మోహన్‌రావుచౌదరి, బొజ్జ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురంలో సంబరాలు

దుత్తలూరు: మండల టీడీపీ కన్వీనర్ ఉండేల గురవారెడ్డి ఆధ్వర్యంలో దుత్తలూరు బస్టాండ్ సెంటర్‌లో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. జడ్పీటీసీ సభ్యుడు చీదర్ల మల్లికార్జున, సొసైటీ అధ్యక్షుడు కె.సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నాయకులు నాగిరెడ్డి, నారాయణ, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వింజమూరు: వింజమూరులో జడ్పీటీసీ సభ్యుడు వీవీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ చల్లా వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గూడా నరసారెడ్డి, ఎం.శ్రీనివాసులు, కె.నాగిరెడ్డి, సీహెచ్ శ్రీనివాసులయాదవ్, కొండారెడ్డి, వీవీ సుబ్బారెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రావు, వాసునాయుడు, రామ్మోహన్‌రావు, బి.సుబ్బరాయుడు, బి.శ్రీనివాసులయాదవ్, ఎం.వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: వరికుంటపాడులో టీడీపీ మాజీ కన్వీనర్ చండ్ర వెంకయ్య, మండల ప్రధాన కార్యదర్శి షేక్ మాలకొండాయుడులు 565 జాతీయ రహదారిపై బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. జడదేవిలో గుర్రం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ధర్మవరంలో కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొద మాధవరావు, శ్రీకాంత్, రామకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, ఆంధ్రా లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: గండిపాళెం బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఉపసర్పంచ్ రెడ్డిబత్తిన నరసింహారావు, వార్డుసభ్యులు గోపి, వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాజా, నాయకులు రెడ్డిబత్తిన వెంకటేశ్వర్లు, మాధవ, రెడ్డిబత్తిన అంకయ్య, వృద్ధీ, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మోహన్‌రావుచౌదరి, టీఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జా శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు.

సీతారామపురం: సీతారామపురం వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్‌సెంటర్‌లో పెద్దఎత్తున బాణసంచా పేల్చి ,మిఠాయిలు పంచిపెట్టారు. మండల టీడీపీ కన్వీనర్ చెన్నకేశవులు, జడ్పీటీసీ జ్యోతి, పబ్బులేటిపల్లి ఎంపీటీసీ కప్పా ప్రభాకర్‌రాజు, ప్రధాన కార్యదర్శి జాషువా, ఉపాధ్యక్షులు పి.రమణయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, దేశం నాయకులు అల్లూరి వెంకటసుబ్బయ్య, గంపా రమణయ్య, ఎన్.రామయ్య, టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు ఎస్.నాగేష్, కోఆప్షన్ సభ్యుడు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



వింజమూరు:కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు



వరికుంటపాడు హైవేపై టీడీపీ సంబరాలు



గండిపాళెంలో మిఠాయిలు పంచుతున్న నాయకులు